ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 18 పేజీలు: 8+16 వెల: 8.00

పీచుమిఠాయిలో కేన్సర్ కారక రసాయనాలు 5లో

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, 9 మంది మృతి

## 'ధరణి' పేరుతో బిఆర్ఎస్ దోపిడీ

### ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పజెప్పం: డిప్యూటీ సిఎం భట్టి

### జడ్చర్లలో 'పాలమూరు న్యాయ్ యాత్ర'

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** క ృష్ణా పరివాహక ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితిలో కేఆర్ఎంబీకి అప్పజెప్పమని, నీటి వాటాకు కొట్లాడుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్ రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయయాత్ర కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పదేండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును వ ృథా చేసిందని, అన్ని డబ్బులను కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చు చేశారని అది తీరా కుంగిపోయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన శ్రీశైలం, నాగార్జున సాగర్, ఎస్ఆర్ఎస్పీ, కడెం లాంటి ఎన్నో ప్రాజెక్టులను నిర్మించి దశాబ్దాలు గడుస్తున్నా నేటికి చెక్కు చెదరలేదని, కానీ బీఆర్ఎస్ హయాంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళ్వేరం ప్రాజెక్టు, మేడిగడ్డ, సుందిల్ల ప్రాజెక్టులు కేవలం మూడేండ్లకే కుంగిపోవడం ఏంటని ప్రశ్నించారు.



# లీకవుతున్న 'అన్నారం'

### నీరు వదిలేయమని చెప్పిన ఎన్‌డిఎస్ఎ

### డిజైన్‌లోపాలకు నిదర్శనం కాళేశ్వరం

### మేడిగడ్డ మరమ్మతులపై కార్యాచరణ

### అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** "కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు గుండెకాయలాంటి మేడిగడ్డ. మేడగడ్డ అన్నారం సుందిళ్ళ బ్యారేజి ద్వారా గత ప్రభుత్వం 19లక్షల ఎకరాలకు నీరిచ్చే ఆలోచన చేసింది. దురదృష్ఠవశాత్తు మేడిగడ్డ కుంగిపోయింది. ప్లానింగ్ డిజైన్,క్వాల్టీ నిర్వహణ నియంత్రణ లోపాలతో వందేళ్లు ఉండాల్సి న బ్యారేజి కేవలం మూడేళ్లలోనే కుప్పకూలిపోయే స్థితికి తీసుకొచ్చారు" అని సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటిపారుదల రంగంపై శాసన సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాలలో న్యాయ బద్దంగా రావాల్సి న వాటాను సాధించలేక ఇటు గోదావరి నిర్మించిన లిఫ్టులు బ్యారేజిలలో అవినీతి చేయడంతో తెలంగాణలో అభివృద్ధికి బదులు విధ్వసం సృష్ఠించి సాగునీటి పారుదల రంగాన్ని గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని ఆయన ఆరోపిం చారు. అన్నారం బ్యారేజి నుంచి కూడా నిన్న మొన్నటి నుంచి నీళ్ల లీకేజి అవుతుండటంతో జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికారసంస్థ నీటిని బ్యారేజి నుంచి వదిలివేయా లని సూచించినదని మంత్రి వివరించారు.

నాసిరకం డ్యాములు నిర్మించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొంటామని ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని మంత్రి ఉత్తమ్ కుమర్‌రెడ్డి హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్వాకం అవినితి వల్ల మేడిగడ్డ20పియర్,22పియర్‌కు పడిన పగుళ్ళను చూపుతూ మేడిగడ్డ శిథిలావస్థను వివరించారు. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం కోసం రూ.1800 కోట్లకు టెండర్ పిలిచి ఆ తరువాత అంచనా వ్యయంను రూ.4500 కోట్లకు పెంచినారంటే ఇందులో ఎంత దోపిడి అవినీతి జరిగిందో అర్థమవుతుందని ఆయన అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు 81వేల కోట్ల ప్రాజెక్టుకు సిడబ్ల్యుసి అనుమతి ఇస్తే ఒక లక్షా 47 కోట్లు అంచనాలకు పెంచారు.

స్వతంత్ర భారత దేశంలో ఈ తరహా అవినీతి జరగలేదు. ఇకపై కూడా జరగబోయేదిలేదని అర్థం అవుతోంది. గత ఏడాది అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగితే మేం అధికారంలోకి వచ్చే వరకు ఏ ఒక్కరోజు కూడా ఈ ప్రాజెక్టుకు ఛీఫ్ డిజైనర్,చీఫ్ ఇంజనీర్,చీఫ్ కన్సల్టెంట్ మాజీ సిఎం కెసిఆర్ ఈ ప్రాజెక్టు విషయంపై స్పందించలేదు అని అపహాస్యం చేశారు. కాగ్, ఎన్‌డిఎస్‌ఎ, విజిలెన్స్ >>2

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

### చరిత్రలో నిలిచే ఘట్టం ఈ సమావేశాల్లో జరిగింది: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి17:** శనివారం సాయంత్రం అసెంబ్లీ సమావేశాలు ముగిశాయి. అసెంబ్లీ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 8 నుంచి 17 వరకు 8 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగాయని స్పీకర్ తెలిపారు. ఈ ఎనిమిది రోజుల పాటు అసెంబ్లీ 45 గంటల 32 నిమిషాలు జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో రెండు(కెఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగింబోము,కులగణన సర్వే) తీర్మానాలు ప్రవేశపెట్టామని చెప్పారు. అలాగే మూడు(సిగరేట్ పొగాకు ఉత్పతుల ప్రచార నిషేధం,ద్రవ్య వినిమయ బిల్లులు) బిల్లులకు సభ ఆమోదం తెలిపిందని స్పీకర్ వెల్లడించారు. 59 మంది సభ్యులు చర్చల్లో పాల్గొన్నారని స్పీకర్ చెప్పారు.

జీరో అవర్‌లో 64మంది సభ్యులు తమ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు. ఇదే సభలో ఈనెల 10న డిప్యూటీ సిఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కులగణన తీర్మానాన్ని సభ ఆమోదిం >>2

## జిఎస్ఎల్‌వి ఎఫ్ 14 ప్రయోగం సక్సెస్



నింగికి దూసుకుపోతున్న జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్

### అంతరిక్షంలోకి దూసుకుపోయిన రాకెట్

### కక్ష్యలోకి ప్రవేశించిన ఇన్‌శాట్ 3డిఎస్

### వాతావరణ పరిశోధనకు శాస్త్రవేత్తల చేతికి మరో అస్త్రం

### ఈ విజయంతో మరెన్నో ప్రతిష్టాత్మక రాకెట్లు: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు కొరకరాని కొయ్యగా మారిన జిఎస్ఎల్‌వి సిరీస్ రాకెట్లు వరుసగా విజయాలు సాధించి పెడుతున్నాయి. ఒకప్పుడు నాటీబాయ్‌గా శాస్త్రవేత్తల పరిశోధనలకు అడ్డంకిగామారిన ఈతరహా రాకెట్లు ప్రస్తుతం స్మార్టీబాయ్‌గా మారిపోయాయి. >>2



ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

## మేడిగడ్డకు రిపేర్లు చేయించరేమో!



### కూలిపోతే రాజకీయ లబ్ధికి వాడుకొనేందుకే ప్రభుత్వ ఎత్తుగడ

### కాంగ్రెస్‌పై హరీష్ ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** కెసిఆర్ ఆనవాళ్లే లేకుండా చేస్తా అని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు..అందుకే మాకు అనుమానాలు వస్తున్నాయి. మేడిగడ్డకు రిపేర్లు చేయించరేమో అని బిఆర్ఎస్ సభ్యుడు హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీకి కావాలనే మరమ్మత్తులు చేయించడంలేదని, పునరుద్దరణ చేయకుండా చూస్తున్నారని అన్నారు. మొత్తం కూలిపోతే రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారనే అనుమానం కల్గుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రం సత్యదూరంగా ఉందని ఆయన ఆరోపించారు. సభలో ఇచ్చిన పుస్తకం తప్పుల తడకగా ఉందని, చర్చలో కనీసం టీవీల్లో తన బొమ్మ చూపడంలేదని లైవ్‌లో కేవలం మాటలే వినిపిస్తున్నారని ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. మిడ్ మానేరు ఉమ్మడి రాష్ట్రంలో పూర్తయిందని శ్వేతపత్రంలో చెప్పారని, ఇది పూర్తికాలేదని అప్పట్లో రూ. 106కోట్లు ఖర్చు చేస్తే మేమొచ్చాక రూ. 775కోట్లు ఖర్చు చేసి నీళ్లిచ్చామని చెప్పారు. ఖర్చు, ఆయకట్టు విషయంలో నివేదికలో తప్పుగా చూపారని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ విషయంలో కేంద్రానికి ఫిర్యాదు చేయలేదని చెప్పడాన్ని తప్పుపట్టారు. 2020లో జీవో వచ్చిందని చెప్పారు. కెఆర్ఎంబికి తాము అప్పగించలేదని, 50:50 రేషియో కోసం ఫిర్యాదులు చేశామని తెలిపారు.

ఒకే ప్రాజెక్టుకు నాలుగుసార్లు ఫౌండేషన్ వేసిన చరిత్ర కాంగ్రెస్‌దని హరీష్‌రావు విమర్శించారు. 2007లో కొబ్బరికాయ కొట్టి మొబిలైజేషన్ అడ్వాన్సు లకింద రూ. 1400కోట్లు బిల్లులు తీసుకున్నారనిఆరోపించారు. ప్రాణహిత ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు కెసిఆర్ సబ్ కమిటీ వేశా >>7

# కాళేశ్వరం.. వరంకాదు కళంకం

### • ఈ పాపాలకు కారణం మామా అల్లుళ్లే.. • వారి కమిటీయే వద్దన్నా నిర్మించారు.. • దోచుకొని దాచుకునేందుకు మేడిగడ్డ • నీటిపారుదల శ్వేతపత్రంపై చర్చలో సిఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కడితే నిరుపయోగమని వారేసిన నిపుణుల కమిటీ చెప్పినా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈస్పైడర్ మ్యాన్‌కు ఏ దేవుడు కలలోకి వచ్చి మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కట్టమని చెప్పారో తెలియదని ఎద్దేవా చేశారు. నీళ్లకు నడకలు, నెమలికి నాట్యం నేర్పిన వ్యక్తికి తెలంగాణ అప్పగిస్తే చెదలు పట్టించారని సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం దోచుకోవాలి, దాచుకోవాలి.. తెలంగాణ ఖజానా కొల్లగొట్టాలనే కుట్రతోనే పనిచేసిందని సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. "తెలంగాణకు కాళేశ్వరం వర ప్రదాయిని కాదు..తెలంగాణ ప్రజలకు అంటిన కళంకం.. సిగ్గుతో తలొంచుకునే పరిస్థితి తీసుకొచ్చి నిస్సిగ్గుగా ప్రశ్నిస్తారా...తొండిగా మాట్లాడుతారా" అని బిఆర్ఎస్‌పై సిఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు.నమ్మి తెలంగాణను చేతిలో పెడితే దోచుకున్నారని, ఈ పాపాలకు మామా అల్లుడు ఇద్దరే కారణమని ఆరోపించారు. "మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే నిరుపయోగమని ఈ కమిటీ చెప్పింది. ఈ నివేదికను తొక్కిపెట్టి మామా అల్లుళ్లు ప్రాజెక్టు నిర్మించారు. ఈ పాపానికి కారకులు వీళ్లే" అని సిఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నీటిపారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం శనివారం శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేసింది.

దీనిపై స్వల్పకాలిక చర్చలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. శాసనసభలో ఈ అంశం తీవ్ర కలకలం సృష్టించింది. అనూహ్యంగా గత ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫార్సులను సిఎం రేవంత్‌రెడ్డి సభలో బైటపెట్టి బీఆర్ఎస్‌ను చిక్కుల్లో పడేశారు. సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ "నీటి పారుదల రంగంపై విపక్షాలు అభిప్రాయం చెప్పాయి. గత ప్రభుత్వ కమిటీ ఇచ్చిన నివేదికను సభ ముందు ఉంచుతున్నా" అని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొంటూ గత ప్రభుత్వ తప్పిదాలను, కమిటీ నివేదికలను తుంగలో తొక్కిన తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా కమిటీలు చేసిన సిఫార్సులను కూడా గత ప్రభుత్వం కాదని సొంతంగా తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మరోచోట ప్రాజెక్టుకు రీడిజైనింగ్ చేశారని ఆధారాలను చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు నియమించిన కమిటీ >>2

# పెరిగాం.. ఇంకా ఎదుగుతాం

### •12 రాష్ట్రాలలో బిజెపికి అధికారం • ఎన్డీయే నేతృత్వంలో 17 రాష్ట్రాలు • బిజెపి జాతీయ సమావేశాల్లో పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17:** ప్రధాని నరేంద్రమోడీ పాలనపగ్గాలు చేపట్టినప్పటినుంచి భారతీయ జనతాపార్టీ శరవేగంగా విస్తరించిందని, గడచిన దశాబ్దాకాలంలో మోడీ నాయకత్వంలోనే దేశం శరవేగంగా అభివృద్ధిలోకి వచ్చిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న బిజెపి ఎన్నికల సన్నాహక సమావేశానికి నడ్డా అధ్యక్షత వహించి ప్రసంగించారు. సంస్థాగతంగాకూడా అనేక మార్పులు సంస్కరణలు తీసుకురాగలిగామన్నారు. మోడీ ప్రభుత్వం ఈసారికూడా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తుందని, మూడోసారి వరుసగా గెలిచి తీరుతుందన్న ధీమా వ్యక్తంచేసారు. 11,500 మంది పార్టీ ప్రతినిధులు హాజరయిన ఈ సమావేశంలోనడ్డా మాట్లాడుతూ ఈసారి ఎన్డీయేకు 400 స్థానాలు ఖాయం అని పేర్కొన్నారు.

పార్టీపరంగానే 370 స్థానాలు అధిగమిస్తామని, ఎన్డీయేకు 400 స్థానాలు రావడం ఖాయమని అన్నారు. ఈ లక్ష్యసాధనకోసం కార్యకర్తలు సైనికుల్లా శ్రమించాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, అయోధ్యలో రామ్‌మందిర నిర్మాణం వంటి చరిత్రాత్యక ప్రాజెక్టులు మోడీ హయాంలోనే జరిగాయన్న నడ్డా ప్రసంగానికి సభికులనుంచి భారీస్పందన లభించింది. 2014కు ముందు బిజెపి కేవలం ఐదు రాష్ట్రాల్లో మాత్రమే పాలనలో ఉందని, మోడీ అధికారంలోకి వచ్చాక ఇపుడు 12 రాష్ట్రాల్లో బిజెపి >>2

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తు? 7లో



### పైపులు, మోటార్లతో

## దోపిడికే లిఫ్ట్ ప్రాజెక్టులు

### -డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** లక్షల కోట్లు దండుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం చుక్కనీరివ్వలేదని డిప్యుటీ సిఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. శనివారం శాసనసభలో సాగునీటిపై శ్వేతపత్రం సందర్భంగా జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడుతూ నీళ్లు వదిలితే ఇప్పుడు సుందిళ్ల, అన్నారం కూడా కొట్టుకుపోతాయని ఆరోపించారు. రూ.32,848కోట్ల బడ్జెట్‌ను రూ. 1.72 లక్షల కోట్లకు పెంచి >>2

## రీఛార్జ్ చేస్తేనే కరెంటు సరఫరా!



### బ్యాలెన్స్ లేకుంటే కట్!

### వినియోగదారులకు ప్రీపెయిడ్ మీటర్లు

### విద్యుత్ రంగంలో కీలక సంస్కరణలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా విద్యుత్ రంగంలో కీలక పరిమాణం చోటు చేసుకుంటోంది. ఇందుకు అనుగుణంగా కేంద్రం సంస్కరణలు తీసుకొస్తోంది. ప్రధానంగా విద్యుత్ వినియోగదానికి సంబంధించి ప్రీపెయిడ్ కరెంటు మీటర్లను ఏర్పాటు చేయతలపెట్టింది. ఈ మేరకు వీటికి సంబంధించి ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్ల ఏర్పాటు, వాటి నిర్వహణలో పంపిణీ సంస్థలతో పాటు, రాష్ట్రాలు అనుసరించాల్సి న మార్గదర్శకాలను తాజాగా శుక్రవారం రాత్రి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఈ మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పంపించింది. రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్ఎస్ఎస్) అమల్లో భాగంగా దేశ వ్యాప్తంగా 19.79 కోట్ల ప్రీపెయిడ్ కన్స్యూమర్స్ మీటర్లు, మరో 52.19 లక్షల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్సఫార్మర్లు, ఇంకో 1.88 లక్షల ఫీడర్ మీటర్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దేశ వ్యాప్తంలో దాదాపు 9 కోట్ల మంది కరెంటు వినియోగదారులకు రివ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం భాగంగా ప్రీపెయిడ్ కన్స్యూమర్స్ విద్యుత్ మీటర్లు అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ మీటర్లను అమర్చిన తదుపరి ప్రీపెయిడ్ మోడల్‌లో కరెంటును సరఫరా చేయడం వంటి సేవలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. దీనిపై రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించింది ప్రీపెయిడ్ మీటర్ల పనితీరు, బ్యాలెన్స్, అలర్ట్స్, రీచార్జ్, లోడ్ తదితర వివరాలన్నీ వినియోగదారులకు తెలియచేసేలా ప్రత్యేక మొబైల్ యాప్, వెబ్ సైట్లను అందుబాటులోకి తీసుకురావాలని విద్యుత్ పంపిణీ సంస్థలకు దిశా నిర్దేశం >>2



శనివారం వారణాసిలో భారత్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# లీకవుతున్న 'అన్నారం'

>> ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇచ్చిన నివేదిక చూసి షాక్ అయ్యామని అన్నారం బ్యారేజిలో ఈ తరహా ప్రమాదం పొంచి ఉందని నివేదికే తెలిపింది. అన్నారం బ్యారేజిలో కూడా ఇదే తరహా సమస్య నిన్న తలెత్తినట్లు తెలిసింది అయినా సిస్టంలో తల వంచుకోకుండా మాకివ్వండి మేం రిపేర్ చేసి చూపుతాం అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని ఆయన మండిపడ్డారు. నీళ్ళు,నిధులు,నియామకాలు విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాన్ని ఎదిరించేందుకు తెలంగాణ ఉద్యమం మొదలైంది.ఏళ్లకేళ్లు పోరాడి సాధించిన ఘనత పోరాటంలో అమరులైన ఎందరో వీరులది.వారి కుటుంబాలది మన సకల సబ్బండ వర్గాలది అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాటు అటు కృష్ణా ఇటు గోదావరి సాగునీటి గలగలలతో మన పంట పొలాలన్నీ సస్యశ్యామలం అవుతాయని ప్రజలు భావించారు. అనుభవంలో దానికి భిన్నంగా గత పదేళ్ళలో నీళ్లధోపిడి ఆగకపోగా పదింతలు పెరిగింది.

2014 వరకు భారీ,మధ్యతరహా,చిన్నతరహా,ఐడిసి ప్రాజెక్టులకు రూ54234 కోట్లు ఖర్చు చేస్తే 57.79 లక్షల ఎకరాలకు సాగునీరు అందినది. ఎకరాకు 93వేలు ఖర్చు మాత్రమే అయింది. 2014తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత 181068 కోట్లు ఖర్చుచేస్తే 15.81 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. ఒక్కొ ఎకరంకు సాగునీటి ఖర్చు 14.45 లక్షలు ఖర్చుచేయాల్సి వచ్చింది. కాళేశ్వరం విషయంలో కరెంటు వినియోగం కూడా ఎక్కువ వుంటుంది. తెలంగాణలో దినసరి వినియోగం 196 మియు కంటే ఎక్కువగా 203 మి,యు కరెంటు వినియోగం అవుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి చూస్తే ఖర్చు రెండింతలకు పోయే ప్రమాదం ఉంది. ఏడాదికి పదివేల ఐదువందల కోట్ల కరెంటుబిల్లు కాళేశ్వరంలిఫ్టుఇరిగేషన్ కార్పోరేషన్ చెల్లించుకోవాల్సి వుంటుంది. కాగ్ నివేదిక మాత్రమే కాదు విజిలెన్స్ నివేదిక కూడా నీటిపారుదలశాఖ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్టు దెబ్బతిన్నదని అవినీతి కారణంగానే మేడిగడ్డ శిథిలమై పేకమేడలా కూలిపోతున్నదని పేర్కొంది. బ్యారేజి నిర్మాణానంతరం కాఫర్‌డ్యామ్ షీట్‌ఫైల్స్ తొలగించలేదు. పనులు పూర్తి చేయకముందే బ్యాంకు గ్యారెంటీ కాంట్రాక్టర్‌కు విడుదల చేయమని ఏ ఎన్సీ సిఫార్సు చేసింది. 2019నుంచి బ్యారేజి నిర్వహణ చేయడంలేదు. 2023 ఏప్రిల్ 28నసే సిసిబ్లాక్లు కొట్టుకుపోయినా ఇరిగేషన్ అధికారులు పెద్దగా శ్రద్ధవహించలేదు. ప్రాజెక్టు ప్రారంభమైన సంవత్సరం నుంచి బ్యారేజికి పగుళ్ళు మొదలైనాయి. 2020 మే18న మరమ్మతుకు ఎల్అండ్ టికి నోటీసులు పంపినా ఫలితంలేకపోయింది. ఎన్‌డిఎస్‌ఏ కూడా మేడిగడ్డ తరహాలోనే అన్నారం బ్యారేజి కుంగిపోయే ప్రమాదం ఉందని రిపోర్టు ఇచ్చింది.

అన్నారం బ్యారేజినుంచి నిన్నటి నుంచి నీళ్ళులీక్ అవుతున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మేడిగడ్డ పనికిరాదని జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికారసంస్థ (ఎన్‌డిఎస్‌ఏ) ఖరాఖండిగా తేల్చి చెప్పిందని ఉత్తమ్ సభకు వివరించారు. సెకాంట్ ఫైల్స్ నిర్మాణంలో కఠినమైన నాణ్యత నియంత్రణ లేకపోవడంతో రాఫ్ట్ మరియు కట్‌ఆఫ్‌ల మధ్య ప్లింత్ కనెక్షన్లో నిర్మాణలోపం ఉన్నట్లు ఎన్‌డిఎస్‌ఏ పేర్కొంది.

# వరంకాదు కళంకం

>>తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మరోచోట ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు ఇక్కడే పునాది పడింది. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కట్టాలని కెసిఆర్‌కు ఏ దేవుడు ఎప్పుడు కలలోకి వచ్చి చెప్పాడో తెలియదు కాని ఇంజనీర్లకు సలహా ఇచ్చారని ఆరోపించారు.

**కమిటీ నివేదిక ఇదే...150 మీటర్లకైనా ఒప్పించి తుమ్మిడిహట్టి వద్దే కట్టండి..**

"గత ప్రభుత్వం తప్పులు అంగీకరించి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి ఉంటే బాగుండేది. వారు చేసిన తప్పులను అంగీకరించి సలహాలు ఇస్తే కొంతమేరకైనా సమాజం అభినందించేది. తప్పులు అంగీకరించకుండా ఎదురుదాడి చేస్తున్నారు. మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే తప్పుల తడక అంటున్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంనేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు అని ఆరోపించారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కడితే ఉపయోగం ఉండదని ఇంజనీర్లు నివేదిక ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. కెసిఆర్ నియమించిన అధికారులే ఈ నివేదిక ఇచ్చారని..నిపుణుల మాటలు కాదని, మేడిగడ్డ దగ్గర కట్టాలన్న పురుగు పుట్టింది కెసిఆర్ బుర్రలోనే..ఇంజనీర్లతో కాదు.. కెసిఆర్‌కు తోచిందే డిజైన్ చేశారు" అని శాసనసభలో సిఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్లు చేశారు. ఇందుకు సాక్ష్యంగా గతంలో కెసిఆర్ ప్రభుత్వం నియమించిన ఐదురుగు సభ్యుల రిటైర్డ్ ఇరిగేషన్ ఇంజనీర్లు సమర్పించిన 14 పేజీల నివేదికను బట్టబయలు చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మడిహట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడితే మహారాష్ట్రలో 1850ఎకరాల పట్టా భూములు ముంపుకు గురవుతాయని, అదే 151 మీటర్ల ఎత్తులో అయితే 1250 ఎకరాలు నీటమునుగు తుందని, ఇందులో నివాసప్రాతాలు, గ్రామాలు లేవని నివేదిక ఇచ్చిన విషయాన్ని చూపారు. అది పట్టా భూమి దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తే ఉపయుక్తంగా ఉంటుందని ఇంజనీర్లు ఇచ్చిన నివేదికను చూపారు. తుమ్మడిహట్టి దగ్గర ప్రాణహిత చేవెళ్లకు బ్యారేజీ కట్టేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఏదోవిధంగా ఒప్పించాలని, కనీసం 150 మీటర్ల దగ్గర అయినా ఒప్పందం కుదిరితే ఎంతో ఖర్చు తగుతుందని టోపోజిట్ సేర్వే చేసి ఈ కమిటీ చెప్పింది. దీంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఖర్చులు కూడా కలిసి వస్తాయని పేర్కొంది. గత ప్రభుత్వ పని తీరును సరిహద్దులో యుద్ధాన్ని ఎదుర్కొన్న ఉత్తమ్ బరువెక్కిన గుండెతో సభ దృష్టికి తెచ్చారు. తెలంగాణ యావత్ సమాజానికి క్షమాపణ చెప్పి మంత్రిని అభినందించాల్సి ఒదిపోయి తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ ఇచ్చింది మేమే...తెచ్చింది మేమే. పెప్పర్స్ప్రేలు, ముష్కరుల దాడుల్లో గాయపడింది మావాళ్లే బిల్లు ప్రవేశపెట్టినప్పుడు కెసిఆర్ ఎక్కడున్నారో అందిరికీ తెలుసు అని బిఆర్‌ఎస్ వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు.

**గ్రావిటీతో ఇవ్వొచ్చని చెప్పినా..మేడిగడ్డలో నాట్ డిజైరబుల్ అని నివేదికలో స్పష్టం చేసినా...**

150 మీటర్ల ఎత్తులో అయినా ఒప్పించి ప్రాజెక్టు కడితే ఖర్చుతగ్గుతుందని, గ్రావిటీతో నీళ్ల ఇవ్వొచ్చని ఇంజనీర్లు పదేపదే చెప్పినా కెసిఆర్ వినకుండా మేడిగడ్డ దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో డిజైన్ మార్చి లక్షల కోట్లు ఖర్చుపెట్టి సొంత తెలివితో కాళేశ్వరం కట్టిన మాట వాస్తవం కాదా..అని ప్రశ్నించారు. తుమ్మడిహట్టినుంచి చేవెళ్లకు నీళ్ల తీసుకురాకుండా కెసిఆర్ మేడిగడ్డ దగ్గర కట్టి మెదక్ జిల్లా మల్లన్నసాగర్ దగ్గరకు పరిమితం చేసి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేసింది వాస్తవం కాదా అని నిలదీశారు. 152 టీఎంసీల లిఫ్ట్ నాట్ డిజైరబుల్ అని కమిటీ నివేదించిందని, ఉపయోగం లేని నిరుపయోగ ప్రయత్నం వృధా అని చెప్పారని నివేదికలో ఉన్న అంశాలను వెల్లడించారు.

మేడిగడ్డవద్ద రిజర్వాయర్‌తో ఉపయుక్తంలేదని తెలంగాణ కోసం కొట్లాడితన ఐదురుగు ఇంజనీర్లు చెబితే వినలేదని మండిపడ్డారు. అంచనా వ్యయం రూ. 35 వేల కోట్లనుంచి రూ. 1.47లక్షల కోట్లకు పెంచారని, బీడువారిన తెలంగాణ పొలాల్లో పంటలు పండి ఉండే తామిప్పుడు ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయాల్సిన అవసరం ఉండేదికాదన్నారు. నీళ్లకే నడక నేర్పిండు... నెమలికి నాట్యం నేర్పిండు..నీళ్ల తెచ్చిండు అని చెబుతున్న కెసిఆర్‌కు ప్రగతిభవన్‌లో పంచభక్ష్య పరమాన్నాలు తిన్న మిత్రుడి రాతలు కూడా కనిపించలేదా అని నిలదీశారు. నమ్మి తెలంగాణ చేతిలో పెడితే ప్రాజెక్టులు పక్కున పగులు తున్నాయ్...ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఎనిమిదేళ్ల హరీష్‌ను మంత్రిగా పెట్టి 2018లో ఎందుకు భర్తరఫ్ చేశారు. ఈ పాపాలకు వీళ్లిద్దరే కారణం అని మండిపడ్డారు.

# అన్నారం నీరు దిగువకు మళ్లీ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి17:** కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం బ్యారేజీలో సీపేజీలు కలవరపెడుతున్నాయి. మళ్ళీ డ్యాం దిగువన నీటిబుంగలు ప్రత్యక్షమ య్యాయి. దీంతో నీటిపారుదల శాఖ ఇంజనీర్లు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. మరమ్మతుల కోసం బ్యారేజీలోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గతంలో అన్నారం బ్యారేజీలో సీపేజీ,బుంగలు, లీకేజీ సమస్యలు రావడంతో, నిర్మాణ సంస్థ ప్రతినిధులు,ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. మళ్లీ అదే సమస్య ఉత్పన్నం కావడంతో బ్యారేజీలోని నీటిని దిగువకు వదిలారు. ప్రస్తుతం బ్యారేజీలో నిల్వ ఉన్న రెండు టిఎంసీలను 10 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు.



శనివారం న్యూఢిల్లీలో బిజెపి జాతీయ మండలి సమావేశాలలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

>> చింది. శనివారంనాడు నీటిపారుదల రంగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది.ఈ సందర్భంగా స్వల్పకాలిక చర్చ జరిగింది. సభలో రెండు పవర్ పాయింట్ ప్రజంటేషన్లు జరిగాయి)చరిత్రలో నిలిచే ఘట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో జరిగిందని అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆకాంక్షించినట్లు కులగణన తీర్మానాన్ని ఆమోదించుకున్నామని వెల్లడించారు. బలహీన వర్గాలకు అన్ని విధాల న్యాయం చేసేందుకు కులగణన చేయాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు. 45 గంటల 32 నిమిషాలపాటు అసెంబ్లీ జరిగినట్లు వివరించారు. మొత్తం 59 మంది సభ్యులు చర్చల్లో పాల్గొన్నా రన్నారు. జీరో అవర్‌లో 64 మంది సభ్యులు తమ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు8 గంటల 43 నిమిషాల పాటు మాట్లాడారని, బిఆర్‌ఎస్ సభ్యులు 8 గంటల 41 నిమిషాల పాటు మాట్లాడారని, సభలో కాంగ్రెస్,బిఆర్‌ఎస్ పక్షాలకు దాదాపు సమాన సమయం ఇచ్చినట్లయిందన్నారు. సభలో బిజెపి 3 గంటల 48 నిమిషాలు, ఎంఐఎం 5 గంటల 29 నిమిషాలు, సిపిఐ 2 గంటల 55 నిమిషాల పాటు సమయాన్ని వినియోగించుకు న్నాయి. మొత్తం మూడు బిల్లులను ఆమోదించుకు న్నామని తెలిపారు. ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశం ప్రధాన ప్రతిపక్షానికి లేదని మండిపడ్డారు. ప్రాజెక్టులపై మాట్లాడకుండా బిఆర్‌ఎస్ నేతలు పారిపోయారని ఎద్దేవా చేశారు. 56 నిమిషాల సమయాన్ని సభలో దుర్వినియోగం చేశారని ఆరోపించారు. మేడిగడ్డపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని, జ్యుడీషియల్ విచారణ తర్వాత ఎవరి పాత్ర ఏమిటో తేలుస్తామన్నారు. విచారణ పూర్తయిన తర్వాత సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్-64, బిఆర్ ఎస్-39, బిజెపి-8, ఎంఐఎం-7, సిపిఐ-1 మంది సభ్యులు ఉన్నట్లుగా అసెంబ్లీ బులిటెన్ విడుదల చేసింది.

# ఇంకా ఎదుగుతాం

>> అధికారంలో ఉందన్నారు. బిజెపి ఆధ్వ ర్యంలోని ఎన్డీయే మొత్తం 17 రాష్ట్రాల్లో అధి కారంలో ఉందని గుర్తుచేసారు. ఉత్తరప్రదేశ్‌లో రెండోసారి పాలన చేపట్టిందని, 2022 ఎన్నికల్లో భారీఎత్తున స్థానాలు దక్కించుకుందని, అలాగే ఉత్తరాఖండ్, ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్;రాజస్థాన్ లలో కూడా బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చిందన్నారు.

ఇక పశ్చిమబెంగాల్‌లో బిజెపికి పది శాతం ఓట్లుపెరిగాయని, మూడుసీట్లు సాధించి 38.5శాతం ఓట్లు సాధించిందని, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 77స్థానాలు సాధించిందని 38.5శాతం ఓట్లు వచ్చాయని గుర్తుచేసారు. వచ్చే ఎన్నికల్లో పార్టీఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని, అనేక ఈశాన్యరాష్ట్రాల్లోకూడా బిజెపి అధికారం చేపట్టిం దన్నారు అస్సోంలో మొట్టమొదటిసారి బిజెపి అది కారంలోకి వస్తే, ఇక తెలంగాణలో తన స్థానాలను రెట్టింపుచేసుకోగలిగిందన్నారు.

# కరెంటు సరఫరా!

>> చేసింది. ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లను అమర్చిన తదుపరి వినియోగదారులకు 300 రూపాయల వరకూ ఎమర్జెన్సీ క్రెడిట్‌గా అందిం చాలని తేల్చిచెప్పింది. ఆ మొత్తాన్ని వాడుకునే లోపుగా రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడిం చింది. అయితే విద్యుత్ నిలుపుదల చేసేందుకు ముందు సంబంధిత కనెక్షన్‌కు చెందిన వినియోగదారునికి కనీసం మూడు సార్లు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తు న్నట్లు అలర్ట్ మెసేజ్‌లను పంపించాలని పంపిణీ సంస్థలకు సూచించింది. ఇక ప్రీపెయిడ్ మీటర్లకు బ్యాలెన్స్ 50 రూపాయలు చేరినప్పుడు ఒకసారి, బ్యాలెన్స్ పూర్తిగా అయిపోయిన వెంటనే రెండో సారి, రీచార్జి మొత్తం అయిపోయిన తదుపరి 200 రూపాయల వరకూ విద్యుత్ అనంగా వాడుకున్న సమయానికి మూడోసారి వినియోగదారునికి అలెర్ట్ మెసేజ్‌లు పంపించాలని పేర్కొంది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:17/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 374298
2nd Prize Rs.7000/- 92627
3rd Prize Rs.3500/-
19786 25777 26045 27895 34459
49392 85000 86823 93211 99815
4th Prize Rs.200/-
0321 0788 2129 2416 3991 5060 5522
5896 7622 7841
5th Prize Rs.100/-
0536 3651 4253 6322 6429 8519 8615
9355 9810 9821
6th Prize Rs.50/-
0000 2150 3451 4780 6632 7829 8986
0027 2335 3487 4795 6704 8141 9031
0154 2366 3629 4958 6746 8237 9097
0460 2598 3649 5051 6899 8362 9101
0532 2631 3803 5056 6990 8380 9125
0550 2737 3818 5151 7001 8407 9229
0665 2753 3872 5177 7094 8447 9471
0862 2761 3873 5194 7175 8506 9579
0953 2821 3992 5208 7242 8508 9729
1084 2854 4028 5347 7310 8543 9745
1206 2893 4311 5648 7348 8587
1273 3025 4427 5656 7411 8621
1339 3097 4505 5678 7587 8928
1371 3150 4600 6004 7598 8938
1413 3344 4717 6547 7688 8959

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 947382
2nd Prize Rs.7000/- 11897
3rd Prize Rs.3500/-
00618 03712 10029 29317 72023
79896 82393 85702 90038 95650
4th Prize Rs.200/-
0037 2587 2625 2769 3349 4194 4228
4480 8330 8396
5th Prize Rs.100/-
1747 4741 4920 5671 5708 5855 7452
7474 9280 9484
6th Prize Rs.50/-
0088 1507 3452 4535 5833 6831 8526
0149 1522 3563 4661 5857 6896 8689
0438 1615 3651 4785 5987 7037 8885
0650 1780 3732 4856 6001 7171 8915
0661 1986 3823 4869 6026 7251 9056
0799 2059 3861 4928 6031 7266 9404
0802 2394 3912 4972 6061 7281 9544
0879 2491 4015 5149 6089 7468 9570
0985 2562 4025 5241 6124 7690 9920
1061 2577 4027 5302 6173 7799 9967
1131 2585 4089 5474 6294 7846
1166 2609 4146 5572 6438 8233
1229 2740 4169 5700 6524 8293
1303 3057 4295 5721 6545 8312
1366 3211 4462 5771 6820 8328

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:17/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 884423
2nd Prize Rs.7000/- 33184
3rd Prize Rs.3500/-
08974 11314 15627 24188 24779
27605 45316 54010 68949 90898
4th Prize Rs.200/-
1273 1744 3401 4800 5412 7136 7538
7849 9008 9883
5th Prize Rs.100/-
0084 0204 0859 2082 4676 5415 5447
7676 7828 8708
6th Prize Rs.50/-
0175 1834 2827 4358 5533 7874 8848
0518 1876 3066 4469 5600 7921 8976
0896 1881 3191 4540 5643 7960 9170
0914 2004 3472 4550 5774 8033 9184
1015 2057 3543 4554 5938 8373 9225
1125 2086 3561 4637 6135 8404 9351
1221 2231 3586 4701 6165 8434 9562
1288 2259 3690 4790 6277 8470 9663
1362 2386 3709 4904 6650 8620 9846
1469 2445 3937 5121 6764 8652 9988
1489 2489 3976 5192 7097 8721
1552 2514 4075 5230 7102 8740
1587 2537 4125 5326 7314 8743
1788 2569 4210 5417 7424 8816
1797 2792 4256 5426 7459 8818

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 453537
2nd Prize Rs.7000/- 27649
3rd Prize Rs.3500/-
02129 09136 16548 18945 36327
47596 58565 74703 80224 93913
4th Prize Rs.200/-
1496 2532 4145 4171 4643 5026 5431
9181 9510 9553
5th Prize Rs.100/-
0173 3855 3943 4198 4725 5012 6694
7185 8236 8516
6th Prize Rs.50/-
0189 1787 3046 4085 5957 7097 8476
0302 1846 3096 4364 5989 7111 8486
0456 2010 3169 4543 6094 7162 8820
0458 2072 3208 4630 6346 7179 8946
0630 2203 3301 4658 6371 7298 9023
0637 2406 3386 4735 6389 7506 9281
0861 2485 3451 4754 6398 7680 9393
0987 2517 3588 4959 6504 7907 9556
1298 2552 3684 5198 6562 7926 9658
1435 2652 3752 5254 6649 8081 9676
1455 2654 3828 5358 6807 8293
1494 2897 3884 5377 6878 8359
1558 2909 3939 5514 7038 8421
1562 2914 3946 5663 7079 8431
1640 3039 3950 5751 7082 8435

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:17/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 613216
2nd Prize Rs.7000/- 97655
3rd Prize Rs.3500/-
27814 40492 40656 44497 45047
52407 53375 88799 89985 91256
4th Prize Rs.200/-
1072 2124 2448 2819 3042 5428 6498
7752 8263 8808
5th Prize Rs.100/-
1525 2338 2798 3196 5778 6033 8613
8824 9769 9791
6th Prize Rs.50/-
0086 1528 2436 4100 6097 7375 8762
0097 1604 2522 4159 6378 7470 8934
0444 1736 2649 4164 6382 7501 9021
0710 1852 2969 4436 6399 7582 9202
0719 1881 2991 4605 6492 7742 9311
0783 1905 3272 4697 6505 7838 9516
0987 1962 3346 4806 6642 8246 9575
1237 2032 3351 5022 6771 8358 9651
1253 2046 3353 5064 6808 8424 9740
1325 2242 3371 5092 6845 8425 9897
1334 2271 3446 5339 7043 8558
1346 2327 3766 5411 7076 8598
1398 2383 3915 5432 7084 8664
1414 2393 3986 5692 7193 8718
1475 2415 4047 5978 7278 8727

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 574545
2nd Prize Rs.7000/- 70327
3rd Prize Rs.3500/-
12055 14103 14159 27798 31132
51791 52704 53036 74681 93993
4th Prize Rs.200/-
0835 3896 3978 4685 6203 7125 7710
7795 8226 8913
5th Prize Rs.100/-
0343 2195 2243 4186 4419 6318 6715
6739 7093 9507
6th Prize Rs.50/-
0216 1488 2799 4193 5245 7624 8989
0463 1570 2852 4195 5345 7665 9048
0484 1615 2991 4203 5567 7693 9058
0491 1948 3084 4224 5594 7695 9495
0643 2008 3165 4349 5728 7816 9515
0656 2015 3353 4755 5824 7863 9694
0681 2387 3534 4875 5936 8161 9731
0796 2408 3610 4887 6195 8179 9860
0839 2414 3805 4991 6288 8287 9894
0981 2448 3807 5022 6431 8413 9950
1120 2495 3816 5041 6504 8556
1196 2528 3967 5179 6570 8586
1288 2582 3972 5181 6784 8687
1302 2698 4012 5183 6792 8833
1389 2725 4188 5224 7209 8983

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:17/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 236194
2nd Prize Rs.7000/- 62312
3rd Prize Rs.3500/-
04872 05425 19556 30925 46765
52046 54387 71207 93747 98950
4th Prize Rs.200/-
0089 1307 1500 2708 3220 4567 4795
7836 9060 9881
5th Prize Rs.100/-
0361 1203 1401 3975 6778 7228 7706
8486 8743 9467
6th Prize Rs.50/-
0093 1621 3346 5003 6210 7385 8934
0208 1660 3496 5017 6486 7624 8952
0405 1696 3519 5200 6600 7655 8979
0526 1763 3623 5271 6673 7670 9348
0686 1974 3667 5313 6725 7739 9486
0713 2020 3777 5450 6806 7755 9504
0848 2209 3927 5472 6852 8102 9594
0892 2322 4003 5538 6867 8286 9696
0926 2328 4123 5610 6889 8362 9837
1037 2675 4439 5629 7089 8375 9878
1277 2812 4530 5714 7101 8490
1365 2876 4542 5851 7115 8595
1387 3014 4576 6074 7136 8736
1534 3246 4719 6083 7235 8858
1618 3295 4811 6157 7372 8890

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 139874
2nd Prize Rs.7000/- 71852
3rd Prize Rs.3500/-
10652 12357 15515 43683 61916
85175 86939 89022 89206 95225
4th Prize Rs.200/-
0824 1932 4076 6683 6834 8123 8358
8371 8461 8976
5th Prize Rs.100/-
2466 5508 6067 6477 6945 8162 8201
8394 8407 8865
6th Prize Rs.50/-
0052 1393 2236 3485 5985 7339 9193
0067 1447 2338 3644 5989 7347 9218
0219 1483 2390 3859 6076 7467 9254
0226 1496 2601 3905 6206 7547 9529
0453 1561 2606 3974 6262 7675 9624
0484 1582 2626 4486 6300 7762 9736
0548 1674 2694 4543 6385 7915 9794
0555 1738 2800 4667 6633 8033 9857
0593 1835 2952 4878 6684 8115 9905
0709 1924 3096 4909 6737 8143 9957
0977 1928 3105 5084 6836 8154
0985 2045 3283 5408 7113 8370
1066 2057 3303 5463 7124 8415
1069 2058 3354 5650 7189 8449
1218 2208 3474 5882 7304 8877

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:17/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 724202
2nd Prize Rs.7000/- 69951
3rd Prize Rs.3500/-
19312 37573 38537 41075 41566
43243 52190 59707 61345 72043
4th Prize Rs.200/-
0548 0959 6207 6631 6643 6671 7219
7941 8346 9378
5th Prize Rs.100/-
1878 2329 2349 3772 5050 5086 5209
5767 7646 9206
6th Prize Rs.50/-
0148 1570 3551 5505 7127 8034 9180
0250 2059 3556 5538 7149 8105 9267
0259 2061 3677 5636 7150 8174 9313
0436 2092 3688 5781 7231 8212 9418
0464 2133 3764 5789 7373 8249 9497
0496 2505 3874 5813 7589 8286 9677
0843 2522 4183 5946 7677 8342 9685
0875 2617 4207 6055 7733 8407 9774
0894 2770 4310 6116 7789 8496 9861
0911 3022 4329 6336 7797 8772 9942
1020 3027 4431 6461 7811 8837
1065 3251 4633 6955 7816 8892
1296 3254 4894 6991 7838 8911
1301 3295 4980 7084 7947 8946
1538 3451 5364 7096 7969 9014

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 665370
2nd Prize Rs.7000/- 83888
3rd Prize Rs.3500/-
12754 18801 24941 33270 47924
49254 50631 51163 85458 97120
4th Prize Rs.200/-
2687 3558 3732 4045 5361 5471 5542
5751 5950 6987
5th Prize Rs.100/-
0125 0669 3724 3779 3973 5195 6007
6374 9120 9838
6th Prize Rs.50/-
0039 1729 3382 4709 6225 8013 9113
0040 1802 3428 4957 6655 8038 9166
0119 1960 3436 4965 6678 8294 9575
0147 2360 3596 4992 6686 8459 9633
0296 2410 3600 5315 6691 8515 9667
0684 2764 3603 5435 6752 8642 9709
0722 2830 3661 5487 7026 8653 9775
0827 2847 3669 5509 7042 8654 9807
0948 2930 3741 5895 7213 8666 9932
1100 2997 3743 5896 7396 8719 9948
1401 3017 3846 5915 7594 8743
1573 3037 4456 6113 7631 8799
1630 3079 4539 6163 7911 8882
1701 3122 4604 6190 7925 8976
1718 3143 4632 6193 7968 9033

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:17/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 742200
2nd Prize Rs.7000/- 64740
3rd Prize Rs.3500/-
18903 29259 31540 42743 53486
64210 75221 86196 86918 97447
4th Prize Rs.200/-
1514 1877 2602 3941 4066 6176 6662
7359 8936 9228
5th Prize Rs.100/-
1151 1732 2887 4265 5458 5930 6029
6153 7737 9769
6th Prize Rs.50/-
0031 1886 3648 5055 6319 7395 9050
0046 1919 3703 5193 6322 7488 9096
0048 2063 3880 5232 6335 7493 9302
0101 2167 3925 5237 6355 7747 9350
0116 2305 4299 5358 6750 7943 9400
0253 2503 4395 5493 6797 8122 9568
0411 2705 4441 5536 6831 8128 9631
0412 2846 4518 5622 7020 8160 9796
0734 3151 4626 5690 7047 8240 9836
0827 3190 4630 5720 7077 8251 9938
0898 3217 4672 5727 7101 8316
1058 3373 4683 5807 7147 8370
1249 3434 4771 5952 7233 8729
1431 3604 4779 6002 7313 8754
1547 3625 4829 6292 7388 9006

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 241978
2nd Prize Rs.7000/- 96134
3rd Prize Rs.3500/-
17410 17616 28463 39287 41540
52513 52991 63182 74631 85376
4th Prize Rs.200/-
0037 0322 1363 2603 2730 3455 3715
5892 8157 8504
5th Prize Rs.100/-
1288 3718 4063 4193 6102 6983 7042
7066 7270 9256
6th Prize Rs.50/-
0099 1927 3611 5177 6439 7241 8930
0206 2010 3755 5188 6450 7451 9097
0247 2062 3823 5192 6492 7517 9118
0309 2334 3864 5298 6516 7561 9177
0484 2374 3869 5543 6535 7614 9196
0532 2397 3913 5685 6545 7926 9543
0670 2552 4266 5748 6645 8219 9596
0686 2572 4425 5876 6650 8223 9615
0733 2634 4432 5877 6737 8303 9835
0970 2664 4461 5913 6828 8313 9959
0997 2866 4717 5946 6831 8345
1050 2876 4883 6156 6925 8400
1112 3309 4894 6178 7006 8499
1620 3497 5082 6188 7061 8748
1642 3603 5089 6337 7206 8772

# లిఫ్ట్ ప్రాజెక్టులు

>> ఒక్క ఎకరాకు నీరివ్వలేదని మండి పడ్డారు. మీరు ఇంజనీర్లా...ఏం చదువున్నారని రీ డిజైన్లు చేశారని ప్రశ్నించారు. గోదావరిపై రూ. 32848 కోట్లు ఖర్చు చేస్తే 31.30లక్షల ఎకరాలకు సాగునీరందేదని పేర్కొన్నారు.

డ్యాంసేఫ్టీ అధికారులు వచ్చి మేడిగడ్డ ఒక్కటే కాదు సుందిళ్ల, అన్నారంల పరిస్థితి కూడా ప్రమా దంలోనే ఉందని చెప్పారన్నారు. రూ. 94వేల కోట్లు ఖర్చు చేసి కుంగిపోతుంటే దేశం మొత్తం చూస్తోందన్నారు. అధికారులు విశ్లేషించి చెప్పినా వినకుండా హరీష్‌రావు సమర్థించుకోవడం చూస్తుంటే ఇంతకంటే అన్యాయం లేదనిపిస్తోంద న్నారు. 2004లో ప్రభుత్వం జలయజ్ఞం పేరుతో గోదావరిపై బాబాసాహెబ్ ప్రాణహిత సుజల స్రవంతి పేరిట రూ. 38వేల కోట్లు ఖర్చు చేసి 16.50లక్షల ఎకరాలకు నిరందించేందుకు డిజైన్ చేశామన్నారు. ఏడు జిల్లాలకు ఈ ప్రాజెక్టుద్వారా పరిశ్రమలకు నీళ్లివ్వాలనుకున్నాం. మీరు మిషన్ భగీరథ పేరుతో రూ. 50వేల కోట్లు ఖర్చు చేశారు. కళేశ్వరం ఖర్చులుకలిపితే లెక్కమరింత భయం కరంగా ఉంటుందని భట్టి ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ పదేళ్ల అధికారంలో ఉండి ఏం చేసిందని ప్రశ్నించారు. అడ్వాన్సులు తీసుకున్న కాంట్రాక్టర్లతో పనిచేయించాలి కదా...ప్రాజెక్టు హాండోవర్ చేసుకోవాలి కదా...ప్రాణహితకు పెట్టిన పదివేల కోట్లుపోగా మరో రూ. 28వేల కోట్లు మిగిలింది. దీనిని రూ. 1.87లక్షల కోట్లకు పెంచారని ఆరోపిం చారు. ప్రాణహిత చేవెళ్ల పేరుమార్చి రీడిజైన్ అంటూ కాళేశ్వరం పేరుపెట్టారు. ఖమ్మం జిల్లాలో 4లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చే ప్రాజెక్టులను పక్కనపెట్టారని ఆరోపించారు.

# ప్రయోగం సక్సెస్

>> శనివారం సాయంత్రం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి నిప్పులు చెరుగుతూ నింగికి దూసుకెళ్లిన జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ సూపర్ సక్సెస్ సాధించింది. ఇప్పటికి ఈ సిరీస్‌లో 16 రాకెట్లు ప్రయోగించబడ్డాయి. రెండువేల కిలోల బరువు కన్నా ఎక్కువగా ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చడానికి జిఎస్ఎల్‌వి రాకెట్లను ఇస్రో రూపొందించింది. ముఖ్యంగా ఈ రాకెట్ మూడవ దశలో క్రయోజనిక్ ఇంజన్ అమర్చడం రాకెట్ వేగాన్ని పెంచుకుంటూ పోతుంది. మొదట ఈ క్రయో ఇంజన్‌ను రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ఇస్రో అనంతరం అక్కడి అడ్డంకులను తట్టుకొని స్వయంగా రూపొందించుకోవడం మొదలుపెట్టింది. శనివారం నాటి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్‌లో 10వ సారి పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేశారు. ఇప్పటిదాకా 16 జిఎస్ఎల్‌వి రాకెట్లు ప్రయోగిం చగా, అందులో నాలుగు కక్ష్యను చేరుకోలేకపో యాయి. మరో రెండు పాక్షిక విజయాలు మాత్రమే సాధించాయి. జిఎస్ఎల్‌వి ఎఫ్14తో జిఎస్ఎల్‌విల విజయాల సంఖ్య పదికి చేరింది.

**షార్‌లో కన్నులపంట**

శ్రీహరికోటలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగం కన్నులపంట అయ్యింది. శనివారం సాయంత్రం సరిగ్గా శాస్త్రవేత్తలు ప్రకటించిన సమయం 5.35గంటలకు షార్‌లోని రెండవ ప్రయోగ వేదిక నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగికెగిసింది. ఆ సమయాన పడమర వైపు సూర్యుడు ఉండటంతో తూర్పు వైపు ఎగిరిన రాకెట్ స్పష్టంగా కనిపించింది. వీక్షకుల గ్యాలరీ నుంచి సుమారు 8వేల మంది పెద్దా చిన్నా తేడా లేకుండా కేరింతలతో రాకెట్‌గమనాన్ని స్వాగతిం చారు. షార్‌కు కొంత దూరంలో ఉన్న అటకానితిప్ప, సూళ్లూరుపేట, తడ వంటి ప్రాంతాలకు కూడా రాకెట్ ప్రయాణం ఈ సారి మిలమిలా మెరుస్తూ కనిపించింది. ఇదిలావుంటే ప్రయోగం జరిగిన అనంతరం సరిగ్గా 18.46 నిమిషాల వ్యవధిలో ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. షార్ మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఈ ప్రయోగాన్ని తిలకిస్తున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ప్రయోగం సక్సెస్ కావడంతో సహజంగానే సహచర శాస్త్రవేత్తలను కౌగిలించుకొని అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన అక్కడి నుంచే మాట్లాడుతూ ఈ రాకెట్ ప్రయోగం గురితప్ప కుండా జరిగిందన్నారు. శాస్త్రవేత్తలకు ఎంతో ఆనందంగా ఉందని, వాతావరణ పరిశోధనల కోసం ప్రయోగించిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం సేవలు దేశానికి మరింత చేరువకానున్నాయని పేర్కొన్నారు. భూమికి 170 కిలోమీటర్ల తక్కువ దూరం, 36 వేల కిలోమీటర్ల ఎక్కువ దూరంలోని జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫార్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహం ప్రవేశించింది. వాతావరణ అంచనాలను తెలుసుకోవడం, ప్రకృతి వైపరిత్యాలను పసిగట్టి విపత్తులను మరింత మెరుగ్గా అంచనా వేయడం, భూమి, సముద్రం ఉపరితలాల పర్యవేక్షణల కోసం శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ వారు ఈ ప్రయోగానికి అవసరమైన నిధులను సమకూర్చారు. భారత వాతావరణ విభాగం, విపత్తుల నివారణ సంస్థలు ఈ ఉపగ్రహ సేవలను వినియోగించుకోనున్నాయి. ఇదిలావుంటే శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ విజయం తర్వాత శాస్త్రవేత్తలు కోలాహలంగా కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్ మొత్తం శాస్త్రవేత్తలతో నిండిపోయింది. వీరిలో మహిళా శాస్త్రవేత్తల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అనంతరం మీడియా సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు దేశంలోని ఇతర ఇస్రో విభాగాల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు ఉల్లాసంగా మాట్లాడారు. రాకెట్, శాటిలైట్ నమూనాలను మీడియా ముందు ప్రదర్శించారు.

## వారం - వర్జ్యం

తేది : 18-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
శు.నవమి ఉ.8.16, రోహిణి ఉ.9.22
వ.మ.3.14-4.55
దు.సా.4.41-5.27, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది. పట్టువిడుపు ధోరణిని కనబరుస్తారు.

**వృషభం :** వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. ఉన్నత విద్యావకాశాలపైన దృష్టిని సారిస్తారు.

**మిథునం :** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. పాస్‌పోర్ట్, వీసా ప్రయత్నాలు చేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. రుణాలు చేస్తారు.

**సింహం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వాహన కొనుగోలు.

**కన్య :** సంఘంలో మీకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటారు. దీర్ఘాలోచనలు చేస్తారు.

**తుల :** అన్నింటికీ ధనమే మూలమని నిరూపించే విధంగా సంఘటనలు చోటు చేసుకుంటాయి. వస్తులాభం.

**వృశ్చికం :** క్రయవిక్రయాలలో జాగ్రత్తగా మెలుగుతారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

**ధనుస్సు :** సంస్థను విస్తృత పరచడానికి మీరు తీసుకునే చర్యలు లాభిస్తాయి. ధనలాభం.

**మకరం :** సంతాన విషయం పట్ల అధిక శ్రద్ధను కనబరుస్తారు. క్షణం తీరిక లేకుండా కాలం గడుపుతారు.

**కుంభం :** కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి చర్యలను చేపడతారు. ఇష్ట దైవదర్శనం.

**మీనం :** ఉన్నత ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్షగా పరిణమిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

గొర్రెల నిధుల గోల్‌మాల్ కేసులో

# పశు సంవర్ధక శాఖలో మళ్లీ ఎసిబి సోదాలు

## బాధితులతోపాటు లబ్ధిదారులను ప్రశ్నించిన ఎసిబి అధికారులు

## ఎసిబి కస్టడీకి అప్పటి పశుసంవర్ధక ఓఎస్‌డి కల్యాణ్, ఎడిలు రవికుమార్, కేశవచారి, కాంట్రాక్టర్ మోయిద్?

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో పశు సంవర్ధక శాఖలో గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన రెండు కోట్ల పది లక్షల రూపాయల గోల్‌మాల్ కేసుపై ఎసిబి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేబట్టారు. ఈ కేసుకు సంబంధించి నెల రోజులుగా రికార్డుల తనిఖీలకే పరిమితమైన ఎసిబి అధికారులు శనివారం నాడు గొర్రెల పథకంలో బాధితులతో పాటు లబ్దిదారులను విచారించి వారి వాంగ్మూలం సేకరించారు. ఈ కేసులో కీలక నిందితులుగా అనుమానిస్తున్న పశు సంవర్ధక శాఖ నాటి ఓఎస్‌డి కల్యాణ్‌తోపాటు అప్పటి అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవచారి, గొర్రెల కొనుగోలులో కాంట్రాక్టర్‌గా వున్న సయ్యద్ మోయిద్‌లను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఎసిబి అధికారులు రంగం సిద్ధం చేశారు. వీరిపై గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదవడంతో ఈ కేసు వివరాలను తెప్పించుకుని దీని ఆధారంగా కస్టడీ విచారణ చేయాలని ఎసిబి అధికారులు భావిస్తున్నారు.

రాష్ట్ర పశు సంవర్ధక శాఖలో గతంలో అనేక అక్రమాలు జరిగినట్లు వార్తలు రావడం తెలిసిందే. వీటన్నింటికన్నా భిన్నంగా గత జనవరిలో వెలుగు చూసిన గొర్రెల పంపిణీ నిధుల స్వాహా కేసు పశు సంవర్ధక శాఖకు చెందిన పలువురు అధికారుల మెడకు చుట్టుకోవడం విదితమే. తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు అప్పటి బిఆర్ఎస్ సర్కారు కొత్త తరహా పథకం ప్రవేశపెట్టగా ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వెళ్లి మేలు రకంగా వున్న గొర్రెలను కొని ఇక్కడి రైతులకు సబ్సిడీగా అందించారు. ఇందులో భాగంగా 2023 జులై, ఆగస్టు మధ్య కాలంలో పశు సంవర్ధక శాఖకు చెందిన ఇద్దరు ఎడిలు రవి కుమార్, కేశవచారిలతో పాటు కొండాపూర్‌లోని లోలోనా డిలైవ్ కంపెనీ తర పున దాని అధిపతిగా వున్న కాంట్రాక్టర్ సయ్యద్ మోయిద్ ఏపిలోని పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో పర్యటించి అక్కడి 18 మంది రైతుల నుంచి 133 యూనిట్ల గొర్రెలు (2793 గొర్రెలు) కొనుగోలు చేశారు. దీని తరువాత ఈ 133 యూనిట్ల గొర్రెలు అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాలలో నెల రోజుల్లోనే డబ్బులు జమా కావాల్సి వుండగా ఈ నిధులు గొర్రెలు అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాలో రెండు నెలల వరకు జమా కాకపోవడంతో వారంతా గత డిసెంబర్ నెల 20వ తేదీన హైదరాబాద్‌కు వచ్చి పశుసం వర్ధక శాఖ కార్యాలయంలో విచారించగా గొర్రెల అమ్మకాలకు సంబంధించిన రెండు కోట్ల పది లక్షల రూపాయలు అప్పటికే రిలీజ్ అయినట్లు తేలింది. తమ ఖాతాల్లో పడాల్సి న డబ్బులను మోయిద్ బినామీలుగా వున్న వారి ఖాతాలో జమా అయినట్లు రైతులు గుర్తించి గత డిసెంబర్ నెల 26వ తేదీన గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌కు వెళ్లి తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేయగా దీనిపై అక్కడి పోలీసులు పశు సంవర్ధక శాఖ ఎడిలు రవికుమార్, కేశవచారి, కాంట్రాక్టర్ మోయిద్‌లపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు.


కాగా ఈ గోల్‌మాల్ వెలుగుచూడక ముందు అంటే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజున ఎసి గార్డ్స్‌లోని పశు సంవర్ధక శాఖ ప్రధాన కార్యాలయం నుంచి కొన్ని ఫైళ్లు గల్లంతు కావడం సంచలనం రేపింది. అప్పట్లో ఈ వార్త రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. దీనిపై నాంపల్లి పోలీసు స్టేషన్‌లో పశుసంవర్ధక శాఖ నాటి ఓఎస్‌డి కల్యాణ్ సహా మరికొందరిపై మరో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో కల్యాణ్ కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందాడు. ఈ ఘటన తరువాత తరువా త గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో గొర్రెల పంపిణీ నిధులు రూ. 2.10 కోట్ల గోల్‌మాల్‌కు సంబందించి కాంట్రాక్టర్ మోయిద్, ఎడిలు రవికుమార్, కేశవచారిలపై కేసు నమోదయ్యింది. సర్కారు ఆదేశాల మేరకు రంగంలో దిగిన ఎసిబి అధికారులు గొర్రెల నిధుల గోల్‌మాల్ కేసుకు సంబంధించిన ఫైళ్లను, రికార్డులను పరిశీలించి ఒక అభిప్రాయానికి వచ్చిన తరువాత శనివారం ఈ కేసులో బాధితులను, లబ్దిదారులను నేరుగా విచారించి వారి వాంగ్మూలం తీసుకున్నారు. పశుసంవర్ధక శాఖ నాటి ఓఎస్‌డి కల్యాణ్‌తో పాటు అప్పటి అసిస్టంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవచారి, గొర్రెల కొను గోలులో కాంట్రాక్టర్‌గా వున్న సయ్యద్ మోయిద్‌లను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఎసిబి అధికారులు రంగం సిద్ధం చేశారు.

చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్‌ను మార్చి తొలివారంలో

# జాతికి అంకితం ఇవ్వనున్న పిఎం మోడీ

## ప్రారంభానికి దక్షిణ మధ్యరైల్వే ఏర్పాట్లు

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యామ్నాయంగా చర్లపల్లిలో నిర్మిస్తున్న శాటిలైట్ టెర్మినల్‌ను త్వరలో ప్రారం భించేందుకు అన్ని ఏర్పాట్లను రైల్వే చేస్తోంది. సికిందరాబాద్, హైదరాబాద్ కాచిగూడ రైల్వే స్టేషన్లపై రద్దీ భారాన్ని తగ్గించేందుకు చర్లపల్లి టెర్మినల్‌ను రైల్వే డిపార్ట్‌మెంట్ ఆధునీకరస్తోంది. మార్చి మొదటి వారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ రైల్వే స్టేషన్‌ను జాతికి అంకితం చేయనున్నారు. ఇక్కడి నుంచి 25 జతల ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపాలని ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిర్ణయించి అనుమతి కోరుతూ లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించిన బోర్డు 3 జతల ఎక్స్‌ప్రెస్ రైళ్లు చర్లపల్లి నుంచి రాకపోకలు సాగించేలా మరో 6 జతల ఎక్స్‌ప్రెస్ రైళ్లను చర్లపల్లి స్టేషన్‌లో ఆపేందుకు అనుమతులు మంజూరు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్టేషన్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు అధికారులను అడిగితెలుసుకుంటున్నారు.



చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ (ఫైల్)

# కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం లేదు

## బిజెపి సీనియర్ నేత ఈటల రాజేందర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని వస్తున వార్తలపై బిజెపి సీనియర్ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. తాను పార్టీ మారడం లేదని, బిజెపిలో ఉంటున్నట్లు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ నేతలు పట్నం మహేందర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావుతో తాను ప్రత్యేకంగా భేటి కాలేదన్నారు. మన్సురాబాద్ కార్పోరేటర్ నర్సింహారెడ్డి గృహప్రవేశ కార్యక్రమంలో వారిద్దరితో కలిసి భోజనం చేశానని, ఆ ఫోటోలను కొంతమంది ప్రచారం చేస్తున్నారని వివరించారు. మైనంపల్లి, పట్నంను రాజకీయాల కోసం కలవలేదన్నారు. ప్రస్తుతం తాను ఢిల్లీలో జరుగుతున్న బిజెపి జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో ఉన్నానని పేర్కొన్నారు. పార్టీ మారుతున్న తనపై జరుగుతున్న అబద్దపు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం..ఇడి కోర్టుకు వర్చువల్‌గా కేజ్రీవాల్ హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ రాష్ట్ర సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఎట్టకేటకు ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈ డీ) కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈడీ జారీచేసిన తాఖీదులకు కేజ్రీవాల్ స్పందించక పోవడంతో ఆ విభాగం అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దా ఖలు చేయడం తెలిసిందే. దీనిపై విచారించిన కోర్టు కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయడం విదితమే. ఈ నేపథ్యంలో శనివారం నాడు కేజ్రీవాల్ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కో ర్టులో నేరుగా కాకుండా వర్చువల్‌గా హాజరయ్యారు.

ఢిల్లీ అసెంబ్లీలో బల పరీక్ష వున్నందున కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కాలేక పోతున్నాని, మరోదఫా విచారణకు త ప్పకుండా హాజరు కాగలనని కేజ్రీవాల్ కోర్టుకు తెలిపారు. ఈ విషయమై కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఈడీ తరపు న్యాయవాది సైతం అభ్యంతరం తెలపక పోవ దంతో ఆయన విన్నపాన్ని మన్నించిన కోర్టు దీనిపై తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది.

**సోమవారం నాటి విచారణకు**

**కేజ్రీవాల్ హాజరయ్యేనా?**

ఇదిలావుండగా ఈడీ తాఖీతుల మేరకు సోమవారం ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆ విభాగం అధికారుల ఎదుట హాజరు కావాల్సి వుంది. గడచిన రెండు నెలల వ్యవ ధిలో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌కు ఐదుసార్లు తాఖీదులు జారీ చేయగా ఆయన ఒక్కసారి కూడా విచారణకు హాజరు కాలేదు..

# స్కిల్ కౌన్సిల్ కోర్సులను అందించే కాలేజీల సంఖ్య పెంపు

## 100కి పెంచాలని ప్రభుత్వ ఆలోచన

## ప్రస్తుతం 30 డిగ్రీ కాలేజీల్లో కొనసాగుతున్న కోర్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సెక్టార్ స్కిల్ కౌన్సిల్ కోర్సులను అందించే కాలేజీల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో 30 డిగ్రీ కాలేజీల్లో ఈ కోర్సులను ఈ ఏడాది అందిస్తుం డగా.. వచ్చే ఏడాది నుంచి 100 కాలేజీల్లో కోర్సులను అందించాలనే యోచనలో సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. చదువుతూనే సంపాదించే వెసులుబాటు గల సెక్టార్ స్కిల్ కౌన్సిల్ కోర్సుల నిర్వహిణపై విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్, కళాశాల విద్య శాఖ, వర్సిటీల అధికారులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శనివారం సమీక్షించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కోర్సులపై సమీక్షించి, మరికొన్ని కాలేజీల్లో ఈ కోర్సులను ప్రవేశ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఏయేరంగాల్లో ఏ ఏ కోర్సులను ప్రవేశపెట్టవచ్చో గుర్తించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బీబీఏ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, రిటైల్ ఆపరేషన్స్, బీఎస్సీ ఫిజికల్ సైనన్స, గేమింగ్, బీబీఏ ఈ కామర్స్ ఆపరేషన్స్, బీబీఏ లాజిస్టిక్స్, బీబీజే ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీ వంటి కోర్సులున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో ప్రవేశ పెట్టిన కోర్సులకు స్పందన వచ్చింది. పలు కాలేజీలు 90 శాతానికిపైగా అడ్మిషన్లు నమోదు చేశాయి. ఈ కోర్సుల్లోచేరిన వారికి వారంలో మూడు రోజుల క్లాస్‌వర్క్.. మరో మూడురోజులు ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పిస్తారు. వచ్చే విద్యా సంవత్స రంలో జిల్లా కేంద్రంలోని విద్యార్థులు అధికంగా ఉన్న కాలేజీల్లో ఈ కోర్సులను ప్రవేశ పెట్టనున్నారు

## కెసిఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:** బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 71వ వడిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కెసిఆర్‌కు ప్రత్యేకంగా లేఖ పంపించారు. అసెంబ్లీ వేదికగా కూడా కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలను సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇరిగేషన్ శ్వేతపత్రంపై అధికార ప్రతిపక్షం నడుమ వాడివేడిగా వాదనలు జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాజీ సిఎం కెసిఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. '40 ఏళ్ల రాష్ట్ర,కేంద్ర రాజకీయాల్లో తన పాత్ర పోషించిన కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు జన్మదిన శుభాకాంక్షలు... తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతిపక్ష నాయకుడి పాత్రను సమర్థవంతంగా పోషించాలని, భగవంతుడు ఆయనకు పూర్తి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నా' అని పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీలో ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో ఘనంగా మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఏపీ మాజీ సిఎం,టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. 'కలకాలం ఆనందం, ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను' ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా శుభాకాంక్షలు తెలిపారు. పోరాట పటిమతో అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సాధకుడుగా ప్రగతి ప్రదాగా కారణజన్ముడైన తమ అభిమాన నేత తెలంగాణ కోసం చేసిన త్యాగాలను కృషిని స్మరించుకుంటూ పార్టీ నేతలు అభిమానులు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీ రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా పత్రాలు,దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 70 కేజీల కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు.

# క్రెడిట్‌కార్డు బిల్లు కట్టలేక దంపతుల ఆత్మహత్య

**కీసర, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. సిఐ వెంకటయ్య వివరాల ప్రకారం.. కీసరలో నివసించే రాగుల సురేష్‌కుమార్ (44), రాగుల భాగ్యరేఖ (41) భార్యభర్తలు. వీరికి ఇద్దరు శోషిక్‌కుమార్, భవన్ కుమార్ కొడుకులు ఉన్నారు. సురేష్‌కుమార్ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని తన అత్తగారింటికి వెళ్లారు. ఈ కుటుంబానికి కీసరలో ఇల్లు కొనుక్కోగా 8 లక్షలు అప్పు కావడంతోపాటు రెండు నెలల నుండి పనిలేకపోవడంతో ఇంట్లో ఉన్నారు. దీంతో తీవ్రఒత్తిడికి గురయ్యారు. అత్తను, ఇద్దరు కొడుకులను మలక్‌పేట్‌లోని ఓ ఫంక్షన్‌కి పంపించి భార్యభర్తలు ఇంట్లోనే ఉండి ఆత్మహత్యకు పాల్పడ్డారు. భాగ్యరేఖ పురుగుల మందు తాగగా సురేష్‌కుమార్ ఫ్యాన్‌కి ఉరి వేసుకున్నాడు. ఫంక్షన్ నుండి వచ్చిన కొడుకు శోషిక్‌కుమార్ తల్లిదండ్రులను ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారు అప్పటికే మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్ నిర్ధారించారు. ఈ కేసును కీసర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



భాగ్యరేఖ, సురేష్‌కుమార్ (ఫైల్)

# జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిపై అవిశ్వాసం

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు నోటీసు అందించిన సభ్యులు

## చైర్‌పర్సన్ పార్టీ మారడంతోనే ఈ చర్యకు దిగాం: జడ్పీటిసిల స్పష్టీకరణ

**వికారాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** హ్యాట్రిక్ జడ్పీ చైర్‌పర్సన్‌గా పేరొందిన పట్నం సునితారెడ్డి పై బీఆర్ఎస్ పార్టీ కి చెందిన జడ్పీటీసీ సభ్యులు అవిశ్వాసం ప్రకటిస్తూ శనివారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ కు అవిశ్వాసం నోటీసును అందజేశారు. శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మంది జడ్పీటీసీ సభ్యులు అవిశ్వాసానికి పూనుకొన్నట్లు తెలిసింది. ఈ అవిశ్వాసం వెనుక జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేల ప్రోత్భలం ఉందని కాంగ్రెస్ శ్రేణులు, చైర్‌పర్సన్ సునీతారెడ్డి అభిమానులు పేర్కొంటున్నారు. అవిశ్వాసం నెగ్గితే తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి తల్లి, వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి చైర్‌పర్సన్ కుర్చీ కైవసం చేసుకోనున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా పలువురు జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ, రెండు పర్యాయాలు జడ్పీ చైర్‌పర్సన్ గా బీఆర్ఎస్ పార్టీ పదవి కట్టబెడితే..అధికార దాహంతో పార్టీ కండువా మార్చడం ఎంతవరకు సమంజసమని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని భావించి భార్య, భర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడం వారి దిగజారుడుకు నిదర్శన మన్నారు. పార్టీ మారాలని భావిస్తే ముందుగా జడ్పీ చైర్‌పర్సన్ పదవికి సునితారెడ్డి, ఎమ్మెల్సీ పదవి కి మహేందర్‌రెడ్డి లు రాజీనామ చేయాలని సూచించారు. అలా కాకుండా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పదవులు మెడలో వేసుకుని కాంగ్రెస్ పార్టీలో ఎలా చేరుతారని సభ్యులు ప్రశ్నించారు. చైర్‌పర్సన్ ను గద్దె దింపేందుకే అవిశ్వాసం పెట్టడం జరిగిందని, తప్పకుండా చైర్మన్ కుర్చీ దింపుతామని ధీమా వ్యక్తం చేశారు.




జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు అవిశ్వాసం నోటీసును అందజేస్తున్న జడ్పీటిసిలు

# సోమవారం నుంచి ఇంటర్ విద్యార్థులకు హాల్‌టికెట్లు

## 1,521 కేంద్రాలు ఏర్పాటు.. పరీక్షలకు 9.80 లక్షల మంది హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు సోమవారం నుంచి హాల్ టికెట్స్‌ను జారీ చేయనున్నారు. ఈ నెల 28 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

మార్చి 19న ముగుస్తాయి. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రంలో 1521 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పరీక్షా కేంద్రాలను పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా 9,80,720 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 1 నుంచి 15 వరకు మూడు స్పెల్స్‌లో ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించగా.. 16న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పరీక్షకు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షను పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థులకు హాల్‌టికెట్లను అందుబాటులోకి తీసుకురావడానికి ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేసినట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లన్లను బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు తెలిసింది. కొందరు విద్యార్థులు వారి పరీక్ష కేంద్రాలను కూడా చూసుకున్నట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 1 నుంచి 15 వరకు నిర్వహించారు. ఇందుకోసం 2032 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు బైపీసీ విద్యార్థులు 1,04,089 మంది ఎంపీసీ విద్యార్థులు 2,17,714 మంది, జియాలజీ విద్యార్థులు 144 మంది, ఒకేషనల్‌లో మొదటి సంవత్సరం వారు 48,277 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 46, 542 ఉన్నారన్నారు.

# బిఆర్ఎస్ కుంగిపోతున్న నావ

## మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ కుంగిపోతున్న నావ అని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌తో బిజెపి ఎట్టి పరిస్థితుల్లోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌ను కాపాడుకునేందుకు పొత్తులంటూ వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో ఎట్టి పరిస్థితుల్లో బిజెపి, బిఆర్ఎస్ మధ్య పొత్తు ఉండదన్నారు. అనవసరంగా తమపై బురద చల్లుతున్నారన్నారు. తెలంగాణలో అన్ని స్థానాలలో పోటీ చేస్తున్నామని, 10 సీట్లు తప్పకుండా గెలుస్తామని స్పష్టం చేశారు.

# మేడారానికి ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మేడారం సమ్మక్క సారాలమ్మ మహాజాతర ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్యరైల్వే పేర్కోంది. ఈ నెల 21 నుంచి 24 వరకు మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నారు. సికింద్రాబాద్...వరంగల్ మధ్యరైలు ఐదురోజుల పాటు నిజామాబాద్ నుంచి వయా సికింద్రాబాద్, వరంగల్ మధ్య నాలుగు రోజు పాటు నడువనున్నాయి. అదేవిదంగా అదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి వరంగల్‌కు ఈ ప్రత్యేక రైళ్లను నడిపిసున్నారు.

**నిజామాబాద్-వరంగల్ స్పెషల్ ట్రైన్**

నిజామాబాద్....వరంగల్ (07019) ఎక్స్‌ప్రెస్ నిజామాబాద్‌లో ఉదయం 7.05 గంటలకు బయలు వరంగల్‌కు మధ్నాహ్నం 1.45 గంటలకు చేరుతుంది. అదేవిధంగా వరంగల్....నిజామాబాద్ (07020) ఎక్స్‌ప్రెస్ వరంగల్లో మధ్యాహ్నం మూడు గంటలు బయలుదేరి రాత్రి 10.30 గంటలకు నిజామాబాద్‌కు చేరుతుంది. వరంగల్....నిజామాబాద్ మధ్య ఈ రైళ్ల సర్వీసులకు కాజీపేట్ జంక్షన్, పెండ్యాల్, ఘన్‌పూర్, రఘునాథపల్లి, బొల్లారం,మేడ్చల్, మనోహరాబాద్, వదిరాం, మిర్జాపల్లి, అక్కన్నపేట్, కామారెడ్డి, రైల్వే స్టేషన్ల హోల్డింగ్ సౌకర్యం కల్పించారు.

**సిర్పూర్ కాగజ్‌నగర్-వరంగల్ స్పెషల్ ట్రైన్**

సిర్పూర్ కాగజ్‌నగర్...వరంగల్ ప్రత్యేక రైల్లే సిర్పూరల్ కాగజ్‌నగర్‌లో ఉదయం 5.30 గంటలకు బయలు దేరి 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది.అదేవిదంగా వరంగల్ టూ సిర్పూర్ కాగజన్‌నగర్ రైలు సాయంత్రం 4గంటలకు వరంగల్ నుంచి బయలు దేరి రాత్రి 12 గంటలకు కాగజ్ నగర్‌కు చేరుకుంటుంది. సిర్పూర్ కాగజ్‌నగర్...వరంగల్ మధ్య కాజీపేట్ టౌన్, హసన్‌పర్తి, ఉప్పల్ జమ్మికుంట, బిజిగిరి షరీఫ్, కొత్తపల్లి, ఒదేల, కొలనూరు. కొత్తపల్లి, పెద్దపల్లి, రాఘవాపురం, రామగుండం, పెద్దంపేట్, మంచిర్యాల, రవీంద్రఖని, మందమర్రి, బెల్లం పల్లి, రేచిని రోడ్డు, రేపల్లె వాడ, ఆసిఫాబాద్, రాళ్లపేట్‌లలో హోల్డింగ్ సౌకర్యం కల్పించారు.

# మేడారం జాతరపై పోలీసుల నజర్.. నక్సల్స్ కదలికలపై నిఘా

## గత ఘటనలను దృష్టిలో ఉంచుకుని భారీగా పోలీసు పహారా

## అజ్ఞాత నక్సల్స్ వచ్చే వీలుందనే సమాచారంతో కీలక ప్రాంతాల్లో సోదాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మేడారం జాతరపై పోలీసు శాఖ దృష్టి సారించింది. ఈ జాతరకు వచ్చే ప్రజలతో మావోయిస్టులు కలిసిపోయి తమ కార్యకలా పాలను నిర్వహించి, ఆ తరువాత అదనుచూసి పోలీసులపై దాడులకు దిగే వీలుందన్న సమాచారంతో నక్సల్స్ కదలికలపై పోలీసులు నిఘా పెంచారు. గతంలో మేడారం జాతరలో నక్సలైట్లు రహస్యంగా పాల్గొని అనంతరం పోలీసులపై దాడులు చేసిన ఉదంతాలు వుండడంతో ఈసారి అలాంటి ఘటనలు జరగకుండా వుండేందుకు పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మరోవైపే ఈ జాతరకు అజ్ఞాత నక్సలైట్ నాయకులు వచ్చే వీలుందనే సమాచారంతో కీలక ప్రాంతాలలో సోదాలు చేయ సాగారు. తెలంగాణతోపాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాల ప్రజలు లక్షల సంఖ్యలో తరలివచ్చే మేడారం జాతర అధికారికంగా మొదలయ్యేందుకు ఇంకా రెండు రోజుల గడువు వున్నప్పటికీ ఇప్పటికే లక్షలాది మంది తరలి రావడం మొదలయ్యింది. వాస్తవానికి ఈ జాతరకు పది రోజుల నుంచే ప్రజలు తరలివస్తూ వనదేవతలైన సమక్క, సారాలమ్మలను దర్శించు కుంటూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ముందుగానే భారీగా ఏర్పాట్లు చేసి పెద్ద ఎత్తున మౌలిక వసతులను కల్పించి, ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సులను రంగంలో దించింది. మేడారం జాతరకు ఓవైపు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేయగా ఇదే సమయంలో నక్సలైట్లు ఈ జాతరను తమకు అనుకూలంగా మలచుకుని పోలీసులపై పైచేయి సాధించేందుకు వ్యూహాలు పన్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ జాతర జరిగే ప్రాంతం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సమీపంలో వుండడం, ఆ రాష్ట్రంలో నక్సలైట్లు బలంగా వుండడం, అక్కడ తరచూ పోలీసు బలగాలను మావోయిస్టులు టార్గెట్ చేస్తుండడం నేటికీ కొనసాగుతూనే వుంది. మరోవైపు ఈ జాతరకు కొందరు అజ్ఞాత నక్స లైట్ నాయకులు తరలివచ్చే వీలుందనే సమాచారంతో తనిఖీలను పెంచారు. మేడారం జాతర అధికారికంగా ఈ నెల 24న ముగుస్తున్నా ఆ తరువాత వారం పది రోజుల వరకు ఈ ప్రాంతంలో తనిఖీలు కొనసాగించాలని క్షేత్రస్థాయి పోలీసులను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇదిలావుండగా మేడారం జాతరను దృష్టిలో వుంచుకుని గ్రేహౌండ్స్ బల గాలను కూడా రంగంలో దించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఒకప్పుడు నక్స లైట్లకు పెట్టని కోట. ప్రస్తుతం పోలీసులు పైచేయి సాధించినా పొరుగునే వున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఇప్పటికీ మావోయిస్టులదే పైచేయిగా వుండడం గమనార్హం.

# తక్కువ మార్కులు వచ్చాయని విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** గ్రూప్-4 పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని బాధతో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. శనివారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-4 పరీక్షల ఫలితాలు ఇటీవల విడుదల చేసింది.

ఈ ఫలితాలలో మహబూబ్‌నగర్ జిల్లా ముప్పారం గ్రామానికి చెందిన గదరిబోయిన శిరీష(24) జవహర్‌నగర్‌లోని ఎస్సార్ హాస్టల్‌లో నివాసముంటూ గ్రూప్-4 పరీక్షలకు సిద్ధమైంది. కాగా ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 పరీక్షల ఫలితాలలో మార్కులు తక్కువ వచ్చాయని మనస్తాపానికి గురైంది. అప్పటి నుంచి శిరీష తీవ్ర ఆవేదనతో ఉంటూ వస్తోంది. శుక్రవారం రాత్రి తాను ఉంటున్న హాస్టల్‌లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి సోదరుడు అనీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి పేకమేడలా కుంగిపోయి తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసే ఐరావతంగామారింది. ఇక మల్లన్న సాగర్ కఠంపై భూకంప జలఖడ్గం వేలాడుతోందని ఎన్‌జిఆర్ఐ అధ్యయనాన్ని కాగ్ వెల్లడించింది. కొమరవెల్లి మల్లన్నసాగర్ 50టిఎంసిల నీటి నిల్వసామర్థ్యంతో నిర్మించినఅతి పెద్ద రిజర్వాయరు. రూ.6126.80కోట్లతో మల్లన్నసాగర్ నిర్మించారు. ఇంతపెద్ద భారీ నీటిసామర్థ్యం కలిగిన జలాశయం ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం కనీసం అక్కడ భూమిభౌతికస్థితి గురించి అధ్యయనం చేయకుండా దున్నపోతు ఈనిందంటే దొడ్లోకట్టేయ్ అనే చందంగా వ్యవ హరించింది. రిజర్వాయర్ నిర్మించిన ప్రదేశంలో డీప్‌సీటెడ్ వెర్టికలల్ ఫాల్ట్‌ఉందని నేషనల్ జియోఫిజికల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జిఆర్ఐ) ప్రాథమిక అధ్యయనంలో వెల్లడించింది. మల్లన్నసాగర్ జలాశయం 17,600ఎకరాలలో రూ. 7400 కోట్లతో నిర్మించారు. 10.5కిలోమీటర్ల పొడవైన గుట్టలను ఇరువైపుల కలుపుతూ22.6కి.మినిడివితోకట్టతో ఈజలాశయం నిర్మించారు. కట్టనిర్మాణం ప్లస్ 557 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పది టిఎంసిలకు ఒక అంతస్తు చొప్పున ఐదు అంచెలుగాదీనిని నిర్మించారు. బండ్‌లెవల్ 562 మి. ఉంది. జలాశయం పరివాహక ప్రాంతం 75చ. కిలోమీటర్లు వుంటుంది. ఈ జలాశయంలో ఎనిమిది గ్రామాలు ముంపునకుగురైనాయి. జలాశయం ప్రోటోకాల్ పరీక్షలు నిర్మాణనాణ్యత, ఇనుపపిల్లర్లు, మెటల్‌ప్లిల్లరునరాతికట్టడాలు మొదలైన అంశాలను ఐఐటి హైదరాబాద్, ఓయు ప్రొఫెసర్ల ఎక్స్‌పర్ట్‌కమిటీ విశ్రాంత ఇంజనీర్ అధికారులతో అధ్యయనం చేసి ధృవీకరించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతంలో భూకంపం ప్రమాదం పొంచిఉంది. దినదినగండం నూరేళ్ల ఆయుష్షులా మల్లన్నసాగర్ పరివాహక ప్రాంతం మారిందని అభద్రత ఏర్పడుతోన్నది. మల్లన్నసాగర్‌రిజర్వాయర్‌లో రూ.44.22కోట్లతో ఫీడర్ చానల్ తవ్వేపని చేపట్టారు. 2021లో నీరుసాగర్‌లో నిండడంతో ఫీడర్‌చానల్ మునిగింది. రూ. 63.05 కోట్లు నీటిపాలైనాయి. సుందిళ్ల డిజైన్లలో లోపాలు తెలంగాణసమాజానికిశాపాలుగా మారాయి.

# రాజకీయ ఆటల్లో 'మేడిగడ్డ మేడిపండు'

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

"ఎండమావి నీళ్లు తాగి గుండె మంటలార్చుకోకు ఆశపెంచుకోకు నేస్తం అది నిరాశ స్వాగత హస్తం" వేటూరి అన్నట్లు నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించిన స్వరాష్ట్రంలోనే అరవై ఏళ్ల వలస పాలనకంటే పదేళ్ల తెలంగాణీయుల పాలనలో ఎక్కుగా తెలంగాణ దగాపడ్డది. తెలంగాణ ప్రజలు భారత రాష్ట్ర సమితి పాలకుల దొరతనం సహించక చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారు. 73రోజుల కాంగ్రెస్ పాలకులు ప్రజాభవన్ కంచెలు బద్దలుకొట్టారు, లాల్‌బహదూర్ స్టేడియంలోనే బహిరంగానే నియామకపత్రాలు పంపిణీచేస్తూ జనరంజక పాలన అందించే ప్రయత్నం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలకులనుదోషులుగా ప్రజలముందు నిలబెట్టాలనే తాపత్రయంతో కాంగ్రెస్‌ప్రభుత్వం కాళేశ్వరం మేడిగడ్డ వైఫల్యంను గల్లీనుంచి అసెంబ్లీవరకు ఎత్తిచూపుతూ కవ్వించడం మొదలు పెట్టింది. దీనికి ప్రతిగా కృష్ణాయాజమాన్యం బోర్డుకు కృష్ణానదిపై ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని బిఆర్ఎస్ ఎదురుదాడితో ప్రజాక్షేత్రంలోకి వచ్చింది. అసెంబ్లీ నుంచి మేడిగడ్డకు ప్రభుత్వం ఉభయసభ సభ్యులను తీసుకెళ్ళి అక్కడి లోపాలను కళ్లకు కట్టినట్లు నిపుణులతో విజిలెన్స్ అధికారులతో వివరించింది. సిబిఐకి మేడిగడ్డ కుంగుబాటు విచారణ అధికారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పర్యటనకు బిజెపి దూరంగా ఉంది. మరోవైపు గోదావరి ఒడ్డున అధికారపార్టీ హడావిడి చేస్తుంటే కృష్ణానది ఒడ్డున బిఆర్ఎస్ అదే రోజు నల్లగొండలో బహిరంగసభ నిర్వహించి కెఆర్ఎంబికి కృష్ణానదిని అప్పగించేందుకు చేతగాని ప్రభుత్వం ఒప్పకొందని బిఆర్ఎస్ నాయకుడు కెసిఆర్ ఆరోపణలతో మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేయడం చేతకాకపోతే నాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వండి నేనూ నెలరోజుల్లో బాగుచేస్తా అంటూ హరీష్‌రావ్ ముఖ్యమంత్రి సీటుపై మూడోగొంతు విప్పారు. లేదు లేదు నేనేపదేళ్లు సిఎం అంటూ రేవంత్‌రెడ్డి ఖరాఖండిగా తెల్చి చెప్పారు. నేనేపదేళ్ల సిఎం అంటూ రేవంత్, నాకోసారి ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చేయ్ అంటూ హరీష్‌రావు గొంతు విప్పడంతో ఇరుపార్టీల్లో ముఖ్యమంత్రి పదవిపైకన్నేసిన నాయక గణంకు మింగుడుపడటంలేదు. నియామకాలు, నీళ్ల సెంటిమెంట్ వాడుకొని రాజకీయాలు చేయాలనే యావతోనే ఈ రెండుప్రధాన పార్టీలు ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారు. కానీ మేడిగడ్డ వైఫల్యాలను సరిచేయాలని చిత్తశుద్ధిచూపడం లేదు. ఖచ్చితంగా121 రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణను స్పృశించనున్నాయి. మరోవైపు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే పాలనలో చైతన్యంనశిస్తుంది. మేడిగడ్డ మరమ్మతు చేయడానికి పాలకులు చొరవ చూపడంలేదు. కాళేశ్వరంపై ఆధారపడిన ప్రాంత ప్రజలకు ఇది పెనుశాపంగా మారనున్నది.



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమనేత కెసిఆర్ ఉద్యమం సమయంలో రామగుండం నుంచి మంచిర్యాలకు వెళ్తూ గోదావరినది బ్రిడ్జిదాటుతూ నీళ్లకోసం వెతికివెతికి ఎక్కడో వున్న నీటి గుంటలో రూపాయి నాణం వేసేవాడినని తన గత అనుభవం ఎప్పుడు చెపుతూ ఉంటారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక అందులో రూ.1,47,427.41 కోట్లు కుమ్మరించి గోదావరి మాతకు తన భక్తిశ్రద్ధలు ప్రదర్శించాలనుకొన్నాడో ఏమో సంవత్సరానికి 160 టిఎంసి నీటిని గ్రావిటీ ద్వారా 16లక్షల ఎకరాలకు నీళ్లు అందించే తుమ్మడిహట్టి ప్రాజెక్టు పాతరవేశాడు. పేకమేడల కూలిపోయే మేడిగడ్డను కట్టి కాళేశ్వరమనే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తెలంగాణ ప్రజల గుండెలపై భారంగా మోపారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నుంచి నాలుగు సంవత్సరాలు మొత్తంగా 168 టిఎంసిలు ఎత్తి పోసి మహాఅద్భుతం కట్టానని గొప్పలకు పోయి తెలంగాణ ప్రజలను అప్పులలో ముంచారు. వచ్చే 12ఏళ్లలో నిర్వహణ వ్యయంతో కలిపి రూ.2.66లక్షల కోట్ల రుణభారం తెలంగాణ ప్రజల భరించాల్సి వుంటుంది. రాష్ట్ర ఆర్థికరంగానికికాళేశ్వరం తెల్లఏనుగువలే పెనుభారంగా మారే అవకాశం వుంది. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదిక కూడా స్పష్టంచేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై పెట్టిన ప్రతిరూపాయి పెట్టుబడికి 0.52పైసలవంతు లాభంకూడా లేదని ఇది నిరర్థక ఖర్చుగా కాగ్ తేల్చింది. ఎకరం ఆయకట్టుకు సంవత్సరం నీటిని సరఫరా చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్ రూ.46,364 ఖర్చుచేయాల్సి వుంటుందని కాగ్ కడిగేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం అన్ని పంపులు నడపాలంటే విద్యుత్‌అందించడం ప్రభుత్వంకు సవాల్‌గానే మారే అవకాశం వుండేది. తెలంగాణలో రోజువారి విద్యుత్ వినియోగం 196.06 మిలియన్ యూనిట్లు కాగా అన్ని పంపులు నడిస్తే 203.02 మిలియన్ యూనిట్లు కరెంటు కాలుతుంది. కాళేశ్వరం లక్ష్మీబ్యారేజి క్యాన్సర్ సోకిన రోగివలే నానాటికి శిథిలమై కృషించిపోతున్నది. ఎల్ అండ్‌టి సంస్థ నుంచిసబ్ కాంట్రాక్టు పొందిన సంస్థలుచేసిన నిర్వాకంతో మేడిగడ్డ బ్యారేజికే కాదు యావత్ తెలంగాణ జనం గుండెలకే పగుళ్లు వచ్చాయి. మేడిగడ్డ వద్ద అక్టోబర్ 21న ఏడవబ్లాక్ పియర్ నెంబర్19 వద్ద వచ్చిన పగుళ్లతో ప్రేలుడు శబ్ధంతో లక్ష్మీబ్యారేజి కుంగిపోయింది. నీటిపారుదలశాఖ అధికారులు అప్రమత్తమై అందులో నిల్వఉంచిన నీటిని కింద వదలి బ్యారేజిని ఖాళీ చేసినా ఏడవ బ్లాక్ నుంచి క్రమంగా పగుళ్ల పక్కనున్న ఆరు ఎనిమిది బ్లాక్లకు విస్తరిస్తున్నాయి. 22పియర్ నిట్టనిలువుగా చీలిపోయి అందులోంచి స్టీల్‌రాడ్ బయటకు వేలాడుతున్నాయి. మేడిగడ్డ బ్యారేజి వద్ద ఎటుచూసినా నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. ఏదో ఒక పెద్ద భూకంపం సంభవించి సిస్మోగ్రాఫ్ తరంగాలు అతి తీవ్రంగా వ్యాప్తి చెంది రిక్టర్‌స్కేల్‌పై ఎనిమిదికి మించడంతో ఈ విధ్వసం సృష్టించబడిందా?లేక ఏదైనా శత్రు దేశం చిన్న జలాంతార్గమితో బద్దలు కొట్టడంవల్ల ఈ రీతిలో విధ్వంసం జరిగిందా అనే భావన అక్కడ చెల్లాచెదురుగా పడి వున్న సిమెంట్ దిమ్మెలు చూస్తే అనిపించక మానదు. రాజకీయ దురుద్దేశ్యంతో తుమ్మడిహట్టి నుంచి ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు స్థలమార్పిడి చేసి రికార్డులను సృష్టించడానికి గత పాలకులు పాకులాడినారు కానీ ముందు ముందు జరగబోయే అనర్థం గుర్తించలేదు. మేడిగడ్డ వద్ద ఇప్పటికి 6బ్లాక్ సెకాంట్‌పైల్ పియర్స్ చీల్చుకొంటు నీళ్ల ఉబికి వస్తున్నాయి. గోదావరి నీటి ప్రవాహనం నిలిపిపెట్టేందుకు సెకాంట్‌పైల్ విధానంలో మేడిగడ్డ ప్రాజెక్టును నిర్మించారు. సెకాంట్‌పైల్ వాడిన స్టీల్‌బార్‌లు, బీమ్‌లు మేడిగడ్డ బ్యారేజిలోని పియర్స్ యాంకర్ల అదనపు పార్శ్వలకు మద్దతు అందించడంలో పూర్తిగా విఫలమైనాయి. దీనితో ఏదైతే గోదావరి నీటి ప్రవాహాన్ని నియంత్రించాల్సి న నిర్మాణాలున్నాయో వాటి నుంచి నీరు ఉబికివస్తున్నది. మేడిగడ్డ రిజర్వాయర్‌లో నీటినిల్వలేని ప్రస్తుత పరిస్థితిలోనే నీరు పియర్స్ నుంచి ఉబికి వస్తుంటే అందులో0.5 టిఎంసి నీటిని నిలిపి వుంచితే ఈపాటికి మేడిగడ్డ పేకమేడలా కూలిపోయి వుండేదేమో. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి అధికారులు కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ అధికారులను అప్రమత్తంచేసి మొత్తం నీటిని ఖాళీ చేయించడంవల్ల డ్యామ్ స్ట్రక్చర్ దెబ్బతినకుండా ఇప్పటికి నిలబడింది. ఇప్పటివరకు మేజర్ క్రాక్ 20పియర్‌లో మాత్రమే ఉందని విజిలెన్స్ అధికారులు గుర్తించినారు. అయితే అక్కడ క్షేత్రస్థాయిలో చూస్తే 22పియర్ నిట్టనిలువగా బీటవారి పగుళ్లతో రెండుగా చీలిపోయింది. 11 పియర్ నుంచి 22 పియర్ వరకు స్టీల్‌రాడ్ తేలి నెర్రెలు వారి ఏడో బ్లాక్‌పూర్తిగా శిథిలమైంది. ఎల్‌అండ్ టిసంస్థ ఏడు, ఆరు, ఎనిమిది బ్లాక్‌లు సబ్ కాంట్రాక్టర్ నిర్మించారని విజిలెన్స్‌ప్రాథమిక నివేదిక పేర్కొంది. కాళేశ్వరం ఎత్తి పోతల పథకంలో డిజైన్‌లో లోపాలు వల్ల2019లో వరదనీరు రాగానే గేట్లుఎత్తి దిగువకు వదిలి వేయగానే అన్ని బ్యారేజిలలోని ఆర్‌సిసి వియరింగ్ కోట్, సిసి కర్టెన్ వాల్స్, బ్యారేజిలో ఉన్న దిగువన ఉన్న సిసి బ్లాకులు కొట్టుకు పోవడం వల్ల రూ.180.39 కోట్లు నష్టం వాటిల్లింది. లాంచింగ్ ఆప్రాన్ సిసిబ్లాక్‌లు డిజైన్‌లో లోపం వల్ల నీటి ప్రవాహ వేగానికి తట్టుకోలేక దెబ్బతిన్నాయి. డిజైన్ ప్రకారం పనులు చేశామని దీనికి తాము కారణం కాదని తరువాత పనులకు రూ.476.03 కోట్లతో పనులుప్రతిపాదించారు. మేడిగడ్డ నదిగర్భంలో ఉన్నది కనుక అది పేక మేడలా కులినా నీరు నది నుంచి సముద్రంలోకి వెళ్ళి కలుస్తుంది. అదే జనవాసాల్లో ఉన్న మల్లన్నసాగర్ నిర్మాణాలలో నాణ్యత లోపిస్తే.? ●

# 'దండు' యాత్ర..

**ఎ.వి.వి ప్రసాద్**

పంజాబ్, ఢిల్లీ

రైతు దండు మళ్లీ కదిలింది. పంజాబ్, హర్యానా సరిహద్దులతోపాటు ఢిల్లీలోని పలు ప్రాంతాలు కూడా రైతు ఆందోళనలు, పోలీసులు తీసుకొన్న అణచివేత చర్యలతో అట్టుడికాయి. రెండు సంవత్సరాల క్రితం ఎటువంటి ఉద్రిక్తత ఏర్పడిందో, అంతకు మించిన సంక్షోభ వాతావరణం మళ్లీ తొంగిచూసింది. గత మంగళవారం రైతుల 'ఛలో ఢిల్లీ' ఆందోళన మొదలైనప్పటి నుంచి కేంద్రంలోని పాలకులకు, ఢిల్లీ పాలకులకు కంటిపైకి కునుకు రాకుండాపోయింది. మంగళ, బుధ, గురువారాలు మూడు రోజులు రోడ్‌రోకోలు, రైల్ రోకోలు, శుక్రవారం (16,ఫిబ్రవరి) గ్రామీణ భారత్ బంద్‌తో ప్రజాజీవనం కూడా చాలావరకు స్తంభించింది. సరిహద్దులోని శంభు, ఖనౌరీల వద్ద వేలమంది రైతులు ఒకవంక, పోలీసులు మరోవంక మొహరించడంతో దేశ సరిహద్దుల్లోని యుద్ధ వాతావరణం కనిపించింది. ఎక్కడికక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లు, సాయుధ పోలీసులు, వారిని లెక్క చేయకుండా ముందుకు సాగడానికి ప్రయత్నించిన రైతు దండుతో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులేర్పడ్డాయి. దేశంలోని అందరి దృష్టి కూడా ఈ ఆందోళన పైనే కేంద్రీకృతమయింది. గురువారం కేంద్ర ప్రభుత్వం కొందరు మంత్రులను చండీగఢ్‌కు పంపించి రైతు నేతలతో చర్చలు జరిపే ప్రయత్నం చేసింది కానీ, రైతు సంఘాలు తమ డిమాండ్లపైనే పట్టుపట్టడంతో మళ్లీ అదే ప్రతిష్టంభన ఏర్పడింది. మంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద్‌రాయ్, పంజాబ్ సిఎం భగవంత్‌మాన్, రైతు సంఘాల నేతలు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్, శర్వాన్‌సింగ్, పంధేర్‌లతో సుదీర్ఘంగానే చర్చించారు కానీ, అవి కొలిక్కి రాలేదు. భారతీయ కిసాన్ యూనియన్, మరికొన్ని సంఘాలు కలిసి జరిపిన రైల్‌రోకో ఆందోళన చాలా అలజడి సృష్టించింది. ఆ సమయంలోనే చర్చలు కూడా సాగాయి. విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్న సమయంలో ఈ రకమైన అవాంఛనీయ పరిస్థితులేర్పడడం అందరిలోను మరింత ఆందోళనను పెంచింది. ఈ దశలో రాజకీయ పార్టీల జోక్యం మరింత పెరగడంతో రైతుల ఆందోళన మరింత ఉద్రిక్త పరిస్థితులను సృష్టించగలదనే అనిపించింది. హర్యానాలోని ఏడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు, బల్క్ ఎంఎంఎస్ పోస్టులపై కూడా నిషేధం విధించారు. పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా ఇంటర్నెట్ సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. 17రైతు సంఘాలకు చెందిన కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొనడంతో ఈ దఫా ఆందోళన మరింత అలజడిని సృష్టించిందనే చెప్పాలి. ఒకవంక లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండగా, ఈ ఆందోళన ఇప్పుడు మళ్లీ ఎందుకు మొదలైంది, దీనికి కారణం ఎవరు అనేది పరిశీలించవలసి ఉంది. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలనీ, దానికి చట్టబద్ధత కల్పించాలన్నది రైతుల ప్రధానమైన డిమాండ్. ఈ డిమాండ్‌తో పంజాబ్, హర్యానా రైతు లేగాక ఇతర రాష్ట్రాల రైతులు కూడా గతంలో పలుమార్లు ఆందోళనలు జరిపారు. అప్పట్లో కేంద్రం ఇచ్చిన హామీలతో వారు వెనక్కి తగ్గే వారు. కానీ ఈ ప్రధాన డిమాండ్ మాత్రం నెరవేరకపోవడంతో వారు మళ్లీ ఆందోళనలకు దిగారు. దీనికి మరో నేపథ్యం కూడా ఉంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన 'న్యాయ్ జోడో యాత్ర'లో భాగంగా గతవారం చత్తీస్‌గఢ్ లోని అంబికా పూర్‌లో పర్యటిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించే కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను చట్టబద్ధం చేస్తాం' అంటూ ప్రకటించడంతో తేనెతుట్టె మరోసారి కదిలింది. స్వామినాథన్ కమిషన్ సూత్రం ప్రకారం తమ విధానం ఉంటుందని రాహుల్, ఖర్గేలు ఇద్దరూ ప్రకటిం చిన కొద్ది గంటలలోనే కొన్ని రైతు సంఘాలు తమ ఆందోళన కార్యాచరణను ప్రకటించాయి. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ చేసినా ప్రకటనకు దేశవ్యాప్తంగా పెద్ద స్పందన ఏదీరాక పోయినా, పంజాబ్, హర్యానా రైతులను మాత్రం ఎక్కువగా కదిలించింది. నిజానికి దక్షిణాది రాష్ట్రాలు, కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో కూడా రైతు సంక్షేమం కోసం చాలారకాల పథకాలే అమలు జరుగుతున్నాయి. దాదాపు 90శాతం రైతులకు వాటి వల్ల తగినంత లబ్ధి చేకూరుతోంది కూడా. రైతు భరోసా కోసం ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల లో వేలకోట్లు ఖర్చు చేస్తున్నారు. పంట సాయం అందిస్తున్నారు. కేంద్రం కూడా ఎన్నో విధాలుగా రైతులను ఆదుకొంటోంది. గతంలో కంటె రైతు సంక్షేమానికి ఎన్నో చర్యలు దోహదపడుతున్నాయి. అయితే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కేంద్రం కల్పించవలసి ఉండడంతో రైతులు తరచుగా ఢిల్లీపై దండెత్తుతున్నారు. ఆ డిమాండ్‌కు చట్టబద్ధత కల్పిస్తే ఖజానా ఖాళీ అవుతుందని కేంద్రం భావిస్తోంది. రైతు రుణాల మాఫీ, సమగ్ర పంటల బీమా, ఉచిత విద్యుత్ సరఫరా, పనిముట్లు, ఎరువుల సబ్సిడీ, ఇంకా ఎన్నో రకాల రాయితీలు ప్రస్తుతం రైతులకు లభిస్తున్నాయి. కానీ కనీస మద్దతు ధర విషయంలోనే తగిన న్యాయం జరగకపోవడంతో అది మళ్లీ మళ్లీ రైతు ఆందోళనలకు కారణమవు తోంది. ఈ ఆయుధాన్ని కాంగ్రెస్ తనకు అను కూలంగా వాడుకోవాలని ప్రయత్నించడంతో రైతు ఆందోళనలు రాజకీయం రంగును కూడా పులుముకొంటున్నాయి. రాష్ట్రాల జాబితాలో ఉన్న వ్యవసాయాన్ని కేంద్రం ఉమ్మడి జాబితాలో చేర్చితే కొంతవరకు మెరుగైన ఫలితాలు కనిపించవచ్చు. ఏదిఏమైనా రైతుల డిమాండ్‌ను కేంద్రం సానుభూతితో పరిశీలించి సానుకూల పరిష్కారాన్ని కనుగొనవలసి ఉంది. ఎన్నికలు వస్తున్నవేళ ఈ ఆందోళనలు ముదిరితే అవి ప్రతికూల ఫలితాలనిస్తాయనడంలో సందేహం లేదు. అందువల్ల ఈ సమస్యను పరిష్కరించ డానికి కేంద్రం అధిక ప్రాధాన్యత నివ్వవలసి ఉంది. ●



రైతుల ఆందోళన

# అస్తమించిన రష్యా విపక్ష వాణి

**గన్ని మోహన్**

రష్యా

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ఎదురేలేదని భావిస్తున్న తరుణంలో తనను నిలువునావణికించిన ప్రతి పక్ష నేత దూకుడుకు పుతిన్‌సైతం నిలువెల్లా కంపించిపోయాడంటేఅతని సత్తా పటుత్వం మాటల్లో చెప్పలేనిది. అలాంటి వ్యక్తి బయటతిరిగితే ఎప్పటికైనాతనకు పదవీ గండం, రాజకీయ భవిష్యత్తుకు ముప్పు ఉంటుందనే భావించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అప్పటినుంచి ఏదో ఒకరకంగా ప్రతిపక్షం గొంతు నొక్కివేసేందుకే ప్రయత్నిస్తున్నాడు. ఓవక్క హక్కులసంఘాలు, మానవహక్కుల పరిరక్షణ సంస్థలు, అభ్యుదయవాదులు ఈ ప్రతిపక్ష నేతను జైలులోపెట్టడంపై భారీఎత్తున ధ్వజమెత్తినప్పటికీ పుతిన్ అణువంతు కూడా చలించలేదు. ప్రధాన ప్రతిపక్ష నేతగా రష్యాలోనేకాకుండా దేశవిదేశాల్లో పేరుప్రఖ్యాతులు సంపాదించిన అలెక్సీ నవాల్నీపై నమోదుచేసిన లెక్కలేనన్ని కేసులు, సుదీర్ఘకాలం జైలుజీవితం వల్ల చివరకు ప్రతిపక్షనేత అత్యంతకఠినమైన జైలులోనే కన్నుమూసారు. రష్యాచరిత్రలో ప్రతిపక్షానికిఇదొకచీకటి అధ్యాయమే అనిచెప్పాలి. ఇప్పటికే మరో రెండు పర్యాయాలు తానే అధ్యక్షుడుగా కొనసాగేందుకు వీలుగా పుతిన్ రష్యా రాజ్యాంగాన్ని కూడా సవరించుకుని తిరుగులేని నేతగా కొనసాగుతున్నారు. అడ్డువచ్చినవారిని తొలగించుకోవడం లేదా వదిలించుకోవడం అనేది పుతిన్‌కు వెన్నతోపెట్టిన విద్య. ఇటీవలే పుతిన్‌కు అత్యంత విధేయుడుగా కొనసాగినప్రైవేటు సైన్యం వాగ్నార్ అధిపతి యెవగిని మరణంకూడా ఇదే కోవలోకి వస్తుందని ఇప్పటికీ చెపుతుంటారు. మరోపక్క ఎన్నికలుసమీపిస్తున్న తరుణంలో అసలు అధికారపక్షానికి ఎదురుపడి పోటీచేసేందుకు సైతం వీలులేకుండా రష్యాలో విపక్షాన్ని కనిపించకుండా దూరంచేసారని చెపుతారు. అధికారపక్షం దమననీతినితన టెలిగ్రామ్‌ఛానల్‌లో ఎండగట్టి ప్రజలను చైతన్యపరచడంతో ఇప్పుడు నవాల్నిపై పుతిన్ ఫోకస్ పెంచారని చెపుతారు. ఒక లాయర్‌గాను, ఒక పత్రిక సంపాదకునిగాను, టెలిగ్రాంఛానల్ అధినేతగాను పుతిన్ ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడమే కాకుండా పాలనాపరమైన లోపాలను ఎండగడుతూ వచ్చాడు. అతని ఛానల్, ప్రసంగాలకు ప్రభావితులైన జనం రోడ్లపైకి రావడం, నిరసన ప్రదర్శనలు సైతం భారీ ఎత్తున చేపట్టడంతో పుతిన్‌కు సుతరాము రుచించలేదు. ప్రతిపక్ష వాణిని నొక్కివేసేందుకు అనువైన చట్టాలను కూడా రూపొందించి ప్రజలపైకి ప్రతిపక్షాలపైకి వదిలాడు. ఇలా ఎన్నినల్లచట్టాలను విపక్షం పైకి తెచ్చినా నవాల్ని మాత్రం అదరలేదు. బెదరలేదు. 1976 జూన్‌నాల్గవ తేదీ మాస్కోకుపశ్చిమంలోని బుటిన్ గ్రామంలో జన్మించిన నావల్నీ తదనంతరం ఓబ్నిన్స్‌క్‌లో పెరిగారు. 1998లో మాస్కోలోని ఫ్రెండ్‌షిప్ ఆఫ్ పీపుల్స్ వర్సిటీనుంచి న్యాయ శాస్త్రంలో పట్టభద్రుడయ్యారు. ఆయన భార్య పేరు యూలియా, ఇద్దరు పిల్లలుకూడా ఉన్నారు. రష్యాప్రతిపక్షంలో అత్యంత ప్రముఖునిగా ఎదిగి పుతిన్‌కు పక్కలో బల్లెంగా మారారు. రానురాను నావల్నిని అంతమొందించే కుట్రలు సైతం జరిగాయని చెపుతారు. అందుకు తగినట్లుగానే 2020 ఆగస్టులో అలెక్సీపై విషప్రయోగంజరిగింది. రష్యా ప్రమాదకర విషరసాయనం నోవిచోక్ అనే విష రసాయనాన్ని ఆయనపైప్రయోగించడంతోస్పృహ కోల్పోయారు. ఈ వ్యవస్థ ప్రయోగంతో నాడీమండలంపై ప్రభావితమై మెల్లగా మరణానికి దారితీస్తుంది. సైబీరియానుంచి మాస్కోకు తిరిగివస్తుండగా ఈ ప్రయోగం జరిగితే వెంటనే జర్మనీకి తరలించారు. 2021లోనే జర్మనీనుంచి తిరిగి వచ్చి మాస్కోఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే నావల్నిని అరెస్టుచేసి కేసులు నమోదుచేసారు. విచారణల పేరిట ఆయన్ను ఏళ్లతరబడి జైలులోనే కొనసాగించారు. చివరకు ఆయనపై 19 ఏళ్ల జైలుశిక్ష వేసారు. అలాగే74వ సంవత్సరం వరకూ జైలు జీవితంనుంచి విముక్తిలేని విధంగా ఆయనపై కేసులునమోదుచేసారు. ఆయనకు ఇచ్చిన బెయిల్ షరతులు ఉల్లంఘించారని ముందు రెండున్నరేళ్లు జైలులో పెట్టారు. తర్వాత మోసం కోర్టు ధిక్కారం కింద మరోతొమ్మిదేళ్ల జైలుశిక్షపడింది. ప్రతిపక్షనేతలను పుతిన్‌సర్కారు ఇదేవిధంగా అణిచివేస్తున్నసమయంలోనే నవాల్నిపై కేసుల విచారణప్రారంభమైంది. ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభమైనాకా ప్రతిపక్షం ఎక్కడ బలపడుతుందోనని అందరినీ అరెస్టులుచేయడం, లేదా దేశ బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకోవడంతో ప్రతిపక్షం ఊసేలేకుండాపోయింది. ఒకదశలో అయితే నవాల్నిపై ఏకేసు ఎందుకునమోదుచేసారో కూడా చెప్పనిపరిస్థితులున్నాయి. అదేవిధంగా ఆయన విచారణను ఎదుర్కొంటూవస్తూనే ఉన్నారు. జర్మన్ నాజీవ్యవస్థను రష్యాలోప్రచారంచేస్తూ ప్రోత్స హిస్తున్నారన్న బలమైన ఆరోపణలు ఆయనపై నమోదుచేసి మొత్తంగా 19ఏళ్లజైలుశిక్ష వేసే విధంగా కేసులు బలంగా నమోదుచేయడంతో చివరకు జైలు జీవితంలోనే విపక్షనేత అస్తమయమైంది. నావల్నీపై వచ్చిన డాక్యుమెంటరీ ఈఏడాది ఉత్తమ చిత్రంగా గెలిచింది. యాంటికరప్షన్ ఫౌండేషన్ సంస్థ బహిర్గతంచేసిన పలు పుతిన్ వ్యతిరేకఅంశాలు విస్తృత ప్రచారంలోకిరావడంతో పుతిన్‌ప్రభుత్వం నావల్నీసంస్థను అతివాద సంస్థగా పేర్కొంటూ నిషేధం విధించింది. ఈదశలోనే అలెక్సీ మిత్రులు భద్రతాధికారుల ఒత్తిళ్లకు లొంగిపోయారు. సంస్థ మాజీ హెడ్ ఇవాన్ జ్దానోవ్, ప్రముఖ న్యాయవాది లియుబోవ్‌సోబోల్ సహా కొందరు దేశాన్నే వీడివెళ్లిపోయారంటే పుతిన్ అణిచివేత ఏస్థాయిలో అమలైందో తెలుస్తుంది. నావల్నీ కార్యాలయాల్లో చాలామంది ఇప్పటికీ విదేశాల్లోనే ఉంటున్నారు. తీవ్రస్థాయిఅభియోగాలు నమోదుచేసి నావల్నిని మెలెఖోవోనుంచి ఉత్తర రష్యాలోని యామెలో నెనెట్స్ జిల్లాలోని పోలార్ వూల్ఫ్‌కాలనీగా పేరున్న ఖార్ప్‌ఐకె-3 పీనల్‌కాలనీ జైలుకు తరలించారు. గత ఏడాదిచివరిలోనే తరలించినప్పటినుంచే నావల్నికి ఇక తనమరణం సమీపిస్తున్నదని తెలిసిపోయింది. చివరికి జైలులోనే ఈ పోరాటాల వీరుడుఅస్తమించాడు. ఇప్పుడు పుతిన్‌సర్కారునవాల్ని మరణంపైపరితిన భాష్యం చెపుతుందన్నదేఅంతుబట్టనిప్రశ్నగానిలుస్తోంది. ●



అలెక్సీ నవాల్ని

# తిరోగమనంలో తయారీ రంగం, వ్యవసాయంపై భారం

**బి.లలితానంద ప్రసాద్**

కొంతకాలంగా మనదేశంలో 'ఆత్మ నిర్భర భారత్' మేక్ ఇన్ ఇండియా' 'స్టార్టప్' పేర్లతో భారీ ఎత్తున తయారీ రంగంపై దృష్టి కేంద్రీకరించినట్లు కనిపిస్తోంది. కానీ వాస్తవంలో అది 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్నట్లు ఉంది. ఇందుకు కారణాలు అనేకం. వాటిలో ప్రముఖంగా పరిగణించవలసినది ఆ రంగం ఎదుర్కొంటున్నటువంటి కార్మిక సంస్థ, 2020 కరోనా 19 మహమ్మారి కాలంలో స్వగ్రామాలకు తరలి వెళ్లన కోట్లాది కార్మికులు తిరిగి వస్తారని, అత్యంత సులువుగా తిరిగి పారిశ్రామిక ఉత్పత్తి పూర్వ స్థాయిని అందుకుంటుందని అంతా ఎంతగానో ఆశించారు. తద్వారా ఒక పెద్ద పారిశ్రామిక దేశంగా ఆవిర్భవించాలని కోరుకున్నాం. ఆశలన్నీ అంతకంతకు నిరాశలయ్యే పరిస్థితులు దాపురించిన పరిస్థితి ఆందోళనకరం. దీనికి బదులుగా గత నాలుగు సంవత్సరాలలో వ్యవసాయ కార్మికులు 60 మిలియన్లు పెరిగారు. దీనికి పనికి ఆహార పథకాలు, ఆహార పంపిణీలు కొంత దోహదపడ్డాయి. కోట్లాది మంది ఆకలి తీరుతుంది వీటి ద్వారా. ప్రభుత్వ గణాంకాల ప్రకారం కూడా 2017-18 నంచి 2022-23 మధ్య తయారీ రంగపు శ్రామిక శక్తి 12.1 శాతం నుండి 11.4 శాతానికి పడిపోయింది. దీన్ని బట్టి కరోనాకు ముందే ఈ మార్పు ప్రారంభమైనట్లు అర్థమవుతుంది. 1994లో ఒక కోటి రూపాయలు కుటుంబ సంస్థలు పెట్టుబడిపెడితే లభించిన ఉద్యోగాలు 33 కాగా అవి 2015నాటికి 8కి దిగజారాయి. అదే విధంగా సంఘటిత రంగంలో కూడా కుటుంబ నిర్వహణ సంస్థలలో అప్పుడు కోటి రూపాయల పెట్టుబడికి 4615 ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక 2017 నాటికి 702కి తగ్గిపోయాయి. అదే పెట్టుబడికి ఇవి క్రమేపీ మారుతున్న పరిస్థితులకు దర్పణం. ఇదిలా ఉంటే దీని ప్రభావం పారిశ్రామిక రంగంపై అపారంగా చూపింది. వారికి కావలసిన కార్మికులు లభించడంలేదు. కార్మికులు కొరతతో పారిశ్రామిక రంగంలో వారంతా కొట్టుమిట్టాడుతున్నారు. 'ఇది గ్రహణం పట్టుడం లాంటిది. మిలియన్లకొలది కార్మికులు వెనక్కి వ్యవసాయానికి మరలిపోతున్నారు'అన్నాడుఆర్థికవేత్త. విజిటింగ్ ప్రొఫెసర్, యూనిర్సిటీ ఆఫ్ బాత్ వారి విశ్లేషణ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ డేటా తేల్చేది వ్యవసాయ శ్రామిక శక్తి 2019 నుంచి పెరుగుతుందని. కానీ మన ఆర్థిక వ్యవస్థలో చక్రంలో జరుగుతున్నది వాస్తవంలో విరుద్ధం తిరోగమనం. ఇది అనేకమంది ఆర్థికవేత్తలు అంచనాలకు పూర్తిగా భిన్నం. వారంతా మనదేశం జీడీపీ వృద్ధిలో అనేక పెద్ద దేశాలను అధిగమిస్తుందని అంచనా వేశారు. మనదేశంలో 140కోట్లకు పైగ అత్యధిక జనాభాతో చైనాని మించింది. తలసరి ఆదాయం మాత్రం2004 డాలర్లతో మన పొరుగున ఉన్న కేవలం అర్ధశతాబ్దం క్రితం మాత్రమే ఏర్పడ్డ బంగ్లాదేశ్‌కన్నా తక్కువ. చైనాలో అసంఖ్యాకంగా శ్రామికులు ఫ్యాక్టరీలకు తరలి వెళ్లారు. అది అక్కడ వారి జీనవ ప్రమాణాలు మెరుగుదలకు అన్ని విధాల తోడ్పడింది. దీనికి బదులు ఇక్కడ అపరిపక్వముగా పారిశ్రామికీకరణ దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ కారణంగా మనదేశం అధిక జనాభా వల్ల కలిగే ప్రయోజనం పొందలేకపోతుంది. ఒకపక్క తీవ్ర నిరుద్యోగం, తగినంతగా లేని ఉపాధి అవకాశాల కొరత, దీని అర్థం చైనా శ్రామిక అధికఉత్పత్తి అక్కడి వినిమయం పెంచడంతోపాటు ప్రపంచ ప్రజలందరికీ కావలసినవన్నీ అతి తక్కువ ధరలకే అందించగలిగింది. అదే రీతిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో శక్తివంతమైన పాత్ర పోషించే అవకాశాలు వారికి ఎంతవరకు ఉంటాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మన ప్రధాని కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తానని పలుమార్లు అనేక వాగ్దానాలు చేశారు. కొందరు ఆయన తరహా ఆర్థిక విధానంలో పన్నులు ఎగవేతను అరికట్టాలని, అందుకు తగిన చర్యలను చేపడతారని ఆశించారు. కానీ ఏమీ జరగడం లేదని వారు ఇప్పుడు ఆరోపిస్తున్నారు. ఆర్థికవేత్తలు, ఫ్యాక్టరీ యజమానులు చెప్పిన ప్రకారం ప్రభుత్వ ఆహార పథకం (ప్రపంచలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం) పరిస్థితిని తలక్రిందులు చేస్తుంది. గ్రామాలకు వెళ్లిన వారు అనేకులు అక్కడే ఉండిపోయారు. దీనిపై ప్రధాని కార్యాలయం స్పందించడంలేదని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' పేర్కొంది. కరోనా కాలంలో మనదేశంలో నెలకు 11 పౌండ్లు బియ్యం గాని గోధుమలు కాని లాక్‌డౌన్ కారణంగా ఉపాధిపోయిన వారికి అందించింది. దీనికింద ఎనిమిది వందల మిలియన్ల ప్రజలు ప్రయోజనం పొందారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపంలో ఉండడంతో ప్రభుత్వం ఈ పథకం మరో ఐదు సం॥లు కొనసాగిస్తామని చెప్పింది. దీని వ్యయం 145 బిలియన్ల డాలర్లు. వ్యవసాయ క్షేత్రాల్లో పని చేసేవారు 2005నుండి తగ్గటం ప్రారంభమైంది. అది చివరికి 2019 తొలినాటికి 200మిలియనక్లు చేరింది. ఆర్థిక వేత్త మల్హోత్ర లెక్కల ప్రకారం పెరగటం మొదలై 260 మిలియన్లు అయింది. ఈ సంఖ్య రెండు దశాబ్దాల క్రితం వ్యవసాయ కార్మికుల అత్యధికంగా గల సంఖ్యకు పెద్ద దూరంలోలేదు. వారిలో అనేకులు కూలీలుగా కాక తమ సొంత కమతాల్లో పని చేసేవారు. ఇదే కాలంలో పట్టణాలు, బస్తీలలో ఉపాధికి అవకాశాలు దాదాపు 9 మిలియన్లు తగ్గిపోయాయి. ఇక్కడ గమనించవలసింది ఈ గ్రామీణఉపాధి పెంచే ప్రయత్నాలు పెరుగుదల అంతా ఒకప్రక్క ప్రధాని కార్పొరేట్ రంగానికి ఉదారంగా బిలియన్ల కొలది రాయితీలు ఇవ్వడం ప్రారంభించినప్పటి నుండి అనేక కీలక అంశం. ప్రస్తుతం బడ్జెట్లో కూడా కార్పొరేట్ టాక్స్ 30 నుండి 22 శాతానికి తగ్గించారు. వారి వైఖరి చాటుకున్నారు. అందుకు వారు చెప్పే వివరణ, చైనా, అమెరికా సంబంధాలలో ఘర్షణ కారణంగా చైనా నుండి ఇక్కడికి పరిశ్రమలు తరలివస్తాయనేది అయితే ఆర్థివేత్తలు చెప్పేది భిన్నం కావడం విశేషం. వారి ప్రకారం ఈ ప్రభుత్వ రాయితీలు అన్ని ఎలక్ట్రానిక్స్, ఫార్మా కంపెనీలు మాత్రమే ఎక్కువగా ఉపయోగించుకుంటున్నాయి. వాటిలో ఉపాధిఅవకాశాలు మెరుగుపరిచే పరిస్థితులు అంతంత మాత్రమేనని. ఈకారణాలలో ప్రపంచబ్యాంకు ప్రకారం మన జీడీపీలో తయారీ రంగం వాటా రెండు దశాబ్దాల నాటి 17శాతం 2022లో 13శాతంకు దిగజారింది. 2022లో కాబట్టి మనదేశంలో తయారీరంగం ఇప్పటికి ప్రధాని అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధి పొందిన వారు 5 మిలియన్లు మాత్రమే మొత్తం 65 మిలియన్లలో తయారీ రంగం ఉపాధి అవకాశాల వెసులుబాటు గమనించదగినది. ఒక ప్రక్క కేంద్ర బ్యాంకు ఈమార్చితో ముగిసే ఆర్థిక సంవత్సరం జిడిపి ఏడుశాతం అంటున్నా అందుకు ఐటి, ఆర్థిక సేవాసంస్థలు కారణంగా మాత్రమే. అవి ఉద్యోగ అవకాశాలు అంతగా పెంచేవి కానుటువంటివి. మన తయారీ రంగం జిడిపి వాటా రెండు దశాబ్దాలు నాటికి 17 శాతం కాగా ఇప్పుడు అది 13 శాతంకు దిగజారింది 2022లో. ఇదిలా ఉండగా తాజా బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి కేటాయింపులు కేవలం 1.2లక్షల కోట్లు మాత్రమే ఇది మొత్తం ప్రతిపాదితన బడ్జెట్ 47.66కోట్లు కాగా అందులో వ్యవసాయానికి ఇచ్చింది కేవలం 2.4 శాతానికి పడిపోయింది. అదే తామాషాలో వ్యవసాయానికి మొత్తం బడ్జెట్లో ఉండాల్సి న వాటా శాతంతగ్గింది. ఇది 2022-23 సంవత్సరం 4.26 శాతం ఉంటే అది ఇప్పుడు దాదాపు సగానికి తగ్గింది. ఇదే సమయంలో మన రక్షణరంగానికి ఈ బడ్జెటట్లో 6.2 లక్షల కోట్లు కేటాయించారు. ఇది మన ప్రాధ్యాన క్రమాలకు అద్దం పడుతుంది. మొదటిది మనందరికీ వేళకు ఇంత అన్నం పెట్టి ఆకలి తీరుస్తుంది. ఇక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ పరిణామక్రమం పరిశీలిస్తే అవి తొలుత వ్యవసాయం నుండి పారిశ్రామీకరణ దిశగా ఎదిగి సేవారంగానికి విస్తరించాయి. తద్వారా అక్కడ వివిధరూపాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. దానితో సహజంగానే అక్కడ ప్రజలకొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయి. ఒక నమూనా మిగిలాయి. పైన పేర్కొన్న రీతిలో కాకుండా ఇక్కడ మనకు దీనికి విరుద్ధంగా పయనించడం ఎంతైనా శోచనీయం. వాటి ఫలితాలు కూడా తదనుగుణంగానే ఉండటానికి ఆస్కారం ఉందని ఆలోచనాపరులు ఆందోళన చెందుతున్నారు. పైపెచ్చు అసలే యాంత్రీకరణతో వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉంది. వారికి పులిమీద పుట్రలా పట్టణాల నుండి తిరిగివచ్చిన వారికి అక్కడఉపాధి అవకాశాలు దుర్లభంగా మారతాయి. అలాగే నివాస సదుపాయాలు ఆయాకుటుంబాలలో ఒత్తిడిని పెంచుతాయి. వెరసి వారి కష్టాలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతాయి. సంపన్న ఆర్థిక వ్యవస్థకు గల దేశాలకు అతీతంగా మనదేశం తిరిగి బయలుదేరిన చోటుకే వస్తుండటం విచారకరం. ●



# విశ్వాస పరీక్షలో గెలిచిన కేజ్రీవాల్..

## 2029 నాటికి 'బిజెపి విముక్త భారత్': అసెంబ్లీలో ఢిల్లీ సీఎం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఢిల్లీ ముఖ్యమంత్రి.'ఆప్' అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస పరీక్షలో గెలుపొందారు.ప్రభుత్వంపై శుక్రవారం విశ్వాస తీర్మానాన్ని ఆయన స్వయంగా ప్రవేశపెట్టగా, శనివారం సభలో చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో మూజువాణి ఓటుతో ఆయన విశ్వాసం పొందారు. ఓటింగ్ సదర్భంగా 64 మంది 'ఆప్' ఎమ్మెల్యేలలో 54 మంది సభకు హాజరయ్యారు.దీనికి ముందు చర్చలో కేజ్రీవాల్ పాల్గొంటూ, సభలో తమ పార్టీకి మెజారిటీ ఉందన్నారు. తమ ఎమ్మెల్యేలు కొనుగోలు చేసి, ప్రభుత్వాన్ని కూల్చాలని బీజేపీ ప్రయత్నిస్తుండటంతో విశ్వాస తీర్మానానికి వెళ్లామని చెప్పారు. బీజేపీ ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో గెలిచినా 2029 ఎన్నికల బీజేపీనుంచి దేశానికి తమ పార్టీ విముక్తి కల్పిస్తుందని సవాలు చేశారు. ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ పిరాయింపులకు పాల్పడలేదని, ఇద్దరు ఎమ్మెల్యేలు జైలులో ఉన్నారని, కొందరికి ఆరోగ్యం బాగాలేదని, మరికొందరు ఢిల్లీలో లేరని చెప్పారు. ఆరెస్టుల ద్వారా ఆప్‌కు చరమ గీతం పాడాలని బీజేపీ ఆలోచనగా ఉందని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్టయితే పార్టీ కుప్పకూలుతుందని వారి అంచనాగా ఉందని, కేజ్రీవాల్‌ను అరెస్టు చేయవచ్చునేమో కానీ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయవచ్చునేమో కానీ కేజ్రీవాల్ ఆలోచనలు, సిద్ధాంతాలను ఎలా అరెస్టు చేస్తారని సీఎం ప్రశ్నించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ ఆప్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం కోర్టు ఎదుట హాజరయ్యారు.మద్యం కేసులో ఈడీ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు విచారణకు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫిర్యాదుపై ఇటీవల న్యాయస్థానం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.అసెంబ్లీలో విశ్వాస పరీక్ష్ ఉన్నందున నేటి విచారణకు వ్యక్తిగత హాజరవుతారని అభ్యర్థించారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం మార్చి 16కి వాయిదా వేసింది.

ఈకేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీలసు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ ఆమెన్యు సీబీఐ ప్రత్యేక కోర్టు ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సీఎం సమన్లు ఇచ్చింది. ఈ క్రమంలో కోర్టు ఎదుట వర్చువల్‌గా హాజరయ్యారు.

# ఇస్రో-నాసా సంయుక్త ఉపగ్రహం సిద్ధం

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాసా అంతరిక్ష పరిశోధనా సంస్థతో కలిసి సంయుక్తంగా ఉపగ్రహం రూపొందించి ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఈ ప్రయత్నం ఇంతకుముందే మొదలైందని, నిసార్ పేరుతో రూపొందించిన ఉపగ్రహం త్వరలోనే శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తామని చెప్పారు. శనివారం సాయంత్రం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతిజిల్లా శ్రీహరికోటలో జీఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా భారతీయ వాతావరణ పరిశోధన ఉపగ్రహాల సిరీస్‌లో మూడవ ఇన్‌శాట్ 3డిఎస్‌ను విజయవంతంగా ప్రయో గించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్ ప్రయోగాల గురించి మీడియాకు వివరించారు. ప్రస్తుతం వాతావరణ పరిశోధ నలను మరింత మెరుగుపరుచుకునేందుకు ఇన్‌శాట్ 3డి సిరీస్‌ను కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే ఇన్‌శాట్ 3డి, ఇన్‌శాట్ 3డిఆర్, ప్రస్తుతం ఇన్‌శాట్ 3డిఎస్‌ల పేరుతో ఉపగ్ర హాలు రూపొందించి ప్రయోగించామన్నారు. భారత వాతావరణ శాఖ ఈ ఉపగ్రహ సేవలను పొందుతుందని ఆయన చెప్పారు. ఇస్రో- నాసాలు సంయుక్తంగా ప్రయోగించే ఉపగ్ర హంలో కూడా ఎల్ బ్యాండ్



మీడియాతో మాట్లాడుతున్న ఎస్.సోమనాథ్

పరిజ్ఞానాన్ని యుఎస్ఎ, ఎస్‌బ్యాండ్ పరిజ్ఞానాన్ని ఇండియా అందిపుచ్చుకుంటాయన్నారు. శ్రీహరికోటలో ఇకముందు ప్రయోగించనున్న రాకెట్లన్నీ ఎంతో విలువైనవి, ఉపయోగకరమైనవని ఛైర్మన్ అన్నారు.పలు పిఎస్‌ఎల్‌విలు, జిఎస్‌ఎల్‌వి రాకెట్లతో పాటు భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక లుకూడా ఇక్కడినుంచి ప్రయోగిస్తున్నట్లు చెప్పారు.

**జిఎస్‌ఎల్‌వి ఒబిడియంట్ బాయ్**

**- మిషన్ డైరెక్టర్ టోనీ జోసఫ్**

జిఎస్‌ఎల్‌వి రాకెట్ ప్రస్తుతం శాస్త్రవేత్తల నమ్మకాలను కాపాడుతుందని, ఇంతకుముందులాగా ఇది నాటీ బాయ్ కాదు.. ఒబిడియంట్ బాయ్‌గా జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్‌కు మిషన్ డైరెక్టర్‌గా వ్యవహరించిన టోనీ జోసఫ్ అన్నారు. ఈ రాకెట్ నిర్మాణంలో 10వ సారి మన స్వదేశీ పరిజ్ఞానంతో క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకున్నామన్నారు. వెహికల్ డైరెక్టర్ కార్తికేయన్ తదితరులు కూడా ప్రయోగ విజయానికి సహకరించినట్లు చెప్పారు. శాటిలైట్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రయోగం అనుకున్న రీతిగా సవ్యంగా జరిగిందని, గతంలో కన్నా ఇన్‌శాట్ 3డిఎస్ ప్రయోగంలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేసి విజయం సాధించగలిగామన్నారు. భూమి, సముద్రం ఉపరితలాలపై పరిశోధనలకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుందన్నారు. విఎస్‌ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ తన ప్రసంగంలో జిఎస్‌ఎల్‌విని నాటీ అనకుండా స్మార్ట్ అనాల్సి వస్తుందని పేర్కొన్నారు. యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్ తన ప్రసంగంలో ఇన్‌శాట్ 3డి, 3డిఆర్ ఉపగ్రహాల కన్నా ఇన్‌శాట్ 3డిఎస్ ఎన్నో ముఖ్యమైన ఉపకరణాలను కలిగి ఉందని, సుదూర ప్రాంతాలను కూడా నిశితంగా పసిగట్టి వాతావరణ పరిశోధనలు చేపడుతుందన్నారు. ఎల్‌పిఎస్ డైరెక్టర్ వి.నారాయణన్ మాట్లాడుతూ కేంద్ర వాతావరణ శాఖకు ఈ ఉపగ్రహ సేవలు ఎంతో ఉపయోగకరంగా మారబోతున్నాయన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తన ప్రసంగంలో షార్ నుంచి త్వరత్వరగా రాకెట్లు ప్రయోగిస్తున్నామని, ఇందుకు ఉద్యోగులు, శాస్త్రవేత్తలు, కార్మికులు ఎంతో శ్రమిస్తున్నారన్నారు. త్వరలో జరగబోయే మరో భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక సందర్భంగా కలుసుకుందామని ఆయన అన్నారు.

# కమలం గూటికి మాజీ సీఎం కమల్‌నాథ్?

### కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే ప్రతిపక్షాలన్నీ కలిసి ఏర్పాటు చేసిన ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ మిగిలిన పార్టీలు ఒక్కొక్కటిగా దూరం జరుగుతున్నాయి. దీనికి తోడు అటు అధికార ఎన్డీఎ కూటమిలోకి కొత్తపార్టీలు, పాత మిత్రులు వచ్చి చేరుతున్నారు. ఇవన్నీ పక్కన పెడితే సీనియర్ నేతలు, దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని పట్టుకుని ఉన్న నాయకులు కూడా పార్టీని వీడుతుండటం హస్తం పార్టీకి మింగుడు పడటం లేదు. అటు ఇండియా కూటమి నుంచి పార్టీలు, ఇటు సొంత పార్టీ నుంచి నేతలు బయటికి పోతుండటం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పీల్చుకోకుండా చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో సీనియర్ కాంగ్రెస్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్ నాథ్ కూడా హస్తంపార్టీకి గుడ్‌బై చెప్పి కాషా యదళంలో చేరనున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ ముఖ్యమంత్రులు, గట్టి పట్టున్న నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడటం హస్తం పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటీ వలె మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌చవాన్ కాం గ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బిజెపిలో చేరి ఆ వెంటనేరాజ్యసభకు నామినేషన్‌వేయగా మరో మాజీ సీఎం కమల్‌నాథ్ కూడా అదేబాటలో ఉన్నట్లు తెలుస్తోంది.

# బారామతిలో 'పవార్' ప్లే

### సుప్రియా సూలేపై పోటీకి అజిత్‌పవార్ సతీమణి సునేత్ర



**ముంబయి, ఫిబ్రవరి 17:** ఎన్సీపీ పార్టీ వర్గ రాజకీయాలపరంగా ఇపుడు మహారాష్ట్రలో అజిత్ పవార్‌దే పైచేయిగా నడుస్తుంటే ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్‌ను మరింతగా కట్టడి చేసేందుకు అజిత్‌వర్గం పావులు కదుపుతోంది. ఇందుకు అనుగుణంగా మహారాష్ట్రలో బిజెపి, శివసేన షిండే వర్గంకూడా ఆయనకు మద్దతిస్తోంది. ఇపుడు ఏకంగా పవార్ కుటుంబంలోనే చిచ్చురేగింది. పవార్ కుమార్తె సుప్రియా సూలే ప్రాతినిధ్యం వహిస్తున్న బారామతి లోక్‌సభ నియోజకవర్గంనుంచి ఈసారి అజిత్ తన సతీమణి సునేత్రపవార్‌ను పోటీకి దించాలని నిర్ణయించుకున్నారు. అంతేకాకుండా తానే స్వయంగా ఈసారి బారామతి అసెంబ్లీ నియోజకవర్గంనుంచి పోటీచేసేందుకు నిర్ణయించారంటే శరద్‌పవార్ ఎన్సీపీని సమూలంగా దెబ్బకొట్టాలన్న నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగానే బారామతిలో సునేత్ర పవార్ ఫోటోలతో ఉన్న వాల్‌పోస్టర్లు అత్యధికంగా దర్శనమిచ్చాయి. ఇప్పటికే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న సునేత్ర పవార్ ఇపుడు భర్త ప్రోత్సాహంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశిస్తోంది. శరద్‌పవార్‌కు పెట్టనికోటగా ఉన్న బారామతిలో కొన్ని రోజులుగా మైకులతో ఉన్న వాహనాలు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఈ వాహనంపై సునేత్రపవార్ పోస్టర్లు ఉన్నాయి. ఆమె భర్త అజిత్‌పవార్‌తో కలిసి ఉన్న పోస్టర్లు ఇపుడు నియోజకవర్గంలో ఊహాగానాలకు తెరలేపాయి. తన సోదరి సుప్రియా సూలేపై అభ్యర్థిని పోటీపెడతామని ముందే సంకేతాలిచ్చిన అజిత్‌పవార్ అందుకు తగినట్లుగానే వ్యవహరిస్తున్నారు. మొదటిసారి ఎన్నికల్లోకి వస్తున్న అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన బారామతి ప్రజలకు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ ఆడియో సందేశం వినిపించారు. భావి తరాలకు సేవలు మరింతగా అందించేందుకు వీలుగా కొత్త అభ్యర్థిని బారామతినుంచి ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. గడచిన ఐదు దశాబ్దాలుగా శరద్‌పవార్‌కుటుంబానికి పెట్టనికోటగా నిలిచిన బారామతి ఇపుడు పార్టీలో చెలరేగిన చిచ్చుతో వైరివర్గాలు ఈసీటుపై ఫోకస్ పెంచాయి. ప్రస్తుతం సునేత్ర పవార్ బారామతిలో ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. శరద్‌పవార్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న మాజీ మంత్రి పదమ్‌సింగ్‌పాటిల్‌కు సోదరి సునేత్ర పవార్. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ సునేత్ర పవార్ విస్తృత స్థాయిలో కృషిచేసారు. సేంద్రీయ ఎరువుల వినియోగం ప్రయోజనాలపైనా ఆమె విస్తృత ప్రచారం చేసారు. అలాగే ఎకో గ్రామాల నిర్మాణంలో ఆమె ఎనలేని కృషి, సేవలందించారని బారామతిలో విస్తృతప్రచారం ఉంది. విద్యాప్రతిష్టాన్‌కు ట్రస్టీగా కూడా ఉన్నారు. ప్రపంచ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఫోరమ్‌కు ఫ్రాన్స్ విభాగానికి 2011 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇప్పటికే ప్రచారం ప్రారంభించినసునేత్ర నియోజక వర్గాల్లోని స్థానిక నేతలను కలుస్తున్నారు. అంతకుముందు ఈ వారంలో ఆమె బిజెపి అభ్యర్థి ఇంటికి వెళ్లారు. 2019 ఎన్నికల్లో ఆయన సుప్రియా సూలేపై పోటీచేసారు. అజిత్ పవార్‌కు ఇద్దరు కుమారులున్నారు. జేపవార్, పార్థ్‌పవార్‌లు. వారిలో పార్థ్‌పవార్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో మావల్ నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు.

55 ఏళ్లనుంచి బారా మతిస్థానం పవార్‌కుటుంబానిదిగానే కొన సాగుతోంది. 1967నుంచీ కూడా బారామతి నుంచే శరద్‌పవార్ అసెంబ్లీకి ఎన్నికవుతూ వచ్చారు. 1972లోను ఆ తర్వాతనుంచి వరు సగా వచ్చిన అన్ని ఎన్నికల్లో ఆయన 1990 వరకూ గెలుస్తూ వచ్చారు. ఇదే లోక్‌సభ స్థానం నుంచి 1984 నుంచి 2004 వరకూ నిరాఘా టంగా ఎన్నికయ్యారు. 1991 లోక్‌సభలో అజిత్‌పవార్ బారామతి నుంచేప్రాతినిధ్యం వహించారు. అలాగే ఏడుసార్లు బారామతినుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పవార్‌కుమార్తె సుప్రియా సూలే బారామతిలోనే 2009 నుంచి పోటీచేసి వరుసగా గెలిచారు. ఇపుడు రానున్న ఎన్నికల్లో అజిత్‌పవార్ తన సతీమణిని సూలేపై పోటీకి దించితే బారామతిలో పవార్‌ప్లే ఆసక్తి కరంగా మారుతుంది. పూణె జిల్లాపరిధిలో ఈ నియోజకవర్గం ఉంది.



## దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి: రాహుల్ గాంధీ

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి 17:** దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ధనికులు, పేదలు అనే భావన పోయి అందరూ సమానం అనే భావన వచ్చినప్పుడే సమగ్ర అభివృద్ధి జరిగినట్లు అవుతుందని పేర్కొన్నారు.ఉత్తర ప్రదేశ్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర రెండోరోజు గుడోలియాలో సాగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ రాయ్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఓపెన్ జీపుపై నిలబడి పర్యటించారు. కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించారు. ప్రేమతో కూడిన భారతదేశంలో ద్వేషానికి చోటు లేదన్నారు. ప్రజల మధ్య గొడవల వల్ల దేశం బలహీనమవుతుంది. దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.'నేను గంగమ్మకు నమస్కరించి ఈ యాత్రలో పాల్గొంటున్నారు. అందరూ తమ సోదరిడి కలిసేందుకు వచ్చారు. దేశంలో రెండు భారత దేశాలున్నాయి, ఒకటి ధనవంతులకు, పేదలకు మరొకటి. దేశంలోని రైతులు, కార్మికుల సమస్యలను మీడియాలో చూపడం లేదు. దేశంలో నిరుద్యోగం,ద్రవ్యోల్బణం రెండు సమస్యలు పీడిస్తున్నాయి' కాంగ్రెస్‌లో చేరిన నేతలను ఆయన సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.భారత్ జోడో యాత్ర బీహార్ నుంచి చందువాలీ వద్ద ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించింది. రాయబరేలీలో జరిగే యాత్రలో తాను పాల్గొంటానని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తెలిపారు. దేశానికి తూర్పునుంచి పశ్చిమం వైపు సాగుతున్న ఈ 15 రాష్ట్రాల గుండా 6,700 కిలోమీటర్లు సాగనుంది.

## ఇండియా కూటమి కథ ఎప్పుడో ముగిసింది: నితీశ్ కుమార్



**పాట్నా,ఫిబ్రవరి 17:**'ఇండియా కూటమి' పొత్తుల వ్యవహారం ముగిసి చాలా కాలమైందంటూ జేడీయూ అధినేత, బీహార్ సీఎం నితీశ్‌కుమార్ విమర్శించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీట్లసర్దుబాటు అంశం ఇంకా ఓ కొలిక్కి రాకపోవడంతో 'ఇండియా కూటమి'లోని కొన్ని పార్టీలు సొంతంగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇండియా కూటమిపై విమర్శలు గుప్పించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి కథ ఎప్పుడో ముగిసిందని ఎద్దేవా చేశారు.ఇండియా కూటమిలో పొత్తుల వ్యవహారం ముగిసి చాలా కాలమైంది. ఆ కూటమికి 'ఇండియా' అనే పేరు పెట్టడం నాకు ముందు నుంచే ఇష్టం లేదు. వేరే పేరు పెట్టేందుకు శాయశక్తులా ప్రయత్నించాను. బీహార్ ప్రజల అభివృద్ధి కోసం ఎన్డీయేతో పొత్తుపెట్టుకున్నారు. దీనిని కొనసాగిస్తూనే ఉంటా' అని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ ఒంటరిగా పోటీ చేస్తానని ప్రకటించగా, ఢిల్లీలో కాంగ్రెస్‌కు ఆప్ ఒక్క సీటు మాత్రమే ఆఫర్ చేసింది. మరోవైపు ఫరూక్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్‌లో ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు.కాషాయ పార్టీలో జతకట్టే అవకాశాలున్నట్లు ఆర్‌ఎల్‌డీ హింట్ ఇచ్చింది.'నీతీశ్ కోసం ఎప్పుడూ ద్వారాలు తెరిచే ఉంటాయని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ వ్యాఖ్యానించడంపై ఆయన వ్యాఖ్యానించడంపై ఆయన స్పందించారు. ఎవరు ఏం మాట్లాడుతున్నా.. దాని గురించి ఆలోచించవద్దు. పరిస్థితులు సరిగా లేకపోవడం వల్లే వారి నుంచి విడిపోయా' అని నీతీశ్ పేర్కొన్నారు.

## బాణా సంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు: 9 మంది మృతి



**చెన్నై,ఫిబ్రవరి 17:**తమిళనాడు లోని విరుద్ నగర్ జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. బాణసంచా ఫ్యాక్టరీలో శనివారంనాడు భారీ పేలుడు సంభవించి తొమ్మిదిమంది దుర్మరణ పాలయ్యారు. పలువురు గాయపడ్డారు. పేలుడు ధాటికి నాలుగు భవంతులు,బాణాసంచా ఫ్యాక్టరీ కుప్పకూలినట్లు స్థానికులు తెలిపారు. విజయ్ అనే స్థానికుడు ఈ ఫ్యాక్టరీ నడుపుతున్నట్లు చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసుటీమ్ హుటాహుటిన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మరణించగా, ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించినట్లు పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీలోని కెమికల్ మిక్సింగ్ రూమ్‌లో పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా తెలుస్తోందన్నారు.

# అయోధ్య రాముడి థీమ్‌తో నాణేలు విడుదల చేసిన కేంద్రం



**అయోధ్య, ఫిబ్రవరి 17:** భారతదేశ చరిత్రలోనే అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ప్రారంభోత్సవం ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఈ క్రమంలోనే దేశంలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట మారుమోగిపోతు ఉంది. ఈ నేపథ్యంలోనే మరి కొన్ని రోజుల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ సర్కార్‌కు ఈ అయోధ్య రామ మందిరం భారీగా ఓట్లు తెచ్చి పెడుతుందని బిజెపి వర్గాలు తెగ ఆశపడుతున్నాయి. ఇక ఎన్నికలకు ముందు రామ మందిరాన్ని ప్రాంరభించాలని ఆలయ నిర్మాణం పూర్తి కాకుండానే ప్రధాని మోడీ అయోధ్య రాముడికి ప్రాణ ప్రతిష్ట చేశారని ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ఇవన్నీ పరిణామాల నేపథ్యంలో అయోధ్య కొలువుదీరిన బాలరాముడు ప్రస్తుతం నిత్యం లక్షలాది మంది భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. ఈ క్రమంలోనే అయోధ్య థీమ్‌తో కేంద్ర ప్రభుత్వం నాణేలు విడుదల చేసింది. తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారమన్ 3 సావనీర్ నాణేలను విడుదల చేశారు. ఇందులో అయోధ్య బాలరాముడు, అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయం థీమ్ ఆధారంగా ఒకటి ఉండటం విశేషం. సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎస్పీఎంసిఐఎల్‌కు సంబంధించిన 19వ స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్ అయోధ్యలోని రామ్‌లల్లా, రామ జన్మభూమి దేవాలయం థీమ్‌తో కూడిన 3 స్మారక నాణేలను ఆవిష్కరించారు. బుద్ధుని జ్ఞానోదయం అయిన స్థూపజ్ఞాపకార్థం ద్విలోహ కవచమైన సావనీర్ నాణేన్ని ఇక మనదేశంలో అంతరించిపోతున్న జంతువుల్లో భాగంగా ఖడ్గమృగం ఉన్న మరొక నాణెం. ఇలా మొత్తం 3 నాణేలను నిర్మలా సీతారామన్ విడుదల చేశారు.

### బ్యాంక్‌లను వంచించిన కేసు..


## ట్రంప్‌కు 364 మిలియన్ డాలర్ల జరిమానా



**న్యూయర్క్, ఫిబ్రవరి 17:**అమెరికా అధికార పీఠాన్ని రెండోసారి దక్కించుకోవాలని కలలు కంటున్నా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలుకేసుల్లో నేరాభియోగాలు ఎదుర్కొంటున్న ఆయన తాజాగా న్యూయార్క్ కోర్టు మరో గట్టి షాకిచ్చింది. పలు బ్యాంకులును మోసం చేసిన కేసుల్లో 364 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించింది.ట్రంప్ తన ఆస్తుల మొత్తాన్ని వాస్తవిక విలువకంటే అధికంగా చూపి బ్యాంకులను, బీమా సంస్థలను మోసం చేశారని ఆరోపణలు వచ్చాయి. కొన్నేళ్లపాటు ఇలా మోసపూరితంగా వ్యాపార రుణాలు, బీమా పొందారన్న అభియోగాలపై కేసు నమోదైంది. న్యూయార్క్ అటార్నీ జనరల్, డెమోక్రాట్ నేత లెటిలియా జేమ్స్ ఈదావా వేయగా దీనిపై ఇటీవల రెండున్నర నెలల పాటు న్యాయస్థానం విచారణ జరిగింది. ఇందులో ట్రంప్‌పై అభియోగాలు రుజువవడంతో 365 మిలియ్ డాలర్ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. అంతేగాక, మూడేళ్లపాటు న్యూయార్క్‌కు చెందిన ఏ సంస్థలోనూ ఆయన ఆఫీసర్ లేదా డైరెక్టర్‌గా ఉండకూడదంటూ నిషేధం విధించారు. ఇది సివిల్ కేసుకావడంతో జైలు శిక్ష వేయట్లేదని తెలిపారు. ఈ తీర్పుపై తాము అప్పీల్‌కు వెళ్తామని ట్రంప్ తరఫు న్యాయవాదులు వెల్లడించారు.రెండోసారి వైట్‌హౌస్‌కు వెళ్లేందుకు అధ్యక్ష ఎన్నికల ప్రచా రంలో బిజీగా ఉన్న ట్రంప్‌కు గత కొంతకాలంగా న్యాయ పరమైన ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్(80)కు 83.3 మిలియన్ డాలర్లు అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో అంతకు ముందు ఆయనకు 5మిలియన్ డాలర్ల జరిమానా పడింది. ఇక, 2022 లో పన్ను చెల్లింపులకు సంబంధించి మోసం కేసులో ట్రంప్ ఆర్గనైజేషన్‌కు 1.6 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించారు.

## పీచు మిఠాయి అమ్మకాలపై తమిళనాడులో నిషేధం

### అందులో కేన్సర్ కారక రసాయనాలు : మంత్రి సుబ్రమణియన్



**చెన్నై, ఫిబ్రవరి 17:** పిల్లల నుంచి పెద్దల వరకు ఎంతోమంది అమితంగా ఇష్టపడే పీచు మిఠాయి (కాటన్ క్యాండీ)పై తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాటి విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సుబ్ర మణియన్ వెల్లడించారు. వీటిల్లో కేన్సర్ కారక రసాయనాలు ఉన్నాయని పరిశోధనల్లో తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పీచుమిఠాయి నాణ్యతను పరీక్షించేందుకు ఇటీవల ఫుడ్‌సేఫ్టీ విభాగ అధికారులు చెన్నై వ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో స్వాధీనం చేసుకున్న నమూనాలను అధ్యయనం చేయగా.. కాటన్ క్యాండీల్లో రోడమైన్-బి అనే కెమికల్‌ను గుర్తించారు. కృత్రిమ రంగుల కోసం దీని పీచు మిఠాయిల్లో వినియోగించినట్లు తేలింది.

సాధారణంగా ఈ రోడమైన్-బిని 'ఇండస్ట్రియల్ డై'గా పిలుస్తారు. అంటే దుస్తుల కలరింగ్, పేపర్ ప్రింటింగ్‌లో ఎక్కువగా వినియోగిస్తారు. ఫుడ్ కలరింగ్ కోసం దీని ఉపయోగించే అవకాశం లేదు. దీని వల్ల దీర్ఘకాలంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇది ఎక్కువ మొత్తంలో మన శరీరంలోకి వెళితే.. కిడ్నీ, లివర్ పనితీరుపై ప్రభావం చూపిస్తుందని, అల్సర్ వంటటి సమస్యలతోపాటు కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణలు వెల్లడించారు.

దీంతో పీచుమిఠాయి విక్రయాలపై తమిళనాడు ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి తయారీ, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆరోగ్య మంత్రి సుబ్రమణియన్ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడె తనిఖీలు చేసి.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో కాటన్ క్యాండీపై నిషేధం అమలులో ఉంది.

## దంగల్ బాలనటి సుహానీ భట్నాగర్ కన్నుమూత



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17:** బాలివుడ్ నటుడు అమీర్ ఖాన్ నటించిన దంగల్ చిత్రంలో నటించిన బాలనటి సుహానీ భట్నాగర్ కన్నుమూసింది. ఆమె వయసు 19 సంవత్సరాలు. అమీర్ ఖాన్‌ప్రొడక్షన్స్ ఆమె మరణాన్ని ధృవీకరించింది. సుహాని దంగల్‌చిత్రంలో చిన్నప్పటి బబిత పాత్రను పోషించింది. అమీర్‌ఖాన్ చిత్రనిర్మాణ సంస్థ సోషల్‌మీడియాలో సంతాప సందేశం పోస్టుచేసింది. సుహాని మనల్ని విడిచివెళ్లిపోయిందన్న వార్త తీవ్రంగా కలిచివేస్తోందని, ఆమె తల్లి పూజ, ఇతర కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని వెల్లడించింది. అద్భుత ప్రతిభగలిగిన అమ్మాయి అని ఆమెలేకుండా దంగల్ అసంపూర్ణం అని పేర్కొంది. మా గుండెల్లో ఎప్పటికీ ధృవతారలా వెలుగుతూనే ఉంటుందని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఇన్‌స్టాలో పోస్టుచేసింది. సుహానీ తండ్రి మాట్లాడుతూ రెండునెలలక్రితం మా అమ్మాయి చేయి వాచినట్లు అయింది. ఇది మామూలే అనుకున్నామని, తర్వాత కొన్నిరోజులకు రెండోచేయి కూడా వాచి అలా శరీరం అంతా వ్యాపించిందని, వెంటనే వైద్యులను సంప్రదించామని, అలా ఎందుకు అయిందో వారికి సైతం అంతుచిక్కలేదని, దీనితో 11 రోజులకిందట ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేర్పించామని, పలురకాల పరీక్షలుచేసినతర్వాత డెర్మటోమయోసైటిస్‌తో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఇదొకఅరుదైన వ్యాధి అని దీనికిచికిత్స స్టెరాయిడ్స్ మాత్రమేనని, వైద్యుల సూచనమేరకు సుహానీ స్టెరాయిడ్స్ తీసుకున్నా ఆమె శరీరం తట్టుకోలేకపోయిందన్నారు. నెమ్మదిగా ఆరోగ్యం క్షీణించిందని, ఈవ్యాధి నయం కావడానికి చాలా సమయం పడుతుందని వైద్యులు చెప్పారని, ఒకవేపు సుహానీ ఆరోగ్యం క్షీణిస్తుండగా మరోవైపు ఇన్‌ఫెక్షన్‌కు గురయిందని శ్వాస తీసుకోవడం కష్టంగా మారిందని, చివరకు ఈనెల 16న సుహాని కన్నుమూసిందంటూ కన్నీటిపర్యంతం అయ్యారు.

## హాంకాంగ్‌లో 180 కోట్ల డాలర్ల హవాలా కేసు

### భారత్‌లోని మొబైల్ కుంభకోణంతో సంబంధం

**బీజింగ్/హాంకాంగ్, ఫిబ్రవరి 17:** భారత్‌లో మొబైల్ యాప్ కుంభకోణంతో ముడిపడిన అక్రమ నగదు చలామణి కేసులో హాంకాంగ్ కస్టమ్స్ అధికారులు శుక్రవారం ఏడుగురిని అరెస్టు చేశారు. వారిలో కొందరు విదేశీయులు ఉన్నారని అధికారులు తెలిపారు. వారు ఏ దేశానికి చెందినవారో వెల్లడించలేదు. ఈ కుంభకోణం హాంకాంగ్ చరిత్రనేఅతిపెద్దదని, దాని పరిమాణం 180కోట్ల డాలర్లని అధికారులు తెలిపారు. భారత్‌లో రెండు నగల కంపెనీలకు, మొబైల్ యాప్ కుంభకోణానికి దీనితో సంబంధం ఉంది. హాంకాంగ్,భారత్‌తోపాటు మరికొన్ని దేశాల్లో దీనిపై దర్యాప్తు జరిపారు. ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభరణాల లావాదేవీల ద్వారా నేరస్థులు నగదు అక్రమ చలామణీకి పాల్పడ్డారని అధికారులు తెలిపారు. ఈ కుంభకోణంలో 34 యేళ్ల వ్యక్తిని, అతడి భార్య, సోదరుడు, తండ్రితోపాటు మరి ముగ్గురు హాంకాంగ్ వాసులను అరెస్టు చేశారు.



శనివారం పుస్తక ప్రదర్శనలో మాట్లాడుతున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

# సంస్కారవంత సమాజం పుస్తక పఠనంతోనే సాధ్యం

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (ముషీరాబాద్), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** సంస్కారవంతమైన సమాజం పుస్తక పఠనంతోనే సాధ్యమవుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం సాయంత్రం ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న 36వ హైదారబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు పుస్తక స్టాల్స్, పుస్తకాలను ఆయన పరిశీలించారు.

అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ మన దేశంలో వివిధ భాషలు, వివిధ సంస్కృతులు ఉన్నాయని, ఎన్ని భాషలు ఉన్నా మన మాతృభాషలో ఎంత ఎక్కువ అధ్యయనం చేస్తే అంత మంచిదని అన్నారు. పుస్తక పఠనం అంటే జ్ఞానాన్ని పెంచుకోవట మేనని, పుస్తకం చదివిన వారు జ్ఞాని అని, పుస్తకం చదివిన వారికి విషయ పరిజ్ఞానం ఎక్కువగా ఉంటుందని, వారు ఎలాంటి ఆటుపోటులనైనా ఎదుర్కొనే శక్తివంతులుగా ఉంటారని తెలిపారు. కానీ ఈ రోజు విషయ పరిజ్ఞానం లేకున్నా వాక్చాతుర్యంతోటి వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం కలుషితం కావటానికి కారణం భాషమీద, విషయం మీద పట్టు లేకపోవటమే నని అన్నారు. నేటి కాలంలో పిల్లలు ఫోన్‌లకు, ఇంటర్‌నెట్‌లకు ఆకర్షితులవుతున్నారని, తల్లి తండ్రులు చిన్నతనం నుండే తమ పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయాలని సూచించారు. పిల్లలకు ఇటువంటి ప్రదర్శనల వల్ల పుస్తక పఠనం పట్ల ఆసక్తి కూడా పెరుగుతుందని, తద్వారా విజ్ఞానం పెంపొందించుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

# ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలోని మహిళలకు రేవంత్‌రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో భర్తీ చేసే ఉద్యోగ నియామకాల్లో మహిళలకు 33 శాతం సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రత్యేక రోస్టర్ పాయింట్ కేటాయించకుండా ఓసీ, ఇడబ్ల్యుఎస్, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్ మెన్, క్రీడాకారుల విభాగాల్లో సమాంతర రిజర్వేషన్లను అమలు చేయనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. ఇదే సమయంలో వర్టికల్ రిజర్వేషన్లకు సంబంధించి గతంలో ఇచ్చిన జీవో నంబరు 41/1996, జీవో నెంబరు 56/1996 ఉత్తర్వులను రద్దు చేస్తూ మరో నిర్ణయం తీసుకుంది.

# రాష్ట్రంలోని మూడు పంటలకు జిఐ ట్యాగ్

## జాబితాలో మామిడి, సీతాఫలం, పసుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పటికే కొన్నింటికి ప్రాంతాల వారీగా జీఐ ట్యాగ్ రాగా తాజాగా మరో మూడు పంటలకు గుర్తింపు లభించనుంది. ప్రత్యేకంగా ఒక భౌగోళిక ప్రాంతం నుండి వచ్చే ఉత్పత్తులకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ)ని కేంద్రం వర్తింప చేస్తుంది. ఇందులో భాగంగా తెలంగాణ నుండి ఇప్పటికే తాండూర్ కందిపప్పు, హైదరాబాద్ హలీంకు జీఐ ట్యాగ్ వచ్చింది. త్వరలో మామిడి, సీత్‌ఫలం, పసుపు పంటలకు ఆ గుర్తింపు రానుంది. ఈ మేరకు వీటికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఈ ప్రతిపాదనల్లో వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి బాలానగర్ సీతాఫలం, కల్లాపూర్ మామిడి, నిజామబాద్ పసుపు, నల్లగొండ పచ్చడి దోసకాయ ఉన్నాయి. ఇక వస్తువుల విభాగం విషయానికి వస్తే హైదరాబాద్ లాక్ బ్యాంగిల్స్, సిద్దిపేట్ బాటిక్ పెయింటింగ్స్ జిఐ ట్యాగ్ పరిశీలనలో ఉన్నాయి. ఇందులో నాలుగు వ్యవసాయ ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ రానున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. కాగా ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ ఉంది. ఫలితంగా దేశంలో తెలంగాణ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ జీఐ వల్ల మార్కెట్‌లో సంబంధిత గుర్తింపు పొందిన వ్యవసాయ, ఉద్యాన పంటలు, వస్తువులకు మంచి రేటుతో పాటు, ఎగుమతి అవకాశాలకు దోహదపడతాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉత్పత్తులకు డిమాండ్ పెరగడంతో పాటు, ఆర్థికవృద్ధికి తోడ్పతుంది. అంతేకాకుండా మంచి లక్షణాలు, నాణ్యమైన ఉత్పత్తులను పొందడానికి సహాయపడుతుంది. ట్యాగ్ ఉన్న ఉత్పత్తులను ఇతరులు అనధికారికంగా ఉపయోగించడాన్ని నిరోధిస్తుందని అధికారులు తెలిపారు.

# ఎక్కడ నీళ్లొచ్చినా కాళేశ్వరం నీళ్లే అంటూ ప్రచారం

## గోబెల్స్ హరీశ్ అని పేరుంటే బాగుండేది: డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** గోబెల్స్ హరీష్ అని పేరు పెట్టుకుంటే బాగుండేది. రెండు ప్రంచ యుద్ధంలో గోబెల్స్ అబద్దాలు చెప్పినట్లు ఈయన చెబుతున్నారు అని డిప్యూటీ సీఎం భట్టి ఎద్దేవా చేశారు. మేడిగడ్డ బ్యారేజీ 180 టీఎంసీలని చెప్పారని, కానీ అంతా ఫాల్స్ ప్రచారమని కొట్టిపారేశారు. మేడిగడ్డనుంచి మొత్తం లిఫ్ట్ చేసిన నీటి వివరాలను ఆయన సభకు వివరించారు. ఏడాదికి 180 టీఎంసీలని చెప్పి 5ఏళ్లలో మొత్తంగా 163 టీఎంసీలు వదిలారన్నారు. సముద్రంలోకి 51టీఎంసీలుపోగా, 112 టీఎంసీలు మిగిలాయన్నారు. 10 టీఎంసీలు ట్రాన్స్‌మిషన్ లాస్‌కింద పోయాయని తెలిపారు. మొత్తంగా 1 టీఎంసీ 10వేల ఎకరాలకు పారినా, 5ఏళ్లలో 6,50,000 ఎకరాలు, ఏడాదికి 1.30లక్షల ఎకరాలకే పారిందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లొచ్చినా కాళేశ్వరం నీళ్లే అంటారని ఎద్దేవా చేశారు.

**కోటి ఎకరాలకు నీళ్లని.. కనీసం లక్ష ఎకరాలకు కూడా ఇవ్వలేదు: ఎమ్మెల్యే విజయరమణారావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మారుస్తామన్న గత బీఆరెస్ ప్రభుత్వం కనీసం లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని పెద్దపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణారావు విమర్శించారు. పది సంవత్సరాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యమని పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో ఇరిగేషన్‌పై ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో నీటి పారుదల శాఖ మంత్రిగా పని చేసిన హరీష్‌రావు అసెంబ్లీలో అన్నీ అబద్దాలే మాట్లాడారని విమర్శించారు.

**కాళేశ్వరంపై సిబిఐ విచారణ జరగాల్సిందే: బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** గత బీఆరెస్ ప్రభుత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరగాల్సిందేనని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జరిగిన అవినీతికి సంబంధించిన రుజువులన్నీ తన వద్ద ఉన్నాయని బీజేపీ సిబీఐ విచారణ నిర్వహిస్తే వాటిని ఇస్తానన్న అప్పటి పీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు.

# ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలన్నదే బిఆర్ఎస్ ఆతృత

## అందుకే నాణ్యతకు తిలోదకాలు

## తెలంగాణ వచ్చి పదేళ్లయినా ఉమ్మడి ఎపి చర్చ ఎందుకు?

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు వారికి లేదు

## కెసిఆర్ చర్చకు ఎందుకు రావడం లేదు ?

## అసెంబ్లీలో బిఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి ఫైర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నందునే పోరాటాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ సాధించి పదేళ్ల గడచినప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఇంకా ఉమ్మడి ఏపీ గురించి ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా శనివారం ప్రభుత్వం ఇరిగేషన్‌పై ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొందరపాటు చర్యలతో రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ప్రాజెక్టులను త్వరగా కట్టాలన్న ఆతృత తప్ప వాటి నాణ్యత గురించి పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కూలిపోయిందనీ, అసెంబ్లీ ఎన్నికలకు 45 రోజులు ముందుగా సీఎంగా కేసీఆర్ ఉన్న సమయంలో మేడిగడ్డ కుంగిపోతే అప్పటి ప్రభుత్వం నిల్వ ఉన్న నీటిని రిజర్వాయర్లలో ఎందుకు నింపలేదని ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన తరువాత ఎంత నీటిని ఎత్తిపోశారో లెక్కలు చెప్పగలరా అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అంతా తానే అని చెప్పుకున్న అప్పటి సీఎం కేసీఆర్ ఇప్పుడు ప్రాజెక్టుపై చర్చ పెడితే అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని నిలదీశారు. నల్లగొండ సభలో రెండు మూడు పిల్లర్లు కుంగితే తప్పా అని వ్యాఖ్యానించిన మాజీ సీఎం కేసీఆర్ అసలు అక్కడ పిల్లర్లు ఎందుకు కుంగాయో, అందుకు బాధ్యులు ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకనాడు కేసీఆర్‌కు దేవాలయం అయిన మేడిగడ్డ ఇప్పుడు బొందలగడ్డగా ఎలా మారిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రస్తుతం కళ్ల ముందు కనిపిస్తున్న దృశ్యాలను కూడా బీఆర్ఎస్ నేతలు అంగీకరించం లేదన్నారు. ప్రస్తుతం కుంగిన మూడు పిల్లర్లే కాదు, మరో మూడు ప్రాజెక్టుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగానే ఉందన్నారు. తప్పుడు నిర్ణయాలు, తొందరపాటు చర్యలతో రాష్ట్రాన్ని అథోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలకు కొత్త ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదనీ, కేవలం సలహాలు మాత్రమే ఇచ్చే హక్కు మాత్రమే ఉందన్నారు. డిజైన్లు మార్పు పేరుతో గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు దోపిడీ చేసిన కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత దుస్తితికి కారణమని ఆక్షేపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పుడు తొందరపాటు పనులను తాము చేయబోమనీ, అన్నీ ఆలోచించి చిత్తశుద్ధితో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలన్నింటినీ సరిదిద్దుతామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# అప్పల కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లు

## రాబోయే పదేళ్లలో ఖజానాపై రూ.56,310కోట్ల వడ్డీభారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** అప్పల కోసం గత ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి రాబోయే పదేళ్ళలో రూ.56310 కోట్ల వడ్డీభారం వడ్డించింది..మిషన్ భగీరత కార్పొరేషన్‌తో ప్రారంభమై సాగునీటి ప్రాజెక్టుల వరకు ఒక్కొక్కొ ప్రాజెక్టులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ఏడు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో 84090 కోట్లు రుణం తెలంగాణ ప్రభుత్వం తీసుకొంది. సాగునీటి ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వం చేసిన అప్పులు తడిసి మోపడయ్యాయి.

రాబోయే పది సంవత్సరాల్లో 1,35,654 కోట్ల రూపాయలు వడ్డీతో కలిసి చెల్లించాల్సి వుంది. ఇందులో అసలు కోసం 79343 కోట్లు కాగా వడ్డీ కోసం 56310 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 93872 కోట్ల రూపాయలను డిసెంబర్ 23 వరకు వ్యయం చేసింది. ఇందులో ప్రభుత్వం నిధులు 20413రూపాయలు ఖర్చుచేయగా 61665రూపాయలు రుణం తెచ్చారు. రంగారెడ్డి ఎత్తి పోతల పథకంకు కార్పొరేషన్ 7141కోట్లురుణం తెచ్చారు. తెలంగాణ స్టేట్ వాటర్ రిసోర్సెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కారొరేషన్ లిమిటెడ్ ద్వారా 15284కోట్లు రుణాలు తెచ్చి ఇందిరమ్మ వరదకాలువ, దేవాదుల ఎత్తిపోతపథకం, సమ్మక్క సాగర్,సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ ఐదు ప్రాజెక్టుల కోసం రుణం తీసుకున్నారు.సీతారామ ఎత్తిపోతల పథంక కోసం రూ. 5387కోట్లు, సమ్మక్కసాగర్ రూ.1621,దేవాదుల ఎత్తిపోతలకు రూ. 3591కోట్లు, ఇందిరమ్మ కాలువకు రూ. 3669కోట్లు సీతమ్మ సాగర్‌కు రూ.1016కోట్లు అప్పులు చేశారు.

## మిడ్‌మానేరు మీ హయాంలో జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తా!

## మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మిడ్ మానేరు 2014 ముందే పూర్తిచేసినట్లు నిరూపిస్తే తాను రాజీనామా చేసి ఇక రాజకీయాలకు దూరంగా వుంటాని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం సభలో ఇరిగేషన్‌శాఖ ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై ఆయన మాట్లాడుతూ శ్వేతపత్రం సత్యదూరంగా వుందని అన్నారు. మిడ్‌మానేరు కాంగ్రెస్‌హయాంలో పూర్తైయ్యిందని చెప్పడం పెద్ద అబద్ధం అని ఆయన అన్నారు.రూ.775 కోట్లతో మిడ్‌మానేరు పూర్తి చేశామని తెలిపారు. ఇదివైట్‌పేపర్‌కాదు ఫాల్స్‌పేపర్ అని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# 400 కిలోల గంజాయి పట్టివేత

## పోలీసుల అదుపులో ఎనిమిది మంది నిందితులు

## ప్రైవేట్ ట్రావెల్స్‌పై దృష్టి సారిస్తాం

## ప్రయాణికులను చెక్ చేయకుండా ఎక్కించుకోవద్దు

## మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 17; ప్రభాతవార్త:** ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా తరలిస్తున్న400 కిలోల గంజాయిని భద్రాచలం టౌన్ పోలీసులు పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో శనివారం మీడియాకు ఎస్పీ రోహిత్‌రాజు వివరాలను వెల్లడించారు.ప్రైవేట్ ట్రావెల్స్‌పై దృష్టి సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ ట్రావెలర్స్ ఎవరైతే తమ వాహనంలో ఎక్కుతున్నారో వారిని చెక్ చేసిన తర్వాతనే ఎక్కించుకోవాలన్నారు. గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్‌లో వచ్చేవి తెలియకుండా పోతుందని, ఎక్కువగా గంజాయిని ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్‌ల ద్వారా తరలిపోతుందని, పోలీసులకు ట్రాన్స్‌పోర్టర్లు సహకరించాలని అన్నారు. స్టేషన్ల వారీగా ఖాళీ ప్రదేశాల్లో మద్యం, గంజాయి సేవిస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. భద్రాచలం టౌన్ ఎస్సై పీవీఎన్‌రావు సిబ్బందితో శనివారం ఉదయం వేకువజామున ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఆపి తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి బస్సులో నుంచి కిందకు దిగడానికి ప్రయత్నిస్తుండగా వెంటనే పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

పట్టుబడిన నిందితులతోపాటు బస్‌లోనే ఉన్న ఏడుగురు అతని సమీప బంధువులు కలిసి గంజాయిని కలిమెల, మల్కానగిరి, ఒడిశా నుంచి కోలానంద్ అలియాస్ బుజ్జి, బాల్‌రెడ్డి నుంచి 4 క్వింటాళ్ల గంజాయిని తక్కువ ధరకు కొనుగోలుచేసి ఆ గంజాయిని ప్యాకెట్లు తయారుచేసి వాటిని ఎవరు కనిపెట్టకుండా సాధారణ ప్రయాణికులు లాగా నమ్మించి ప్లాస్టిక్, డోర్ మ్యాట్‌లు అమ్మే వాళ్లలా నటిస్తూ గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా భద్రాచలం టౌన్ పోలీసు సదరు వ్యక్తులను అరెస్టు చేశారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.కోటి ఉంటుందని చెప్పారు. పట్టుబడిన వారిలో హర్యానాకు చెందిన జల్జీత్, రవిదాస్, సూరజ్ బాన్, గీన్న, తక్‌దిర్, రాంమోహర్, బజాని, రాజ్‌పతిలను అరెస్టు చేశామన్నారు. యువత మత్తు పదార్థాలను వినియోగించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఎవరైనా మత్తు పదార్థాలను తీసుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# కృష్ణా జలాల్లో న్యాయబద్ధ వాటా సాధనలో బిఆర్ఎస్ విఫలం

## 555 టిఎంసిలు తెచ్చుకోవాలనే సోయిలేని గత పాలకులు

## కెఆర్ఎంబికి ఎట్టి పరిస్థితిలో కృష్ణా బేసిన్ ప్రాజెక్టులు అప్పగించం

## 'తెలంగాణ సాగునీటి పారుదల రంగం-శ్వేతపత్రం'పై లఘు చర్చలో మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** కృష్ణానది జలాల్లో తెలంగాణకు న్యాయబద్దంగా రావాల్సిన వాటాలను సాధించడంలో గత ప్రభుత్వంపూర్తిగా విఫలమైందని, గడచిన పదేళ్ళలోనూ కృష్ణా నదిపై ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని దీంతో దక్షిణ తెలంగాణ జిల్లాలైన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ,ఖమ్మం జిల్లాలకు తీరని అన్యాయం జరిగిందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారను. "తెలంగాణ సాగునీటి పారుదల రంగం–శ్వేతపత్రం"పై జరిగిన లఘు చర్చను ఉత్తమ్ ప్రారంభిస్తూ అంతర్జాతీయ నదిజలాల న్యాయ సూత్రాల ప్రకారం న్యాయబద్దంగా తెలంగాణ కు 555టిఎంసిలు నీటివాటా తెచ్చుకోవాలనే సోయి గత ప్రభుత్వంకు లేకుండా పోయిందని ఆరోపించారు. ఎపికి 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు పంపిణీ చేసినా తెలంగాణ ప్రభుత్వం నోరు మెదపడక మహబూబన్‌నగర్, నల్లగొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల కాడినోటి ముద్దను ఎత్తకొట్టినట్లు అయిందని ఉతమ్‌కుమార్‌రెడి ఆవేదన చెందారు. 2020లో పోతిరెడ్డి పాడును 80వేల కూసెక్కులకు పెంచటంతో పాటు పక్కనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణం చేపట్టేందుకు ఏపి ప్రభుత్వం జివో జారీ చేసినా తెలంగాణ పాలకులు ప్రేక్షకపాత్ర పోషించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు టెండర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్పటి ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేయలేదు.రెండో అపెక్స్ మీటింగ్ బిజి షెడ్యూలు కారణంగా రాలేకపోతున్నానంటూ మీటింగ్ వాయిదా వేయాలని అప్పటి ముఖ్యమంత్రి లేఖరాయడం దక్షిణ తెలంగాణపై గతప్రభుత్వంవైఖరి తెలియజేస్తున్నది. మహబూబ్‌నగర్ రైతు ట్రిబ్యునల్ ఆశ్రయించి స్టే తెచ్చేంతవరకు అప్పటి ప్రభుత్వం నిద్రనటించింది. పోతిరెడ్డిపాడు, సంగమేశ్వర,ముచ్చుమర్రి నుంచి రోజుకు 9.5 టిఎంసిల నీటని ఏపి ఖాళీ చేస్తోంది.శ్రీశైలం జలాశయం నిండకముందే నీళ్ల తరలించుకొని పోయేలా ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కడుతోన్నది. శ్రీశైలం నీళ్ళను మళ్లించి రాయలసీమను రతనాలసీమగా మార్చడానికి ఆనాటి సిఎం ఏపికి సహకరించాడని ఉత్తమ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంఏర్పాటైన తరువాత మొట్టమొదట పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కింద రూ. 27,812కోట్లు ఖర్చుపెట్టినా ఒక్క ఎకరం కొత్త ఆయకట్టును కూడా సాగులోకి రాలేదు. రెండు టిఎంసిలు లిఫ్ట్ చేస్తామని డిజైన్ చేసి చివరకు ఒక టిఎంసికు కుదించారు. 2015 మే 18న గత ప్రభుత్వం కెఆర్ఎంబికి కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులను అప్పగించడానికి సంబందించిన ముసాయిదాకు ఆమోదం తెలిపింది. 6 అక్టోబర్ 2020న ముఖ్యమంత్రిగా కెసిఆర్ హాజరైన జలశక్తి మంత్రి అధ్యక్షతన జరిగిన రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కెఆర్ఎంబి, జిఆర్ఎంబి అధికార పరిధిని కేంద్ర ప్రభుత్వంనోటిఫై చేస్తుందని నిర్ణయించారు. ఉమ్మడి ప్రాజెక్టులను కేంద్రబోర్డుకు అప్పగించేందుకు సమ్మతి తెలిపామని నీటిపారుదలశాఖ కార్యదర్శి స్మితాసబర్వాల్ కెఆర్ఎంబి చైర్మన్‌కు 2023 డిసెంబర్ 1న లేఖరాశారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కెఆర్ఎంబికి ఎట్టిపరిస్థితిలో కూడా కృష్ణాబెసిన్ ప్రాజెక్టులు అప్పగించమని ఉత్తమ్ తెలిపారు.

# భద్రాద్రిలో నేడు ఐటిడిఏ పాలకమండలి సమావేశం

## హాజరుకానున్న డిప్యూటీ సిఎం భట్టి, పలువురు మంత్రులు




**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఆదివారం జరగనుంది. ఐటిడిఏ మీటింగ్ హాల్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఇప్పటికే పాలకమండలి సమావేశానికి సంబంధించి అధికారులు సమాలోచనలు జరిపి తగు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ పాలక మండలి సమావేశానికి డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు హాజరవుతున్నారు. వీరితోపాటు ఖమ్మం జిల్లా ఎంపిలు, ఎమ్మెల్యే, కలెక్టర్‌లు, ఎస్పీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు.

**20 నెలల అనంతరం**

గత ఐటిడిఏ పాలకమండలి సమావేశం 2022 జూలై 8న బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగింది. ఆనాడు ఐటిడిఏ పిఒగా గౌతమ్‌పోట్రూ ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఈసారి భద్రాచలం ఐటిడిఏ పాలకమండలి సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. మూడు నెలలకోసారి సమావేశం జరగాల్సి ఉన్నప్పటికి, 20 నెలల అనంతరం ఐటిడిఏ పాలకమండలి సమావేశం జరగనున్న నేపథ్యంలో పలు అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. 29 మండలాల పరిధిలో విస్తరించి ఉన్న భద్రాచలం ఐటిడిఏ పరిధిలో ఎక్కువ భాగం కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఈసారి గెలిచారు. ఆయా ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ పాలకమండలి సమావేశం దృష్టికి వారు తేనున్నారు.

**ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు**

ఐటిడిఏ పాలకమండలి సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ పర్యవేక్షించారు. వివిధ శాఖల యూనిట్ అధికారులతో రివ్యూ సమావేశం జరిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసారి ఐటిడిఏ సమావేశపు హాల్లోనే పాలకమండలి సమావేశం జరిపేందుకు నిర్ణయించినట్లు తెలిసింది.

## సభలోకి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ టెక్నిషియన్ ప్రవేశంపై హరీశ్‌రావు అభ్యంతరం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ టెక్నిషియన్ ను సభలో కూర్చోపెట్టడం సరికాదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హాశ్‌రావు అభ్యంతరం తెలిపారు. శాసనసభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసే సమంలో గతంలో కెసిఆర్ మాత్రమే ఒంటరిగా చేశారని టెక్నిషన్ సభలో కాకుండా బయట కూర్చొబెట్టారని ఆయన గుర్తుచేశారు. శాసనసభ సమావేశ మందిరంలోకి సభ్యులు మినహా ఎవరికి ప్రవేశంలేదని ఆయన అన్నారు. ప్రత్యేక పరిస్థితిలో అడ్వకేట్‌జనరల్ అభిప్రాయం సలహాలు తీసుకోవడానికి పిలుస్తారని వారికి కూడా ప్రత్యేకంగా ఒకసీటు వేస్తారని ఆయన తెలిపారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం ఇస్తూ స్పీకర్ అనుమతి సాంకేతికనిపుణుడిని తీసుకొచ్చామని అన్నారు. ఆయన సభలో ఉండటం హరీష్‌రావు, పల్ల రాజేశ్వరరెడ్డి, కడియంశ్రీహరి, సునీతాలక్ష్మారెడ్డి, ప్రశాంతరెడ్డి నిలుచొని అభ్యంతరం తెలిపారు.

# దేశానికి ఆదర్శంగా ఉండేలా కులగణన

## అందరి సలహాలు, సూచనలతో ముందుకెళ్తాం : మంత్రి పొన్నం

**మీడియా పాయింట్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కులగణనపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం జరిగిందని, ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కులగణనకు సహకరించిన పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. బలహీనవర్గాలు, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలనేది ప్రభుత్వ ఆలోచన అని దేశానికి ఆదర్శంగా ఎండేలా కులగణన తీర్మానం పొందిందని అన్నారు. తీర్మాణంపై గత బిఆర్ఎస్ బిసి మంత్రి గంగుల కమలాకర్ సభను తప్పుదోవ పెట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

**కాళేశ్వరం పేరిట గారడీ : మాజీ మంత్రి హరీశ్‌రావు**



అరు గ్యారంటీలు అమలు చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట కాంగ్రెస్ నేతలు గారడి చేస్తున్నారని మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈమేరకు శనివారం శాసనసభ నిరవదిక వాయిదా పడ్డ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీమంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. నీటిపారుదలశాఖపై శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రం పూర్తిగా తప్పుల తడకని మండిపడ్డారు. అదివైట్ కాదు ..ఫాల్స్ పేపర్ అని వ్యాఖ్యానించారు. వాటిలోని తప్పులు ఎత్తిచూపితే ప్రభుత్వం నుంచి సమాధానం లేదన్నారు. శాసనసభలో మమ్ముల్ని ఇరికించబోయి కాంగ్రెస్ నేతలు బోల్తా పడ్డారు.

# హరీశ్ కలెక్షన్ బాయ్

## ఆయనది పోస్ట్‌మాన్ డ్యూటీ

### కెసిఆర్ వసూలు చేయమంటే డబ్బులు వసూలు చేస్తారు: మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** మా ఖర్మ కలెక్షన్ భాయ్ చెబితే వినాల్సి వస్తోంది. హరీష్‌రావుది ఏముంది...ఈయనో పోస్ట్ మ్యాన్ ..కేసీఆర్ వసూలు చేయమంటే పైసలు వసూలు చేస్తారు. చీఫ్ ఇంజనీర్ కేసీఆరే అన్నింటికీ కారణం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సెటైర్లు వేశారు. శాసనసభలో శనివారం ఇరిగేషన్ శ్వేతపత్రంపై చరిగిన చర్చలో బీఆర్ఎస్ సభ్యుడు హరీష్‌రావు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించిన మంత్రి కోమటిరెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాకు వారు చేసిందేమి లేదన్నారు. బ్రాహ్మణ వెల్లెంల, ఉదయ సముద్రం ప్రాజెక్టులకు 100 సార్లు నిధులు అదిగామని, కానీ గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆరోపించారు. రూ. 200కోట్లు పెడితే లక్ష ఎకరాలకు నీళ్లు వచ్చేవని తెలిపారు. రూ. 350 కోట్లతో పిల్లాయిపల్లి కాల్వ చేపట్టామన్నారు. ఎమ్మెల్యేలు పంచుకొని నిధులు స్వాహా చేశారన్నారు. దీనిపై స్పందించిన హరీష్‌రావు మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలని, ఆధారాలుంటే చూపాలని నిలదీశారు. కోమటిరెడ్డి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## హోంశాఖ కేటాయింపులు, ఖర్చులపై కాగ్ ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ప్రభుత్వ విభాగాలకు సర్కారు కేటాయింపులు, ఇందులో ఆయా విభాగాలు చేస్తున్న ఖర్చులపై సునిశిత విమర్శలు చేస్తూ ఎ లా మెరుగుపడాలనే దానిపై కాగ్ వెల్లడించే నివేదిక గత ఏడాదికి సంబంధించి హోంశాఖపైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. హోం శాఖకు కేటాయింపులు అరకొరగా వున్నాయని, ఇందులో కూడా సరిగ్గా ఖర్చులు చేయలేదని కాగ్ వెల్లడించింది. హోం శాఖకు గత ఏడాది 24 వేల కోట్ల రూపాయలు కావాలని కోరగా సర్కారు 6425 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, ఇక ఇందులో రూ.4674 కోట్ల ను ఖర్చు చేయలేక పోవడంతో ఈ నిధులు వెనక్కు వెళ్లాయని కాగ్ పేర్కొంది. పోలీసు స్టేషన్లలో మహిళకు టాయ్‌లెట్ల నిర్మాణం కోసం రూ. 20కోట్లు మంజూరు కాగా ఈ నిధులను కూడా ఖర్చు చేయలేక పోయారని కాగ్ వెల్లడించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతోపాటు స్పెషల్ పోలీసు తదితర విభాగాల నిధులు సవ్యంగావాడలేదని, చాలాచోట్ల నిధులు అలాగే వుండడం సరైంది కాదని కాగ్ పేర్కొంది.

## 2008 డిఎస్సీలో మెరిట్ అభ్యర్థులను సెకండరీ టీచర్లుగా నియమించాలి

### సిఎంకు చాడ వెంకట్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** 2008 డీఎస్సీలో మెరిట్ అభ్యర్థులను సెకండరీ టీచర్లుగా నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి శనివారం లేఖ రాశారు. 2008 డీఎస్సీ నోటిఫికేషన్‌లో మెరిట్ సాధించిన అభ్యర్థులు తమ ఉద్యోగాల కొరకు సుదీర్ఘంగా వినతిపత్రాలు ఇస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇదే డీఎస్సీలో ఉన్న వారికి కోర్టు ఇచ్చిన డైరక్టన్ ప్రకారం రాష్ట్రం విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు చేపట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా 2008 డీఎస్సీ మెరిట్ అభ్యర్థులను సెకండరీ టీచర్లుగా గుర్తించాలని వారికి ఉద్యోగాలు ఇవ్వాలని పలుమార్లు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తూ మరోవైపు కోర్టుచుట్టూ తిరుతుతున్నారని చాడ వెంకట్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

ఇందులో కొంత మంది ఇప్పటికే వయోపరిమితి కూడా దాటిపోయారని వారందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గౌరవ హైకోర్టు కూడా డీఎస్సీ 2008 మెరిట్ అభ్యర్థులను సెకండరీ టీచర్లుగా నియమించాలని మధ్యంతర తీర్పును ఈ నెల 8న వెలువరించిందని గుర్తు చేశారు.

# బిజెపితో బిఆర్ఎస్ పొత్తు?

**ఆచితూచి అడుగులు వేస్తున్న బిఆర్ఎస్**

**నేతల మధ్య భిన్న స్వరాలు**

**గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి ఓట్ల శాతం కాంగ్రెస్‌కంటే తక్కువ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఎన్నికల వేడి మొదలైంది. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తామని ధీమాను వ్యక్తం చేస్తుంది. ఈ క్రమంలో ఏ అవకాశాన్ని కూడా వదులుకునేందుకు సిద్దంగా లేదు. ఇలాంటి క్రమంలో రాష్ట్రంలో ఉన్న 17 స్థానాలలో 10 స్థానాల కంటే ఎక్కువ గెలువాలన్న లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు అడ్డుకట్ట వేయాలంటే బిఆర్ఎస్‌తో పొత్తుపై ఆచితూచి అడుగులు వేస్తుంది. అయితే బిఆర్ఎస్‌తో పొత్తు విషయంలో బిజెపిలో భిన్న స్వరాలు వినిపస్తున్నారు. పొత్తుపై పలువురు నేతలు సానుకూలంగా స్పందిస్తే, మరికొంత మంది నేతలు పొత్తుతో నష్టపోతామని అంటున్నారు. పొత్తుల విషయంలో రెండు పార్టీలు బహిరంగంగా స్పష్టత ఇవ్వడం లేదు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కలిసి పోటీచేస్తే ఎక్కువ సీట్లు సాధిస్తామా? ఒంటరిగా పోటీ చేస్తే ఎక్కువ సీట్లు సాధిస్తామా అన్న అంశాలపై ఇరు పార్టీల నేతల దృష్టిసారించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్‌లు పోటాపోటీగా అభ్యర్థులను బరిలో దిగారు. పలుస్థానాలలో బిజెపి రెండో స్థానంలో ఉంది. బిజెపి కారణంగానే పలు స్థానాలలో బిఆర్ఎస్ ఓడిపోయింది. ఇక ఓటింగ్ శాతం పరిశీలిస్తే బిజెపి, బిఆర్ఎస్ లకు సంబంధించిన ఓట్లు కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువగా వచ్చాయి.

కాంగ్రెస్‌కు 39.40శాతం, బిఆర్ఎస్‌కు 37.35 శాతం, బిజెపికి 13.90శాతం, ఎంఐఎంకు 2.22శాతం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశం ఉందని పలువురు బిజెపి నేతలు పేర్కొంటున్నారు. కానీ మరోవర్గానికి బిజెపి నేతలు పొత్తులను వ్యతిరేకి స్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీతో పొత్తు అవసరం లేదని, బిఆర్ఎస్ కంటే ఎక్కువ స్థానాలు గెలుస్తామన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఓటు బ్యాంకు పెరిగిందని, పార్లమెంటు ఎన్నికల్లో సైతం అనుకున్న సీట్లను సాధిస్తామన్నారు. బండి సంజయ్‌కు మరికొంత మంది నేతలు సైతం మద్దతు పలికారు. పొత్తు వల్ల నష్టపోతామని కేంద్ర నాయకత్వానికి, రాష్ట్ర నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. బిఆర్ఎస్‌పై వ్యతిరేకత ఉందని, ఈ వ్యతిరేకతతో నష్టం జరిగే అవకాశం ఉందని బిజెపి నేతలు కేంద్ర నాయకత్వానికి సూచిస్తున్నారు. బిఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకత, అవినీతి ఆరోపణల ఉన్న నేపథ్యంలో పొత్తు పెట్టుకోవడం మంచి పరిణామం కాదని, ఆశించిన స్థాయిలో ఫలితం ఉండదన్నారు. అంతేకాకుండా ఈ సారి ఎన్నికల్లో బిఆర్ఎస్ రెండు సీట్లు కూడా గెలిచే అవకాశం లేదని వివిధ సర్వేలు పేర్కొంటున్నారు. గత ఎన్నికల్లో బిజెపి, మోడి చరిష్మాతో ఓట్లు సాధించామని, ఈ సారి ఎన్నికల్లో కూడా అదే పనిచేస్తుందని పలువురు నేతలు అంటున్నారు. పొత్తు విషయంలో బిజెపిలోని మరో వర్గం నేతలు బిఆర్ఎస్ పొత్తు ద్వారా ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అయితే బిఆర్ఎస్‌తో అవగాహన మరింత సీట్లు గెలిచే అవకాశం ఉందని రాష్ట్రానికి చెందిన అనుకూల వర్గ నేతలు అధిష్టానానికి సూచించినట్లు తెలిసింది.

# జిహెచ్ఎంసిని సందర్శించిన అండమాన్ నికోబార్ పోర్ట్ బ్లెయిర్ మున్సిపల్ బృందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ పేర్కొన్నారు. అండమాన్ నికోబార్ పోర్టు బ్లెయిర్ మున్సిపల్ బృందం శానిటేషన్ బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేసేందుకు శనివారం హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న ఆయా కార్యక్రమాల గురించి అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అధ్యయనానికి వచ్చిన బృందంతో కమిషనర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరాభివృద్ధికి పారిశుధ్య నిర్వహణతో పాటు పచ్చదనాన్ని పెంచడం, టౌన్‌ప్లానింగ్, క్లీనన అండ్ గ్రీన్ సిటీగా రూపొందించే దిశగా దృష్టిసారించామన్నారు.

ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నగర అభివృద్ధికి చేపట్టిన ఆయా కార్యక్రమాలను అదికారులు పోర్టు బ్లెయిర్ మున్సిపల్ బృందానికి వివరించారు. ఈ సందర్భంగా పలు అంశాలను బృందానికి కమిషనర్ వివరించారు. అనంతరం పోర్టు బ్లెయిర్ కౌన్సిల్ బృందం జవహర్‌నగర్‌లో డంపింగ్‌యార్డు పరిశీలనకు వెళ్లారు.

హైదరాబాద్ నగరంలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం నగరంలో చేపట్టిన వివిద అభివృద్ధి కార్యక్రమాలకు బాగున్నాయని పోర్టు బ్లెయిర్ కౌన్సిల్ బృందం కితాబిచ్చింది.

ఈ కార్యక్రమంలో ఈఎన్‌సి జియాఉద్దిన్, సిఈ దేవానంద్, అదనపు కమిషనర్‌లు సరోజ, డా.సునంద, పోర్టబ్లెయిర్ కౌన్సిల్ టీం కో ఆర్డినేటర్ గణేషన్, వైస్ చైర్ పర్సన్ పద్మనాభం, కౌన్సిలర్లు సోమేశ్వర్‌రావు, వసంత, జోగారావు, లక్ష్మిగణేషన్ కరుణానిధి, రాజేష్‌రాం, రాజేష్‌పాల్, గోవిద్, సుదీప్ రాయ్‌వర్మ, అబ్దుల్ ఇస్తాం, డి.రాధిక, వెత్రివేలు, సుజిత్ బాలన్, ధీరజ్‌రాలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై అభ్యంతరం వ్యక్తం చేశా

## పునరాలోచించాలని కెసిఆర్‌ను కోరా: మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీలో మంత్రిగా ఉన్నప్పుడే కాళేశ్వరం ప్రాజెక్టు వయబిలిటి కాదని నాటి సిఎం కెసిఆర్‌కు చెప్పానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. గడచిన తొమ్మిదేళ్లు రాష్ట్రంలో వర్షాలు బాగా కురవడం వల్ల భూగర్భజలాల మట్టం బాగా పెరిగాయని, అందువల్ల పంటలు బాగా పండాయని వరి ధాన్యం దిగుబడి కూడా పెరిగిందన్నారు. శనివారం శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తొమ్మిదేళ్లలో 18 లక్షల బోర్లు కొత్తగా వేశారని, ఒక్కోబోరు వల్ల నాలుగు ఎకరాలకు సాగునీరు అందిందని అనుకున్నా..,40 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని, మొత్తం దిగుబడి కాళేశ్వరం వల్ల కాదని తుమ్మల వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పార్టీలతో చర్చించి సాగునీటి ప్రాజెక్టులపై ముందుకుపోతారని అన్నారు.

# కాళేశ్వరం లోపాలన్నీ హరీశ్‌కు తెలుసు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలన్నీ నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావుకు తెలుసునని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగి పోయిన 45 రోజుల వరకు కూడా బిఆర్ఎస్ అపద్ధర్మ ప్రభుత్వం ఉందని, అప్పుడే మరమ్మతులపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మరమ్మతులు చేపట్టిన తర్వాత జరగరానిది జరిగితే తమ ప్రభుత్వాన్ని ఇరికించడంలో భాగంగానే పునరుద్ధరణపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడైనా కాళేశ్వరం లాంటి కటాఫ్ వాల్స్, దయాఫ్రం ఉందా ? అని పొంగులేటి ప్రశ్నించారు.

# ఎటిఎంగా సాగునీటి ప్రాజెక్టులు

**సాగునీటి ప్రాజెక్టులకు నీళ్లు, రూ. వేల కోట్ల నిధులు ఎలా తెస్తారో చెప్పండి?**

**మేడిగడ్డ కుంగుబాటుపై ఏ విచారణనైనా చేపట్టండి: అక్బరుద్దీన్ ఓవైసి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్న పార్టీలకు సాగునీటి ప్రాజెక్టులు ఎటిఎంలుగా మారాయని ఎంఐఎం పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటు అక్రమాలపై ఏ విచారణనైనా చేపట్టాలని డిమాండ్ చేశారు. అయితే, పెద్దవాళ్ల వివాదంలో చిన్నవాళ్లే బలవుతారని హెచ్చరించారు.

తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కూడా మేడిగడ్డను సందర్శించిన బృందంలో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, చేపట్టబోయే ప్రాజెక్టులకు నీరుందా ? వాటి నిర్మాణానికి ఆర్థిక వనరులు ఉన్నాయా? ఉంటే ఎలా సేకరిస్తారు ? ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ ఎంత అవసరమవుతుంది ? విద్యుత్ కొనుగోలుకు ఎంత మొత్తం నిధులు అవసరమవుతాయి ? ప్రాజెక్టుల కింద ఎన్నెకరాలు ముంపుకు గురవుతాయి ? ఐదేళ్లలో రూ. 77,369 కోట్ల రుణాలు ఎలా చెల్లిస్తారు? పెద్ద మొత్తంలో నిధులు ఖర్చవుతున్నాయని, ఆయితే, ప్రయోజనం ఎంత వరకు ఉంటుంది ? రాష్ట్రం ప్రగతి ఎంతవరకు సాధ్యం ? అని ప్రశ్నలు కురిపించారు.

ఈ వర్షాకాలం వచ్చే వరకు మేడిగడ్డను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని అక్బరుద్దీన్ కోరారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన విధంగా ఉచిత విద్యుత్‌కు రూ. 12 వేల కోట్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు రూ. 4,800 కోట్లు, కాళేశ్రరం నిర్వహణకు రూ. 10,375 కోట్లు, ఇతర ఖర్చులు మొత్తం రూ. 32,174 కోట్లు ఎలా సమకూర్చుతారో చెప్పాలని అక్బరుద్దీన్ డిమాండ్ చేశారు.

**నల్గొండను పట్టించుకోలేదు : బాలూ నాయక్**

గత పదేళ్లుగా కెసిఆర్ సర్కార్ నల్గొండ జిల్లాపై తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిఇంచారని కాంగ్రెస్ సభ్యులు బాలూనాయక్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మొదలుబెట్టిన ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పట్టించుకోలేదని విమర్శించారు.

ఎస్ఎల్‌బిసిలో కేవలం 10 కిలోమీటర్లు పూర్తి చేస్తే అత్యంత వెనుకబడిన దేవరకొండ, మునుగోడు తదితర ప్రాంతాలు సస్యశ్యామలం అయ్యేవని చెప్పారు.

డిండి ప్రాజెక్టును పూర్తిగా మరచి పోయారని అందుకే నల్గొండ ప్రజలు బిఆర్ఎస్‌కు బుద్ధిచెప్పారని తెలిపారు.

**కెసిఆర్ 80 వేల పుస్తకాలు చదివి లాభం లేదు: వివేక్ వెంకటస్వామి**

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 80 వేల పుస్తకాలు చదివానని అంటారని, కానీ, కాళేశ్వరంను మాత్రం ముంచేశారని కాంగ్రెస్ సభ్యుడు వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. కాళేశ్వరం వైఫల్యానికి కేసిఆర్‌దే బాధ్యత అని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నేత జి వెంకటస్వామి నాటి సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డిపై ఒత్తిడి తెచ్చి ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు తుమ్మిడిహట్టి వద్ద శంకుస్థాపన చేయించారని సిఎం రేవంత్ రెడ్డి చెప్పడం సంతోషించదగ్గ విషయమన్నారు.

**తప్పిదం జరిగింది - సరిదిద్దండి : పల్లా రాజేశ్వరరెడ్డి**

కుంగుబాటుకు గురైన మేడిగడ్డ ప్రాజెక్టు పునరుద్ధరణ పనులను వర్షాకాలం వచ్చేలోగా పూర్తి చేయాలని బిఆర్ ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తప్పిదం జరిగింది ...నష్టం జరిగింది...సరిదిద్దాలని ఆయన అంగీకరించారు. తమ పార్టీకి కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే కాళేశ్వరం అంచనా వ్యయం ఎలా పెరిగిందో చూపిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కేవలం 90 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు వచ్చిందని ఆరోపించడం సరికాదని, 16 లక్షల ఎకరాలు స్థిరికరణ జరిగిందని సమర్థించు కున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాగ్ తప్పుబట్టడం ..అదేం.. వేదం కాదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ వైఖరి చూస్తుంటే మేడిగడ్డను పునరుద్ధరిస్తారని అనుకోవడం లేదని పల్లా రాజేశ్వరరెడ్డి అనుమానం వ్యక్తంచేశారు.

**కాళేశ్వరంను వదిలేస్తే ఎలా ? : కూనమనేని**

కాళేశ్వరం ప్రాజెక్టును వదిలేయవద్దని సిపిఐ సభ్యుడు కూనమనేని సాంబశివరావు ప్రభుత్వానికి సూచించారు. కూలటంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సీతారామప్రాజెక్టు, సీతమ్మసాగర్ ,దేవాదులతో పాటు తక్కువ మొత్తంలో పూర్తయ్యే ప్రాజెక్టులను చేపట్టాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

# జిహెచ్ఎంసిలో ఫీల్డ్ అసిస్టెంట్ అరాచకాలు!

## ఒక్కో ఉద్యోగి నుంచి రూ.500 వసూలు...రూ.1000 వసూలు

### జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ వెంకటేశన్ ముందు వాపోయిన ఉద్యోగులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి)లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుల నుంచి కొందరు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న విషయం బయటకు వచ్చింది. ఒక్కొక్క పారిశుధ్య కార్మికుడి నుంచి రూ.500 నుంచి రూ.1000 వరకు వసూళ్లకు పాల్పడుతున్నారని ఉద్యోగులు జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ వెంకటేశన్ ముందు వాపోయారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, ఆరోగ్య సమస్యలతో ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్తే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ రోనాల్డ్‌రోస్, అదనపు కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అనుదీప్ సమక్షంలో జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ వెంకటేశన్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల సమస్యలు, జిహెచ్ఎంసి నుంచి అందుతున్న సదుపాయాలు, జీవిత భీమా, పిఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పారిశుధ్య కార్మికులు వాస్తవ పరిస్థితిని వివరించే ప్రయత్నం చేశారు. తమ జీతాల్లో నుంచి నెలనెల బలవంతంగా వసూళ్లకు పాల్పడతున్నారని, అత్యవసరంగా ఉండి ఒక రోజు పనికిరాకపోయినా వెయ్యి రూపాయలు కోత విధిస్తున్నారని ఆయన ముందు కార్మికులు వాపోయారు.

# భారీ నష్టాల్లో కూరుకుపోయిన టిఎస్ఆర్టీసి

**గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణం**

**నష్టాల నివారణకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణలో విఫలం**

**నివేదికలో నిగ్గు తేల్చిన కాగ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** గత తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన నిర్లక్ష్య వైఖరి కారణంగా టీఎస్ఆర్టీసీ భారీ నష్టాల్లో కూరుకుపోయిందని కాగ్ పేర్కొంది.

2021 22 ఆర్థిక సంవత్సరానికి గాను సమర్పించిన కాగ్ నివేదికలో ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ఆరు ప్రజా రవాణా పబ్లిక్ సెక్టార్ రంగాలలో హైదరాబాద్ మెట్రో రైల్‌తో కలిపి ఒకటైన టీఎస్ఆర్టీసీ భారీ నష్టాలను చవిచూడటంతో పాటు సంస్థ ఆస్తులు కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. సంస్థకు భారీ స్థాయిలో నష్టాలు రావడంతో ప్రజా రవాణా రంగంలో కీలకంగా ఉన్న టీఎస్ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని స్పష్టం చేసింది. 2021 22 ఆర్థిక సంవత్సరానికి గాను టీఎస్ఆర్టీసీ మొత్తంగా రూ.1,986 కోట్ల నష్టాన్ని మూటగట్టుకుంది.

దీంతో సంస్థకు గతంలో వచ్చిన నష్టాలు కలుపుకుని ఆ మొత్తం రూ.9240 కోట్లకు చేరింది. దీంతో గత ప్రభుత్వం సంస్థను నష్టాల నుంచి గట్టెక్కించేందుకు గాను కేవలం రూ. 269 కోట్లను సాయంగా అందించగా వాటిలో రూ.102 కోట్లను వడ్డీలను తిరిగి చెల్లించడానికి రుణాల రూపంలో టీఎస్ఆర్టీసీకి సమకూర్చిందని పేర్కొంది. కాగా, ఆర్టీసీ యాజమాన్యం వాహనాల రిజిస్ట్రేషన్, లైఫ్ ట్యాక్స్ వంటి పన్నుల చెల్లింపులు భారీ మొత్తంగా పెరిగిన కారణంగా వీటి చెల్లింపులకు సంబంధించి నికర నష్టం సమకూరింది.

## రవాణా శాఖలో భారీ ప్రక్షాళన

### అన్ని స్థాయిల్లో అధికారులు, ఉద్యోగుల బదలీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖలో భారీ ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొట్టమొదటి సారిగా ప్రతీ అధికారి బదిలీ కోసం రవాణా శాఖ ప్రత్యేక జీవోలను విడుదల చేసింది. ఇందులో భాగంగా అన్ని స్థాయిల్లో అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తంగా 150 మంది ఎంవీఐలు, 23 మంది ఆర్టీవోలు, ఏడుగురు డీటీవోలను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

**12 మంది అదనపు ఎస్పీల బదలీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 12 మంది అదనపు ఎస్పీలను బదిలీ చేస్తూ డిజిపి రవి గుప్తా శనివారం నాడు ఆదేశాలు జారీ చేశారు. ఇంతకు ముందు 39 మంది అదనపు ఎస్పిలను, 180 మంది డిఎస్పిలను బదిలీ చేయడం తెలిసిందే. తాజాగా మరో 12 మంది అదనపు ఎస్పీలు బదిలీ అయ్యారు.

# రిపేర్లు చేయించరేమో!

>> రని, అందులో తుమ్మల కూడా సభ్యులుగా ఉన్నారని గుర్తు చేశారు. అనేక విశ్లేషణలు, మీటింగ్‌ల తర్వాతే రీ ఇంజనీరింగ్‌కు వెళ్లాల్సి వచ్చిందన్నారు. నిజానికి ప్రాజెక్టు మార్చాలని అనుకోలేదని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడేళ్లలో ఎటువంటి అనుమతులు సాధించలేదన్నారు. మహారాష్ట్రతో ఒప్పందంకానీ, సీడబ్ల్యూసీ అనుమతులు కానీ లేవన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన నాలుగు రోజుల్లోనే ప్రాణహిత ప్రాజెక్టుకు జాతీయ హోదా కోరామని చెప్పారు. మహారాష్ట్రతో అనేక సంప్రదింపులు చేశామని, గతంలో మహారాష్ట్ర సిఎం ఎపికి లేఖ రాసి ఈ ప్రాజెక్టు సాధ్యం కాదు. చేసే ఖర్చు వృధా అవుతుందని చెప్పారని గుర్తు చేశారు. అయినా పట్టించుకోకుండా ముందుకు వెళ్లి నీళ్లులేని చోట ప్రాజెక్టుకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. 2007నుంచి 2014 దాకా కేంద్రంలో, ఏపీలో, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయని, కనీసం అగ్రిమెంట్ కూడా చేయలేకపోయారని మండిపడ్డారు. మీరు అధికారంలో ఉన్నారు. మేం తప్పు చేస్తే విచారణ జరపండి..చర్యలు తీసుకోండి అని సవాలు విసిరారు.

ఉమ్మడి పాలనలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు నీళ్లివ్వలేదు. మా పాలనలో పొలాలకు నీళ్లెలా వచ్చాయి..అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకింద ఆయకట్టు తక్కువగా వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, మీరిచ్చిన నివేదికలోనే 20లక్షల ఎకరాలకు నీరందని గుర్తు చేశారు.

1963లో శంకుస్తాపన చేసిన ఎస్సారెస్పీకి 11 ఏళ్ల తర్వాత ఆయకట్టు 25వేల ఎకరాలని, నాగార్జునసాగర్‌కు 1955లో ఫౌండేషన్ వేస్తే 12 ఏళ్ల తర్వాత 98వేల ఎకరాలకు నీళ్లిచ్చారని, 30ఏళ్ల తర్వాత పూర్తి ఆయకట్టుకు నీళ్లొచ్చాయన్నారు. 1984 2014 వరకు 30ఏళ్లలో కల్వకుర్తి ద్వారా నీరిచ్చింది 13వేల ఎకరాలేనని అన్నారు. 2001లో దేవాదుల చంద్రబాబు ప్రారంభిస్తే 2014 వరకు 45వేల ఎకరాల ఆయకట్టేనని తెలిపారు. కాళేశ్వరం విషయంలో తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కాగ్ నివేదిక మీద కాంగ్రెస్ మాట్లాడితే సెల్ఫ్ గోలేనని చెప్పారు.

చంద్రబాబు కాగ్ నివేదికను అశాస్త్రీయం అన్నారని, వైఎస్ కాగ్‌కు ప్రభుత్వ విధానాలపై తప్పుపట్టే అధికారం లేదన్నారని, కిరణ్‌కుమార్‌రెడ్డి కాగ్ బైబిల్, ఖురాన్, భగవద్గీత కాదన్నారని, మాజీ ప్రధాని మన్మోహన్ కూడా కాగ్ నివేదిక తప్పుల తడక అన్నారని గుర్తు చేశారు. కాగ్‌కు ప్రామాణికత లేదన్నారని తెలిపారు.

మీ ఖర్చు వృధా కాకుండా మేము చేశామని, రంగారెడ్డి జిల్లాలో 6లక్షల ఎకరాలకు నీళ్లొచ్చేలా పాలమూరు రంగారెడ్డిని మొదలు పెట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యాప్కోస్ చెబితేనే మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించినట్లు చెప్పారు. మేడిగడ్డకు కావాలనే రిపేర్లు చేయడంలేదని, రాజకీయాలు చేస్తే తెలంగాణ సమాజం నష్టపోతుందన్నారు.

2005లో ఇంజనీర్లు పాలమూరు పథకంపై నివేదిక ఇచ్చారని, ప్రారంభించిన తర్వాత ఎపి గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లిందని చెప్పారు. మేము కొట్లాడి ఆరు రకాల అనుమతులన్నీ తెచ్చుకున్నామని, ప్రాజెక్టుల వారీగా నీళ్లు ఇచ్చేలా సెక్షన్ 3 సాధించామన్నారు. ఆరు నెలల్లో నీటి వాటా వచ్చేలా మీరు వాదనలు వినిపించండి. 299కాదు. 600టీఎంసీలకుపైగా తెచ్చుకునే అవకాశం ఉందన్నారు.

## అప్పుపై వడ్డీ అడిగిన మేనత్తను చంపిన అల్లుడు

### పోలీసులకు లొంగిపోయిన నిందితుడు

**హైదరాబాద్ (వనస్థలిపురం), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** స్వంత మేనత్తను ఇటుక రాయితో కొట్టి దారుణంగా హత్య చేసిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం, చెర్లపల్లికి చెందిన ఎరుకల సత్తయ్య (50), భార్య లక్ష్మమ్మ(49)తో కలిసి నగరానికి వచ్చి ఇంజపూర్‌లో స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు కుమారులు రాజు, కిరణ్‌కుమార్‌లతో కలిసి ఒకే ఇంట్లో నివాసముంటున్నారు. లక్ష్మమ్మ అన్న, కుమారుడైన మాదగోని రాజు(25) ఇంజాపూర్ సమీపంలోని చెరువుకట్ట కింద నివాసముంటున్నారు. కొన్నినెలల క్రితం మేనత్త లక్ష్మమ్మ అల్లుడు రాజుకు కొంత నగదు ఇచ్చింది. తిరిగి నగదును రాజు అత్త లక్ష్మమ్మకు ఇచ్చాడు. ఇదిలా ఉండగా శనివారం మధ్యాహ్నం సమయంలో రాజు తన మేనత్త ఇంటికి వచ్చాడు. లక్ష్మమ్మ తనకు వడ్డీ డబ్బులు ఇవ్వాలని అడగడంతో రాజు అక్కడే ఉన్న సిమెంట్ ఇటుక రాయితో ఆమె తలపై గట్టిగా కొట్టడంతో ఆమె తల పగిలి అక్కడికక్కడే మృతి చెందింది.

# కామారెడ్డి ఆసుపత్రి ఘటనలో వైద్యులపై సస్పెన్షన్ ఎత్తేసిన ప్రభుత్వం

## ముగ్గురిపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ డిఎంఇ ఉత్తర్వులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలో జరిగిన ఘటనకు బాధ్యులను చేస్తూ వైద్యులు, నర్సింగ్ అధికారిపై జారీ చేసిన సస్పెన్షన్‌ను ఎత్తేస్తూ వైద్య విద్య సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ఐసీయూలో ఉన్న రోగిని ఎలుక కరవడంతో రోగి చేతివేళ్లకు గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై విచారణ జరిపిన అనంతరం ఆసుపత్రిలో ఐసీయూకి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వైద్యులు డాక్టర్ వసంత్ కుమార్‌ను, డాక్టర్ కావ్య, నర్సింగ్ ఆఫీసర్ జి మంజులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యుల సంఘం నేతలు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకి వైద్యులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తేయాలని కోరారు. దీంతో ప్రభుత్వం విచారణ కమిటీ నివేదిక అందిన తరువాత నిర్ణయం తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. నివేదికను పరిశీలించిన అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో వైద్యులు, నర్సింగ్ అధికారిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తేస్తూ డీఎంఈ డాక్టర్ బి త్రివేణి ఉత్తర్వులు జారీ చేశారు.


లేటెస్ట్ మూవీ పిక్: 'భీమా' లో గోపీచంద్



న్యూ ఫోటో లుక్: సమంతరూత్ ప్రభు

# 'పుష్ప ది రైజ్'కు మరో అరుదైన గౌరవం
## బెర్లిన్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఇండియా సినిమాగా ప్రదర్శన



అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇండియా సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌కు దక్కిన విషయం తెలిసిందే. ఈసందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ఇటీవల బెర్లిన్ 74వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు జర్మనీకి చేరుకున్నారు. ప్రస్తుతం ఐకాన్ స్టార్ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో ఉన్నారు.. కాగా ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్ .. ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే.. 2021 బిగ్గెస్ట కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలవటంతో పాటు, తనకు జాతీయస్థాయి అవార్డును తెచ్చి పెట్టిన చిత్రంగా నిలిచింది.. దీంతో దీనికి సీక్వెల్‌గా పుష్ప2 ద రూల్.. చిత్రంపై భారీ అంచనాలు పెరిగాయి.. ఆగస్టు15న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అయితే తాజాగా బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌గా పుష్ప ది రైజ్ చిత్రాన్నిస్పెషల్ స్క్రీనింగ్ చేశారునిర్వాహకులు..దీంతో పుష్ప ది రైజ్‌కు దక్కిన అరుదైన గౌరవంతో ఐకాన్ స్టార్ అభిమానులు ఆనందంలోఉన్నారు.

# రాజేంద్రప్రసాద్, జయప్రద కాంబినేషన్‌లో 'లవ్ 65' ట్రైలర్

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఒకే సమయంలో చాలా సినిమాలను నిర్మిస్తోంది.. యూనిక్ కంటెంట్‌తో చిన్న నుంచి మీడియం రేంజ్ సినిమాను కూడ రూపొందిస్తున్నారు.. రాజేంద్రప్రసాద్ , జయప్రద ప్రధాన పాత్రల్లో నటించిన లవ్ 65 అటువంటి. సరికొత్త కంటెంట్ ఓరియంటెడ్ మూవీ.. బ్లాక్‌బస్టర్‌లను అందించిన దర్శకుడు విఎన్ ఆదిత్య, టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. శనివారం మేకర్స్ ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదలచేశారు. ఈచిత్రంలో కార్తీక్‌రాజు, స్పందన, క్రిష్, నిహంత్రీరెడ్డి, నారాయణరావు, ప్రదీప్, సాయిశ్రీనివాస్, ప్రీతినిగమ్ నటిస్తున్నారు. అజయ్, సునీల్ ప్రత్యేక పాత్రల్లో కన్పించనున్నారు.. సుధీర్‌చింటూ కథను అందించారు.. లక్ష్మీభూపాల డైలాగులు అందించారు.. త్వరలో ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.



# 'శ్రీరంగ నీతులు' నుంచి లిరికల్ సాంగ్

యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐండెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి.. ఇటీవల విడుదలైన శ్రీరంగనీతులు .. ఈచిత్రం టీజర్ చూసిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా ఇదే ఫీల్ కలుగుతుంది.. టీజర్‌తో అందరి మన్ననలు పొందిన ఈచిత్రం తాజాగా ఈచిత్రం నుంచి వినరా వినరా చెబుతా.. వినరా... ఈ కాలం శ్రీరంగనీతులు అంటూ



కొనసాగే సినిమా టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీమణి సాహిత్యం అందించారు. ఈ పాటకు అజయ్ అరసాడ సంగీతం అందించారు.. వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ఓ గుర్తింపు క్రియేట్ చేసుకున్న సుహాస్, కార్తీక్ రత్నం, రుహానీశర్మన , విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతోంది... ప్రవీణ్‌కుమార్ విఎస్ఎస్ దర్శకుడు.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరావు బల్మూరి నిర్మిస్తున్నారు.. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడారు. ఈ తరం యువత వారి ఆలోచనలను, వారి ఎమోషన్స్ ఏవిధంగా ఉంటున్నాయని అనేది ఈచిత్రంలో ఉండే పాత్రల ద్వారా చూపిస్తున్నామని తెలిపారు. యూత్‌ఫుల్‌ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూనే మనసుకు హత్తుకుంటాయన్నారు. కొత్తదనంతోపాటు పూర్తి కమర్షియల్ అంశాలతో రూపొందిన చిత్రమన్నారు. నిర్మాతమాట్లాడుతూ, నేటియువత ఆలోచనలు, కుటుంబ బంధాలు , ఎంటర్‌టైన్‌మెంట్ ఇలా అన్ని అంశాల కలయితో దర్శకుడు తెరకెక్కించారని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

# 'రవికుల రఘురామ' సాంగ్ లాంచ్

పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'రవికుల రఘురామ'. సినిమా నిర్మాణం పట్ల ఎంతో నిబద్ధత ఉన్న శ్రీధర్ వర్మన సాగి నిర్మాణంలో , ట్యాలెంటెడ్ దర్శకుడు చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో ఈచిత్రం తెరకెక్కుతోంది.. యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్శిఖా జంటగా నటిస్తున్నారు... మంచి వినోదాన్ని అందించే చిత్రం కావాలని నిర్మాత, దర్శకుడు ఎంతో కష్టపడుతున్నారు. దర్శకుడు చంద్రశేఖర్ తన సృజనాత్మకత మొత్తం జోడించి ఈకథకు ప్రాణం పోస్తున్నారు. అలాగే హీరో, హీరోయిన్లు



మంచిపెర్ఫామెన్స్ అందిస్తున్నారు. వీరందరితోపాటు ఈచిత్రానికి సంగీత దర్శకుడిగా సుకుమార్ పమ్మి అద్భుతమైన పాటలు అందిస్తున్నారు. తన సంగీతాన్ని ఈచిత్రానికి ఒక సోల్‌గా మార్చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి చందమామే.. అనే బ్యూటిఫుల్ మెలొడీసాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ లిరికల్ వీడియోను క్రేజీ డైరెక్టర్ పరశురామ్ చేతులమీదుగా లాంచ్ కావటం విశేషం. డైరెక్టర్ పరశురామ్ యూనిట్‌ను అభినందించారు.. చందమామే .. సాంగ్ వింటుంటే చాలా ప్రామిసింగ్‌గా అన్పిస్తోందన్నారు. లిరిక్స్, ట్యూన్ ఎంతో అందంగా వినసొంపుగా ఉన్నాయన్నారు.. ఈ పాట ఆకట్టుకోవటమే కాదు, సినిమాపై ఆసక్తి పెంచేలా ఉందన్నారు. ఈ సాంగ్ ఆకట్టుకోవటంతో రవికుల రఘురామ చిత్రం రిలీజ్ కోసం ఆడియెన్స్ వెయిట్ చేస్తారని చెప్పటంలో సందేహం లేదన్నారు.

# పాన్‌ఇండియా మూవీగా 'అమరన్' టీజర్


హీరో శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా రాజ్‌కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెకున ఎస్‌కె 21 టైటిల్‌ను రివీల్ చేశారు. టైటిల్, ప్రధాన పాత్రను రివీల్ చేస్తూ కశ్మీర్ నేపథ్యలో రూపొందిన ఈచిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.. ఈచిత్రానికి అమరన్ అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. ఉలగనాయగన్ కమల్‌హాసన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, ఆర్ మహేంద్రన్ నిర్మిస్తున్నారు.. వకీల్‌ఖాన్ గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాజ్‌కుమార్ పెరియసామి



దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మేజర్ ముకుంద్ వరదరాజన్ నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో రాహుల్ సింగ్, శివ్ అరూర్ రాసిన ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ సిరీస్‌లోని ఒక అధ్యాయం ఆధారంగా రూపొందించారు. రచయిత, దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి అమరన్ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే కోసంచాలా రీసెర్చ్ చేసి రూపొందిస్తున్నారు. ఇది ఇండియన్ సినిమా మాస్టర్ పీస్‌గా మారటానికి సిద్ధంగాఉంది. స్టార్ హీరో శివకార్తికేయన్, నిజజీవిత హీరో ఆధారంగా రూపొందుతున్న ఈచిత్రంలో ఒక ప్రత్యేపాత్రలో అద్భుతమైన నటనతో ఆకట్టు కోను న్నారు. మునుపెన్నడూ చూడని డిఫరెంట్ అవతార్‌లో కన్పిస్తారు. సాయిపల్లవి హీరోయిన్‌గా నిటస్తోంది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ అమరన్ చిత్రంతో తమిళ సినీ ప్రపంచంలోకి అడుగు పెట్టింది. 2024 వేసవికి ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# 'సుందరం మాస్టర్' ట్రైలర్ లాంచ్

ఆర్‌టీ టీం వర్క్స్ , గోల్ డెన్ మీడియా పతాకాలపై రవితేజ , సుధీర్‌కుమార్ కుర్రు నిర్మిస్తున్న చిత్రం 'సుందరం మాస్టర్'.. ఈచిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రబరి 23న విడుదల కానుంది.. ఈక్రమంలో మెగాస్టార్ చిరంజీవిచే ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో యూనిట్ సభ్యులు మాట్లాడారు.. వీడియో సందేశం ద్వారా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, సుందరం మాస్టర్ ట్రైలర్ చాలా బాగుందన్నారు.. హర్ష కోసమే ఈ పాత్ర పుట్టినట్టు



ఉందన్నారు.. తనకు తాను, తన టాలెంట్‌ను తాను నమ్ముకుని హర్ష ఈస్థాయికి వచ్చాడన్నారు. ఈ రోజు హీరో స్థాయికి ఎదిగాడన్నారు. హర్షను నమ్మి నిర్మాత సుధీర్, దర్శకుడు కళ్యాణ్ సంతోష్ ఈచిత్రాన్ని తీశారన్నారు.. ఆసాంతం వినోదాత్మకంగా ఈచిత్రం ఉంటుందని అర్థమవుతోందన్నారు. కామెడీనే కాకుండా ఎమోషన్ కూడా ఇందులో ఉందని చెబుతున్నారని అన్నారు. ఇలాంటి వినూత్న ప్రయోగాలను ఆడియెన్స్ ఎపుడూ ఆదరిస్తారని తెలిపారు. ఈచిత్రంపెద్ద విజయం సాధించాలి..అని అన్నారు. కార్యక్రమంలో హర్ష చెముడు మాట్లాడుతూ, మా లాంటి కొత్తవాళ్లని, చిన్నసినిమాను ఎంకరేజ్ చేస్తూ ట్రైలర్‌ను విడుదల చేసిన మెగాస్టార్ చిరంజీవిగారికి థాంక్స్ అన్నారు. కామిడీనే కాకుండా అద్భుతమైన డ్రామా ఈచిత్రంలో ఉంటుందన్నారు. టీం అంతా చాలాకష్టపడిందని తెలిపారు. కార్యక్రమంలో దివ్య శ్రీపాద, దర్శకుడు కళ్యాణ్ సంతోష్, నిర్మాత సుధీర్‌కుమార్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల,కెమెరా మెన్ దీపక్ మాట్లాడారు.

# ఒకే పాత్రతో 'నేటి భారతం' ట్రైలర్

ఒకే పాత్రతో ..సామాజిక సందేశంతోరూపొందిన చిత్రం నేటిభారతం... భరత్‌పారేపల్లి దర్శకత్వంలో డాక్టర్ యర్రా శ్రీధర్‌రాజు నటిస్తూ, ఈచిత్రాన్ని నిర్మించారు.. ప్రస్తుతం సెన్సార్ పనులు జరపుకుంటోంది. ఈచిత్రం త్వరలో విడుదల కానుందఇ.. ఈసందర్భంగా శనివారం ట్రైలర్‌ను విడుదలచేశారు.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాంబేష్ మాట్లాడుతూ, నిర్మాత డాక్టర్ శ్రీధర్‌రాజుగారు సినిమా ఇండస్ట్రీకి మంచి సినిమాలు చేయాలని వచ్చారన్నారు. అందులో భాగంగానే తొలిసినిమాగా మేరా భారత్ మహాన్ అనే ఒక అద్భుతమైన చిత్రం చేశామన్నారు.. దానికి



మంచి పేరొచ్చిందన్నారు..ప్రస్తుతం ఒకే పాత్రతో శ్రీధర్‌గారు నేటి భారతం అనే గొప్ప చిత్రాన్ని తెరకెక్కించారని తెలిపారు. ప్రస్తుతం రాజకీయ వ్యవస్థ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఈచిత్రం ద్వారా చూపించారని తెలిపారు. ఈచిత్రం పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో వరప్రసాద్, నటుడు, నిరానమత డాక్టర్ యర్రా శ్రీధర్‌రాజు, దర్శకుడు భరత్ పారేపల్లి తదితరులు మాట్లాడారు.

# 'రాధా మాధవం' సెన్సార్ కంప్లీట్



గ్రామీణ ప్రేమకథా చిత్రాలు ఈ మధ్య ఎక్కువగా రావటం లేదు.. అచ్చమైన ప్రేమకథను తెరపై చూసి చాలా కాలమే అవుతుంది.. ప్రేమకు అర్థం చెప్పేలా ప్రస్తుతం రాధా మాధవం అనేసినిమా రాబోతోంది.. వినాయక్ దేశాయ్, అపర్ణాదేవి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు.. గోనాల్ వెంకటేష్ నిర్మించిన అందమైన ప్రేమకథా చిత్రమిది.. ఈమూవీకి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహించారు. వసంత్ వెంకట్‌బాలా ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు అందించారు.. సతీష్ ఈచిత్రానికి లైన్‌ప్రొడ్యూర్‌గా వ్యవహరిస్తున్నారు. రాధా మాధవం సాంగ్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ సోషల్‌మీడియాలో మంచి స్పందన దక్కించుకున్నాయి.. ప్రస్తు తం ఈచిత్రానికి సంబంధించిన సెన్సా ర్ కార్యక్రమాలు కూడ పూర్తయ్యాయి.. యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. చక్కని సందేశాత్మక చిత్రమని, సినిమాపై ప్రశంసలు కురిపిం చారు.మార్చి1న ఈచిత్రం భారీఎత్తున విడుదలకానుంది. ముమ్ముందు మర్ని ప్రమోషనల్‌కంటెంట్‌తో యూనిట్ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# దర్శకుల నూతన సంఘం బాధ్యతల స్వీకారం

దర్శకుల సంఘం నూతన కార్యవర్గం తాజాగా పదవీ బాధ్యతలు స్వీకరించిందఇ.. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ, తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు పరిచే దిశగా, గెలిచిన క్షణం నుంచి కార్యాచరణ ప్రారంభించామని, మా సభ్యులుమాకిచ్చిన అతికొద్ది కాలంలోనే మా సంఘాన్ని టిఎఫ్‌డిఎ 2.0గా తీర్చిదిద్దుతామని మీడియాకు తెలిపారు.. సమావేశంలో ఉపాధ్యక్షులుగా ఎన్నికైనా సాయిరాజేష్, వశిష్టిలతోపాటు ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, కోశాధికారి రామారావు, సంయుక్త కార్యదర్శులు వడ్డాణం రమేష్, కస్తూరి శ్రీనివాస్,



కార్యనిర్వాహక కార్యదర్శులు ప్రియదర్శిని, వంశీ దొండపాటి, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన యువ దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య, శైలేష్ కొలను, విజయ్‌కుమార్ కొండా, సీనియర్ దర్శకడు రాజా వన్నెంరెడ్డి, డాక్టర్ కృష్ణమోహన్, కూరపాటి రామారావు, ఆకాష్, లక్ష్మణ్‌రావు, రమణ మొగిలి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# మధురం..పోస్ట్ ప్రొడక్షన్ పనులు



యువ హీరరో ఉదయ్‌రాజ్ హీరోగా అందాల భామ వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై యంగ్ టాలెంటెడ్ దర్శకుడు రాజేష్ చికిలే దర్శకత్వంలో కొత్త చిత్రం రూపొందుతోంది.. అభిరుచిగల నిర్మాత ఎం. బంగార్రాజు నిర్మిస్తున్న టీనేజ్ లవ్‌స్టోరీ 'మధురం'. సరికొత్త ప్రేమకథాంశంతో రూపుదిద్దుకుంటోంది.. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగాపోస్ట్‌ప్రొడక్షన్‌పనులుజరుపుకుంటోంది. ఈసందర్భంగా దర్శకుడు, నిర్మాతలు మీడియాతో మాట్లాడారు.. దర్శకుడు మాట్లాడుతూ, ఈ మధురం చిత్రం 1990 నేపథ్యంలో జరిగే ఒక టీనే లవ్‌స్టోరీ అన్నారు.. అప్పటి స్కూల్ వాతావరణం, ఆటలు, అల్లర్లు,గొడవలు ఎలా ఉండేవో నేటితరానికి కళ్లకు కట్టినట్టు చూపిస్తూ. ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలిపారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు క్యూట్ లవ్‌స్టోరీతో సాగే చిత్రమన్నారు. యూత్‌కు బాగా నచ్చుతుందన్నారు. మా నిర్మాత అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువ అయినా క్వాలిటీ విషయంలో రాజీపడకుండా మధురం చిత్రాన్ని చాలా రిచ్‌గా నిర్మించారన్నారు. నిర్మాత బంగార్రాజు మాటాడుతూ, దర్శకుడు రాజేష్ చెప్పిన కథ అద్భుతంగా నచ్చిందన్నారు. కొత్తదనం ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తూనేఉన్నారని తెలిపారు. ఈచిత్రం చాలా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరో ఉదయ్‌రాజ్ తదితరులు మాట్లాడారు.

# మెరిసే కొరియన్ అందం



అందానికీ, ఎంటర్‌టైన్‌మెంట్‌కీ హద్దులుండవుకదూ! అలా మనం అనుసరించే వారిలో కొరియన్లూ ఒకరు. ఆ చిత్రాలకే కాదు.. వారి చర్మతత్వానికీ మన అమ్మాయిలు ఫిదా అవుతుంటారు. అంతటి నున్నటి, మెరిసే చర్మం కావాలా.. వారి స్కిన్ కేర్ రొటీన్‌ను మీరూ అనుసరించేయండి.

**డబుల్ క్లెన్సింగ్...** మేకప్‌తో సంబంధం లేకుండా డబుల్ క్లెన్సింగ్‌కి ప్రాధాన్యమివ్వాలి. ముందు మిసెల్లర్ వాటర్ లేదా ఆయిల్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. లేదంటారా.. కొబ్బరి, ఆలివ్, బాదం నూనెల్లో నచ్చినదాన్ని తీసుకొని ముఖానికి పట్టించండి. మృదువుగా వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. చర్మరంధ్రాల్లోని మురికి బయటికి రావడమే కాదు. మర్దనా జరిగి రక్తప్రసరణా మెరుగవుతుంది. తర్వాత నచ్చిన లిక్విడ్ సోప్‌తో ముఖానినన శుభ్రం చేస్తే సరి.

**టోనింగ్ తప్పని సరి..** ముఖం కడిగేటప్పుడు చర్మ రంధ్రాలు తెరుచుకుంటాయి. వాటిని తిరిగి మూయడంలో దీనిదే ప్రధాన పాత్ర. చర్మానికి తాజాదనంతోపాటు తేమనీ అందిస్తుంది. మీ అవసరాలకు తగ్గట్టు విటమిన్ సి, నిమాసినమైడ్, గ్రీన్ టీ.. నచ్చిన రకాలను ఎంచుకోవచ్చు. గ్లాసీ లుక్ కావాలి అనుకుంటే సెరమైడ్స్ ఉన్నవి ఎంచుకోండి. 30 దాటితే కొల్లాజెన్‌ను పెంచేవి వాడితే మంచిది. □

# పాజిటివిటీనే సంతోషానికి మూలకారణం




మనమొకటి అనుకుంటే దైవమొకటి తలచినట్లు.. జీవితం ఎప్పుడూ మన ఆలోచనలకు విరుద్ధంగానే ఉంటుంది. అయినా సానుకూల దృక్పథంతో ముందుకు సాగినప్పుడే ప్రతి క్షణాన్నీ ఆస్వాదించగలం. క్యాన్సర్ బారిన పడ్డాక గానీ ఈ జీవిత సత్యాన్ని గ్రహించలేకపోయానంటోంది ప్రముఖ చెఫ్, మారథానర్ ప్రాచీ కులకర్ణి. దుబాయ్‌లో టాప్‌మోస్ట్ చెఫ్‌లలో ఒకరిగా పేరు తెచ్చుకొని, ఆనందంగా సాగిపోతోన్న ఆమె జీవితానికి రొమ్ముక్యాన్సర్ బ్రేకులు వేసింది. దీన్నుంచి బయటపడే క్రమంలో ఎన్నో అటుపోట్లను, ఎత్తుపల్లాల్ని ఎదుర్కొన్న ఆమె. ఈ ప్రతికూల ప్రయాణంలో ఎన్నో జీవిత పాఠాల్నీ నేర్చుకుంది. ఇలా పాజిటివ్ లైఫ్‌స్టైల్‌తో తాను వ్యాధిని జయించడమే కాదు. ప్రస్తుతం ఎంతోమంది క్యాన్సర్ బాధితుల్లో సానుకూల దృక్పథం నింపే ప్రయత్నం చేస్తోందామె. పాజిటివిటీనే జీవితంలో సంతోషానికి మూలకారణం అంటోన్న ఈ క్యాన్సర్ వారియర్ స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం..

ప్రాచీ సొంతూరు ముంబయి. ప్రస్తుతం దుబాయ్‌లో స్థిర పడింది. చిన్న వయసు నుంచి ఆమెకు వంట చేయడమంటే ఇష్టం. ఖాళీ సమయాల్లో కొత్త కొత్త వంటకాలు తయారుచేసి తన కుటుంబ సభ్యులకు రుచి చూపించేదామె. ఈ మక్కువే భవిష్యత్తులో తాను పాకశాస్త్ర కెరీర్‌ను ఎంచుకునేలా చేసిందంటోంది ప్రాచీ.

**చెఫ్‌గా పేరు ప్రఖ్యాతులు ...** ఒక్కొక్కరికీ ఒక్కో రంగంలో ఆసక్తి ఉంటుంది. దాన్ని బట్టి వాళ్లు ఆయా రంగాల్లో సృజనాత్మకంగా రాణించాలనుకుంటారు. అదే విధంగా నేనూ చెఫ్‌గా కెరీర్‌లో స్థిరపడాలనుకున్నా. మా కాలేజీలో మేం 200 మంది విద్యార్థులం ఉండేవాళ్లం. వాళ్లలో చాలామంది ఐటి, ఆతిథ్య రంగాల్ని ఎంచుకున్నారు. కానీ మా బ్యాచ్‌లో చెఫ్‌గా కెరీర్‌ని ఎంచుకున్న ఒకే ఒక అమ్మాయిని నేను! ఆ సమయంలో కొందరు ఈ కెరీర్‌లో ఎదుగుదల ఉండదని, ఇంత చదువుకొని వంట చేస్తావా అని.. ఇలా ఎవరికి నచ్చినట్లుగా వాళ్లు వాట్లాడారు. కానీ నేను మాత్రం నా మనసు మాటే విన్నా.. అంటోన్న ప్రాచీ.. అతిథ్య-హోటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో డిగ్రీ పూర్తి చేసింది. చదువు పూర్తయ్యాక యూఎఈ, థాయ్‌ల్యాండ్, భారత్, మాల్దీవులు, ఖతార్, వంటి దేశాల ప్రజలకు తన పాకశాస్త్ర రుచుల్ని పరిచయం చేసిందామె. ప్రస్తుతం దుబాయ్‌లోని ప్రముఖ చెఫ్‌లలో ఒకరిగా పేరుగాంచిన ప్రాచీ.. అక్కడి ఓ ఈ-కామర్స్ సంస్థలోకీ అకౌంట్ మేనేజర్‌గా సేవలందిస్తున్నారు.

**ఆ గాయమవడం మంచిదైంది ! ....** చెఫ్‌గా స్థిరపడిన ప్రాచీకి పరుగంటే ప్రాణం. ఈ క్రమంలోనే రన్నింగ్‌ను తన ప్రవృత్తిగా ఎంచుకున్న ఆమె. దేశవిదేశాల్లో జరిగిన 21కే పరుగు పోటీల్లో, మారథాన్‌లలో పాల్గొని పలు పతకాలూ కొల్లగొట్టింది. ఫిట్‌నెస్‌పై మక్కువ ఉన్నా ఎప్పుడూ జిమ్‌కి వెళ్లింది లేదు. కానీ రోజూ రన్నింగ్ మాత్రం చేసేదాన్ని. ఈ క్రమంలోనే 21కె పరుగు పోటీలు, మారథాన్‌లలో పాల్గొంటూ పలు పతకాలూ సొంతం చేసుకున్నా. అయితే 2019లో ఓ సారి కశ్మీర్లో ట్రెక్కింగ్కి. వెళ్లాలనిపించింది. అయితే అందుకు ఫిట్‌నెస్‌ను ఇంకాస్త పెంచుకోవాలని నిపుణులు చెప్పారు. దీంతో పరుగును కొనసాగిస్తూనే, మరోవైపు ఇతర వ్యాయామాల పైన దృష్టి పెట్టాను. అయితే ఓ సారి ఇలా పరిగెత్తుతున్నప్పుడే కింద పడిపోవడంతో మోకాలికి తీవ్ర గాయమైంది. దీనికి చికిత్స తీసుకునే క్రమంలోనే ఓసారి పూర్తి బాడీ చెకప్ చేయించుకోవాలని పించింది. ఈ పరీక్షల్లోనే నా రొమ్ములో గడ్డ ఉందన్న విషయం బయటపడింది. బయాప్సీలో అది క్యాన్సర్ కణతి అని తేలింది. అంటూ క్యాన్సర్ బయటపడిన తీరునువివరించింది ప్రాచీ.

**కీమోలో నరకం చూశా !.....** తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు. తన వృత్తి ప్రవృత్తుల్ని నెరవేర్చుకునే క్రమంలో హాయిగా సాగిపోతోన్న ప్రాచీ ప్రయాణానికి క్యాన్సర్ అడ్డుకట్ట వేసింది. క్యాన్సర్ చికిత్సలో భాగంగా కీమో థెరపీ తనకు నరకం చూపించిందంటోంది సూపర్‌చెఫ్.



క్యాన్సర్ గురించి కానీ, దానికి ఎలాంటి చికిత్సలు తీసుకోవాలన్న విషయాలపై నాకు కనీస అవగాహన కూడా లేదు. ఇంటర్నెట్‌లో వెతికితే బోలెడంత సమాచారం దొరికింది. అయినా నాకు కొన్ని విషయాల్లో స్పష్టత రాలేదు. క్యాన్సర్ వ్యాధి ఎంత ప్రాణాంతకమో కీమోథెరపీ మొదలయ్యాకే తెలిసింది. ఈ క్రమంలో ఎన్నో దుష్ప్రభావాల్ని ఎదుర్కొన్నా. ఒక్కోసారి మలబద్ధకం వేధించేది. మరికొన్నిసార్లు విరేచనాలయ్యేవి. ఆ సమయంలో ఎక్కడికీ వెళ్లకుండా ఫ్లాట్‌లోనే ఉండేదాని. ఫైల్స్, నోట్లో అల్సర్లు.. ఒక సమస్య తర్వాత మరొకటి చుట్టుముట్టాయి. వీటి కారణంగా మాట్లాడడం, తినడం, తాగడం.. వంటివీ కష్టమయ్యేవి. శరీరంవిపరీతంగా అలసిపోయింది. ఇలా 16 పర్యాయాలు కీమోథెరపీ చికిత్స పూర్తయ్యేసరి జీవచ్ఛవంటా మారిపోయా. అయితే ఈ క్యాన్సర్ నాకు జన్యుపరంగా సంక్రమించిన వ్యాధి అని తెలుసుకున్న వైద్యులు. దీనివల్ల క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ సమస్యలన్నీ లేకుండా ఉండాలంటే.. రెండు రొమ్ముల్ని తొలగించుకోవడం మంచిదన్నారు. అలా ఆపై నేను బైలేటరల్ మాస్టెక్టమీ చేయించుకున్నా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు లేకుండా డాక్టర్ సలహా మేరకు గర్భాశయాన్నీ తొలగించుకున్నా అంటూ క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన తన అనుభవాల్ని గుదిగుచ్చింది ప్రాచీ.

**క్యాన్సర్‌పై అవగాహన...** అనుభవాలే పాఠాలు నేరు తాయంటారు. ప్రాచీ కూడా తన భయంకరమైన క్యాన్సర్ జర్నీ నుంచి ఎన్నో విలువైన పాఠాలు నేర్చుకున్నానంటోంది. ప్రస్తుతం క్యాన్సర్ నుంచి పూర్తిగా బయటపడ్డ ఆమె. తిరిగి కోలుకోవడానికి, పూర్వపు స్థితిని పొందడానికి ఆమెకు ఇష్టమైన పరుగును తన జీవనశైలిలో భాగం చేసుకకుంది. అంతేకాదు.. తనలాగే క్యాన్సర్‌తో పోరాడుతోన్న ఎంతోమంది బదింతుల్లో స్ఫూర్తి నింపడానికి కృషి చేస్తోంది క్యాన్సర్ వారియర్. నేను క్యాన్సర్ నుంచి పూర్తి బయటపడగలిగానంటే అందుకు నా భర్త, కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ సహకారం మద్దతు ఎంతో ఉంది. □

కొద్ది దూరం నడిచినా.. వ్యాయామాలు చేసినా ‘ ఈరోజుకి ఇక చాల్లే’ అనిపిస్తోందా? ఉదయాన్నే మనికి ఇంటి పనులు ఎదురు చూస్తుంటాయి. అందుకే లేవగానే గబగబా చేసేస్తుంటాం. పైగా ఖాళీ కడుపు.. నీరసం మామూలే. అలా సగం సగం చేస్తేనేమో ఫలితం ఉండదు కాబట్టి.. వీటిని తాగి చేయండి.

★ గ్రీన్ టీ. దీనిలో తక్కువ మొత్తంలో కెఫీన్, ఎక్కువ పరిమాణంలో యాంటీఆక్సిడెంట్లూ ఉంటాయి. ఇవి ఉత్తేజానినన అందించడమే కాదు.. మెటబాలిజాన్నీ★. మెరుగుపరుస్తాయి.

# ఇక చాలు అనిపిస్తోంటే..



★. రెండు క్యారెట్లు, సగం బీట్‌రూట్ ముక్క కలిపి జ్యూస్ చేసుకొని తాగండి. దీన్నుంచి ఎ,సి విటమిన్లు, ఫొలేట్, పొటాషియం పుష్కలంగా అందుతాయి. వీటిల్లోని నైట్రేట్లు కండరాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, కావాల్సిన శక్తినిస్తాయి. కెలోరీలు తక్కువ కాబట్టి, బరువు తగ్గడంలోనూ సాయపడతాయి.యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యఛాయలను తగ్గించడమే కాదు. చర్మ ఆరోగ్యాన్నీ సంరక్షిస్తాయి.

★. ఉదయాన్నే తీసుకుంటే జలుబు అనుకుంటాం కానీ.. కొబ్బరినీళ్లు చేసే మేలెంతో వీటిల్లో ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తినిస్తాయి. మధ్యస్థ రకమైన వ్యాయామాలు చేసే ముందు ఈ నీటిని తీసుకుంటే చాలామంచిది.

★. నీళ్లలో నిమ్మరసం, కాస్త తేనె కలుపుకొని తాగి చూడండి. శరీరానికి తాజా అనుభూతితోపాటు ఉత్తేజమూ కలుగుతుంది. బరువు తగ్గడంలో సాయపడటమే కాదు. నిమ్మలోని విటమిన్-సి రోగనిరోధకతనూ పెంచుతుంది. □

# కూరలు కడగొచ్చు, తరగొచ్చు, భద్రం చేయొచ్చు.



కూరగాయలు కనుక తిరిగి సిద్ధంగా ఉంటే.. కూర వండటం చాలా సులువు. ఈ తరుగుడు కార్యక్రమమే కొంచెం కష్టమైన వ్యవహారం. ఈ మధ్య కాలంలో ఆధునాతన పరికరాలు వచ్చి. ఆ పనులనుసునాయాసం చేస్తున్నాయి. వాటిల్లో మల్టీ ఫంక్షన్ ఫోల్డింగ్ ఛాపింగ్ బోర్డ్ ఒకటి.. ఇది కనుక ఉంటే కూరగాయ ముక్కలు చెదిరి పక్కన పడతాయేమో అనే భయం లేకుండా చకచకా తరిగేయొచ్చు. కింద ఉన్న బాస్కెట్ కూరగాయలను శుభ్రం చేయడానికీ, తరిగిన ముక్కలు వేయడానికీ కూడా ఉపయోగపడుతుంది. పనవ్వగానే మడిచే వీలూ ఉన్నందున ఎక్కువ స్థలం ఆక్రమించదు. దళసరిగా ఉన్న ఈ సాధనం ఎక్కువ కాలం మన్నుతుంది. తరిగే పని లేదంటే పంచదార లాంటివి ఇందులో నిల్వ చేసుకోవచ్చు. ఈ మల్టీ ఫంక్షన్ ఫోల్డింగ్ ఛాపింగ్ బోర్డ్ కడగటమూ, ఆర బెట్టడమూ కూడా సులువే. □

# కీడుకు ప్రతికీడు వద్దు..



‘యెహోవా, నాతో వ్యాజ్యెమాడు వారితో వ్యాజ్యెమాడుము. నాతో పోరాడువారితో పోరాడుము. కేడెమును డాలును పట్టుకొని నా సహాయమునకై లేచి నిలువుము, ఈటె దూసి నన్ను తరుమువారిని అడ్డగింపుము, ఈటె దూసి నన్ను తరుమువారిని అడ్డగింపుము నేనే నీ రక్షణ అని నాతో సెలవిమ్ము’ (కీర్తన 35:1,2,3). ప్రస్తుతం భారతదేశంలోని క్రైస్తవులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయి. మతోన్మాదులు చర్చిలపై దాడులు చేసి, ధ్వంసం చేస్తున్నారు. మైనార్టీలకు అనుకూలమైన చట్టాలను రద్దు చేసేందుకు, కొన్ని నూతన చట్టాలను తీసుకుని రానున్నారు. క్రైస్తవులను చాలా నీచంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారు. మతవ్యాప్తి చేస్తున్నారని, బలవంతమతమార్పిలకు పాల్పడుతున్నారని ఎన్నో అభియోగాలను మోపుతూ, హింసిస్తున్నారు. అయినా మన బలహీనత, బలం ‘క్షమించడమే’. ‘కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము’ (రోమా 12:21), ‘మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి’ (మత్తయి 5:44). అయితే జరుగుతున్న దాడులపై నిరసన తెలపడంలో తప్పులేదు. మనకు న్యాయం కావాలని కోరడంలో కూడా తప్పులేదు. ‘యెహోవా మనకు న్యాయాధిపతి యెహోవా మన శాసనకర్త యెహోవా మన రాజు ఆయన మనలను రక్షించును’ (యెషయా 33:22). ఈలోక చట్టాలు, న్యాయస్థానాలు మనకు తగినవిధంగా న్యాయం చేస్తాయని విశ్వసించలేం. ఏ న్యాయమైనా దేవుడే మనకు చేయాలి. శాంతియుతంగా జరుగుతున్న హింసలపై నిరసన తెలపాలి, వాటిని ఖండించాలి. ఈ పోరాటంలో ఎలాంటి ఆవేశాలకు లోనై, కీడుకు ప్రతికీడు చేసేందుకు పూనుకోకూడదు. వీటన్నింటికి ఒకటే విరుగుడు ‘కన్నీటి ప్రార్థన’. మన బలం, శక్తి, సమస్యకు పరిష్కారం ప్రార్థన..ప్రార్థనే. ప్రతి క్రైస్తవుడు తన తన పరిధిలో సంఘాలతో కలిసి ప్రార్థనపోరాటంలో భాగస్తులు కావాలి. ఉపవాస ప్రార్థన, వ్యక్తిగత, సంఘం, బంధుమిత్రులు ఇలా ఎప్పుడు వీలైతే అప్పుడు, ఎవరితో వీలైతే వారితో ప్రార్థన చేయడం మన బాధ్యత. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా, దాడులకు ప్రతిదాడులకు పూనుకోకుండా, న్యాయం చేసే దేవుడికే మొట్టపెట్టుకుందాం. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి? మనలోనే అనేకమైన లోపాలున్నాయి. ప్రార్థనాభారం తగ్గిపోయింది, ప్రేమ చల్లారిపోతున్నది, విశ్వాసం బలహీనమైపోతున్నది. టెక్నాలజీ మాయలోపడి, దేవుడికి ఇవ్వాల్సిన సమయాన్ని ఇవ్వలేనివారెందరో ఉన్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు, లేచి రండి, ప్రార్థనలో పోరాడుదం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పండ్ల పచ్చళ్ల రుచులు

దోర వెక్కాయకి కాసింత జీలకర్ర ఇనినన పచ్చి మిరపకాయలు చేర్చి రోట్లో దంచితే.. నోరూరకుండా ఉంటుందా? పైనాపిల్‌ని ముక్కలుగా కోసి ఎవరైనా తింటారు. అదే ఎండుమిర్చి వేసి పచ్చడి చేసి చూడండి. ఇన్ని రోజులూ ఇకఎందుకు తినలేదా అనిపిస్తుంది. ఇవే కాదు పండ్లతో చేసే పచ్చళ్లు ఇంకా బోలెడు ఉన్నాయి. అందులో ఇకొ కొన్ని ..

## వెలక్కాయ రోటి పచ్చడి

**కావాల్సినవి :** పచ్చి వెలక్కాయ-ఒకటి, జీలకర్ర-అరచెంచా, మినపప్పు-చెంచా, మెంతి గింజలు-నాలుగు, పచ్చిమిర్చి-రెండు, ఎండు మిరపకాయలు-నాలుగు, ఇంగువ-పావుచెంచా, ఉప్పు-తగినంత, బెల్లం-కొద్దిగా (నచ్చితే), పసుపు-పావుచెంచా, నూనె-రెండు చెంచాలు, కరివేపాకు-రెబ్బ.



**తయారీ :** వెలక్కాయ గుజ్జు తీసుకుని పక్కన పెట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాన్‌లో నూనెపోసి అందులో ఎండు మిర్చి, మెంతి గింజలు, ఇంగువ, జీలకర్ర, మిన పప్పు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. నూనె తప్పించి తక్కిన తిరగమోత గింజలని ఒక పాత్రలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ మిగిలిన నూనెలో వెలక్కాయ గుజ్జు వేసి మూతపెట్టి మగ్గపెట్టుకోవాలి. పచ్చిగా ఉంటే కొద్దిగా నీళ్లు, ఉప్పు వేస్తే త్వరగా మగ్గిపోతుంది. మిక్సీ లేదా రోట్లో ముందుగా తిరగమోత గింజలని దంచి ఆ తర్వాత వెలక్కాయ గుజ్జు వేసి రుబ్బుకోవాలి. నెయ్యి వేసుకుని తింటే అన్నంలోకి చాలా బాగుంటుంది.

## పచ్చి బొప్పాయితో..

**కావాల్సినవి :** పచ్చిబొప్పాయి-ఒకటి, నిమ్మరసం-అరకప్పు, కారం-అరకప్పు, ఉప్పు-పావు కప్పు, ఆవపిండి-పావుకప్పు, తాలింపుకోసం, ఆవాలు, జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు-ఐదారు, కరివేపాకు-రెబ్బ, నూనె-అరకప్పు, మెంతులు-చెంచా.



**తయారీ :** పచ్చి బొప్పాయిని చెకునకతీసి తడిలేకుండా తుడిచి చిన్నముక్కలుగా కోసి ఎండలో పదినిమిషాలపాటు పెట్టుకోవాలి. తర్వాత స్టౌ వెలిగించి కడాయిలో మెంతులు, జీలకర్ర వేసి దోరగా వేయించి మిక్సీలో మెత్తగా పొడి చేసుకోవాలి. ఒక పాత్రలో తరిగిన బొప్పాయి ముక్కలు, నిమ్మరసం, కారం, ఆవపిండి, ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు స్టౌ వెలిగించి కడాయి పెట్టి, మొత్తం నూనె వేసి అందులో ఆవాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, కరివేపాకు, పసుపు వేసి వేగనివ్వాలి. ఇందులోనే.. వెల్లుల్లి రెబ్బల్ని కచ్చాపచ్చాగా దంచి వాటినఇ కూడా ఇదే నూనెలో వేసి బాగా వేగనివ్వాలి. ఆ తర్వాత స్టౌ కట్టేసి పోపుని చల్లారనివ్వాలి. దీనినన మనం ముందుగా కలిపి పెట్టుకుననన మిశ్రమంలో వేసుకుని బాగా కలపాలి. ఇది వెంటనే కన్నా.. రెండు రోజులు ఊరితే బాగుంటుంది.

## జామకాయతో...

**కావాల్సినవి :** దోర జామకాయలు-మూడు, పచ్చిమిర్చి-ఆరు, చింతపండు గుజ్జు-చెంచాన్నర, ఎండు మిరపకాయలు-నాలులు, ఉప్పు-తగినంత, ధనియాలు-పావుచెంచా, ఆవాలు, జీలకర్ర, మినపప్పు, ఇంగువ-పావుచెంచా చొప్పున, ఉప్పు తగినంత, ధనియాలు-పావుచెంచా, ఆవాలు జీలకర్ర, మినపప్పు, ఇంగువ పావుచెంచా చొప్పున, నూనె-రెండు చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు

**తయారీ :** ముందుగా జామకాయల్ని శుభ్రం చేసి సన్నని ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె పోసుకుని వేడెక్కాక అందులో నిలువుగా చీల్చిన పచినచమిర్చి వేసి వేయించుకోవాలి. ఇందులోనే జీలకర్ర మినపప్పు, ధనియాలు కూడా వేసి వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో రెండు చెంచాల నూనె వేసి అందులో జామ ముక్కలు వేసి మగ్గనివ్వాలి. ఇందులోనే చింతపండు గుజ్జు కూడా వేసి మగ్గనివ్వాలి. ఇప్పుడు రోట్లో ముందుగా వేయించి పెట్టుకున్న జీలకర్ర పచ్చిమర్చి, ధనియాలు, మినపప్పు మిశ్రమాన్ని రుబ్బుకోవాలి. అవి నలిగాక మగ్గిన జామకాయ ముక్కల్ని వేసి రుబ్బుకోవాలి. అప్పుడు స్టౌపైన కడాయి పెట్టి అందులో ఎండుమిర్చి,ఆవాలు, ఇంగువ, వెల్లుల్లిరెబ్బలు వేసి తాలింపు పెట్టుకుంటే సరిపోతుంది. అన్నంలోకి బాగుంటుంది.



## దానిమ్మ ఊరగాయ ....

**కావాల్సినవి :** దానిమ్మ గింజలు-కప్పు, వెల్లుల్లి రెబ్బలు-నాలుగు, జీలకర్ర-అరచెంచా, కారం-అరచెంచా, నూనె-రెండు చెంచాలు, ఆవాలు-అరచెంచా, కరివేపాకు-రెబ్బ, ఉప్పు-తగినంత.

**తయారీ :** ముందుగా కడాయిలో జీలకర్రని పొడిగా వేయించుకోవాలి. రోట్లో లేదా మిక్సీలో వెల్లుల్లి రెబ్బలు, జీలకర్రని పొడి చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక పానరతలో దానిమ్మ గింజలు, జలకర్ర-వెల్లుల్లిపొడి, ఉప్పు, కారం వేసి కలపాలి. స్టౌ వెలిగించి.. ఒక పాన్ నూనె పోసి వేడయ్యాక ఆవాలు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. తాలింపు చల్లారాక సిద్ధం చేసుకున్న దానిమ్మ గింజలపై వేసుకుంటే పచ్చడి సిద్ధం. దోసెల్లోకి బాగుంటుంది.



## పైనాపిల్‌తో...



**కావాల్సినవి :** పైనాపిల్-ఒకటి, ఉప్పు, కారం, మిరయాలపొడి-తగినంత, వేయించిన చిల్లీఫ్లేక్స్-చెంచా, కాల్చిన వెల్లుల్లి రెబ్బలు-ఐదు, ఆవనూనె-చెంచా, కొత్తిమీర తరుగు-రెండు చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి-రెండు చెంచాలు, పంచదార-చెంచా (పైనాపిల్ మరీ పుల్లగా ఉంటే అవసరం అవుతుంది), చాట్‌మసాలా చెంచా (నచ్చితే), దానిమ్మ గింజలు - చెంచా.

**తయారీ :..** పైనాఫిల్ పచ్చగా ఉంటే ఒకటిరెండు రోజుల ఎండలో పెడితే పండిపోతుంది. దాని చెక్కుతీసి ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోవాలి. వెల్లుల్లి రెబ్బలపై నుండే పొట్టు తీసేసి గ్యాస్‌పోయ్యిమీద కాని గ్రిల్‌మీద కాల్చుకోవాలి. దీనివల్ల పచనచడికి చక్కని స్మోకీ రుచి అబ్బుఉంది.ఇప్పుడొక పాత్రలో అనాస ముక్కలు, ఉప్పు, మిరియాలపొడి, కారంచ చిల్లీఫ్లేక్స్ సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర, చల్లార్చిన వెల్లుల్లి రెబ్బలు,చాట్‌మసాలా, దానిమ్మ గింజలు, చివరిగా ఆవనూనె వేసికలపాలి. వీటనినననంటినీ చెంచాతోకానీ, చేత్తోకానీ మెదిపి ఓ పదినిమిషాల తర్వాత తింటే అద్భుంతంగా ఉంటుంది. □

## చెలి చిట్కా

గదుల్లో, దుమ్ము, ధూళీలేకుండా ఎప్పటివరకు శుభ్రపరుస్తూ వుండాలి. దుమ్ము అధికంగావుంటే అనేక వ్యాధులను కలిగించే రకరకాల క్రిములు ఇంట్లో చోటుచేసుకుంటాయి. డస్ట్ ఎలర్జీ కూడా బాధించవచ్చు. అందుకే నేలను డెట్టాల్ లేదా ఫినాయిల్ కలిపిన నీటితో శుభ్రపరచాలి. ఇంట్లో బూజు లేకుండా శుభ్రం చేయాలి. □

# చెలరేగిన యశస్వి జైస్వాల్

## మూడో టెస్టులోనూ సెంచరీ



**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో టీమిండియా యంగ్ బ్యాటర్ యశస్విజైస్వాల్ తన దూకుడు కొనసాగిస్తున్నాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో డబుల్‌సెంచరీతో చెలరేగిన ఈలెఫ్ట్ హ్యాండ్ బాటర్ రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులోమరో సెంచరీచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో పది పరుగులకే ఔట్ అయినా రెండో ఇన్నింగ్స్‌లోమాత్రం మూడంకెల మార్కు సాధించాడు. ఈమ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులుచేసిన భారత్ ఇంగ్లండ్‌ను 319 పరుగులకు కట్టడిచేసింది. దీనితోభారత్‌కు 126 పరుగుల లీడ్ లభించింది. రెండో ఇన్నింగ్స్ షురూచేసిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 19 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈదశలో యశస్విజైస్వాల్, శుభ్‌మన గిల్‌లు జట్టుస్కోరును ముందుకు తీసుకెళ్లారు. తొలుత నిదానంగా ఆడినజైస్వాల్ తర్వాత టాప్‌గేర్‌లోకి మారాడు.

ఈ ఇన్నింగ్స్‌లో తాను ఎదుర్కొన్న తొలి 50 బంతుల్లో కేవలం 18 పరుగులు మాత్రమే చేసాడు. తర్వత గేరుమార్చి తనలోని టి20 బ్యాటర్‌ను తెచ్చాడు. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో స్కోరుబోర్డు పరుగులు పెట్టించాడు. దీనితో భారత్ లీడ్ వేగంగాపెరిగింది. ఈ క్రమంలోనే సిక్స్‌కొట్టి యశస్వితన అర్థశతకం పూర్తిచేసాడు. ఈసిరీస్‌లో 400 పరుగులుపూర్తిచేసిన తొలి బ్యాటర్‌గా కూడా జైస్వాల్ నిలిచాడు. ఈక్రమం లోనే 122 బంతుల్లో సెంచరీపూర్తిచేసాడు. ఈసిరీస్‌లో జైస్వాల్‌కు రెండోసెంచరీకాగా ఓవరాల్ టెస్టుల్లో మూడో సెంచరీ పూర్తిచేసాడు. జైస్వాల్‌తన బ్యాటింగ్‌తో భారత్ ఆధిక్యాన్ని 280 పరుగులు దాటించాడు. శుభ్‌మన్‌గిల్ సైతం బ్యాట్‌ఝుళిపిస్తున్నాడు. 99 బంతుల్లో 51 పరుగులుచేసిన గిల్ ఆటకొనసాగిస్తున్నాడు. సిక్స్‌తో అర్థసెంచరీపూర్తిచేసుకున్నాడు. ఇదే సిక్స్‌తో భారత్‌కు 300 పరుగులకు పైగా ఆధిక్యంకూడా లభించింది. మూడో రోజు ఆట ముగిసేసరికి భారత్‌రెండో ఇన్నింగ్స్‌లో 196/2 స్కోరుతో కొనసాగుతోంది.

క్రీజులో శుభ్‌మన్‌గిల్ 65, కుల్దీప్ యాదవ్ మూడు పరుగులతో ఉన్నారు. 104 పరుగులుచేసిన యశస్విజైస్వాల్ గాయంతో రిటైర్ట్ హర్ట్‌గా వెనుదిరిగాడు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకుని టీమిండియా ఆధిక్యం 322 పరుగులకుచేరింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులకు ఆలౌట్ అయింది. పేసర్ మహ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లుతీసి ఇంగ్లండ్ పతనంశాసించాడు. రవిచంద్రన్ అశ్విన్ వ్యక్తిగత కారణాలతో ఆటనుంచి వైదొలిగిన క్రమంలో భారత జట్టులో నలుగురు ఆటగాళ్లే బౌలింగ్ భారంమోసారు. అశ్విన్‌స్థానంలో ఒక ఆటగాడు సబ్‌స్టిట్యూట్‌గా ఫీల్డింగ్‌చేస్తున్నాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులుచేసిన సంగతి తెలిసిందే.

## మూడోటెస్టులో హైదరాబాదీ

# పేసర్ విధ్వంసం



**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడో టెస్టులో భారత బౌలర్లు సూపర్‌కమ్‌బ్యాక్ ఇచ్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 445 పరుగులుచేయగా రెండోరోజు ఆటముగిసే సమయానికి ఇంగ్లండ్ 207/2తో ధీటుగా నిలిచింది. మూడోరోజుకూడా తొలిసెషన్‌లో ఇంగ్లీష్ బ్యాటర్లుపోరాడారు. అయితే లంచ్‌తర్వాత టీమిండియా బౌలర్లు చెలరేగిపోయారు. 29 పరుగుల వ్యవధిలోనే ఐదు వికెట్లుతీసి 319 పరుగులకే ఇంగ్లండ్‌ను కుప్పకూల్చారు. ఇంగ్లండ్ మూడోరోజు ఆటప్రారంభించిన తీరుచూస్తే భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం లభిస్తుందా లేదా అనే అనుమానాలు తలెత్తాయి. ఒకదశలో 224/2తో నిలిచింది ఇంగ్లండ్. అయితే స్వల్పవ్యవధిలోనే జోరూట్ 18, జానీ బెయిర్‌స్టోలు ఔట్ అయ్యారు. బెన్‌డకెట్‌సైతం 153 పరుగులవద్ద లంచ్‌కుముందే ఔట్ అయ్యాడు. లంచ్ తర్వాత హైదరాబాదీ పేసర్ విశ్వరూపం చూపించాడు. బెన్‌ఫోక్స్13, రెహాన్ అహ్మద్ ఆరు, జేమ్స్ ఆండర్సన్ ఒకే ఒక్కపరుగుతో ఔట్ అయ్యారు. చివరి రెండు వికెట్లు క్లీన్ బౌల్డ్ అయ్యాయి.సిరాజ్ నాలుగు వికెట్లతో చెలరేగడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులకే ఆలౌట్ అయింది. తన చివరి ఎనిమిది వికెట్లు 112 పరుగులు వ్యవధిలోనే నష్టపోయింది. దీనితో టీమిండియాకు ఆధిక్యం లభించింది.




## మాజీకెప్టెన్‌కు ఇదేనా మనమిచ్చే గౌరవం?

### సునీల్ గవాస్కర్ అసహనం

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీకెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్(95) ఫిబ్రవరి 13న కన్నుమూసిన సంగతి తెలిసిందే. మరణించిన నాలుగురోజుల తర్వాత భారత జట్టు ఆతగాళ్లు సంతాపం తెలిపారు. రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో మూడో టెస్టుమూడోరోజు ఆటసందర్భంగా ఆతనికి నివాళిగా భారత జట్టు ఆటగాళ్లు చేతికి నల్ల బాండ్లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టారు. ఈక్రమంలో జట్టుసభ్యులు ఆలశ్యంగా స్పందించినందుకు భారతజట్టు మేనేజ్‌మెంట్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్‌గవాస్కర్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఆయనొక భారత జట్టు మాజీ కెప్టెన్ అని జట్టుమేనేజ్‌మెంట్ మొదటిరోజు ఆటలోనే నివాళులర్పించి ఉంటే బాగుండేదని గవాస్కర్ అన్నాడు. గైక్వాడ్ ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆయన ఉన్నా లేకపోయినా గౌరవించాల్సిన బాధ్యత మనకు ఉంది. ఆయన మృతిపట్ల మొదటిరోజు ఆటలోనే సంతాపం వ్యక్తంచేయాలి. ఇపుడు తీసుకున్న నిర్ణయాన్ని ముందుగా ఎందుకు తీసుకోలేదో నాకు అర్థం కావడంలేదన్నాడు.



## ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్స్‌కు


# భారత్‌జట్టు

**షా ఆలం(మలేసియా):** ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లోభారత్ జట్టు చెలరేగింది. తొలిసారి ఫైనల్‌కు చేరుకుని రికార్డు సాధించింది. సెమీస్‌లో జపాన్‌పై 3-2 తేడాతో విజయం సాధించింది. ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో తొలుత జపాన్ ఆధిపత్యం ప్రదర్శించింది. భారత స్టార్ షట్లర్ పివి సింధును 13-21, 20-22 తేడాతో ఆయా ఒహోరి ఓడించింది. దీనితో జపాన్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో మ్యాచ్‌లోభారతయ ఉవజోడీ త్రిసా గాయత్రీ గోపిచంద్ అద్భుత పోరుతో నమీ మత్సుయమ చిహారుషిదపై 21-17, 16-21, 22-20 తేడాతో విజయం సాధించింది. దీనితో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. మరో మ్యాచ్‌లోఓ నొజొఓమి ఒకుహర తన ఛాంపియన్‌గేమ్‌తో జపాన్‌ను మళ్లీ ఆధిక్యం లోకి తీసుకెళ్లింది. అషిమతాపై 21-17, 21-14 తేడాతో ఒకుహర గెలిచింది. దీనితోజపాన్ 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. మిగిలిన రెండు రౌండ్లలో గెలిస్తేనే భారత్‌కు ఫైనల్‌దక్కుతుంది. ఆసమయంలో అశ్విని పొన్నప్పతో కలిసి పివి సింధు ప్రపంచంలోనే నంబర్11 స్థానంలో ఉన్న జోడీ మియుర అయకో సుకురమోటోపై 21-14, 21-11తో విజయం సాధించింది. దీనితో భారత్ జపాన్‌లు 2-2తో సమంగా నిలిచాయి.

చివరి మ్యాచ్‌లో భారత ఉవషట్లర్ అనమోల్ 52 నిమిషాలపాటు పోరాడి వరల్డ్ 29వ ర్యాంకర్ నత్సుకి నిద్రైరాపై గెలిచింది. ఫైనల్‌రౌండ్‌లో 21-14, 21-11తో నత్సుకిని అనమోల్ ఓడించింది. దీనితో 3-2 తేడాతోభారత్ ఆసియా టీమ్‌ఛాంపియన్‌షిప్స్ ఫైనల్‌కు చేరుకోగలిగింది.

## ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా

# షెమార్ జోసెఫ్






**దుబాయి:** వెస్టిండీస్ యువపేసర్ షమార్ జోసెఫ్ తొలిటెస్టు సిరీస్ లోనే ప్రకంపనలు సృష్టించాడు. గబ్బా టెస్టులో ఆసీస్‌పై ఏడు వికెట్లుతీసి విండీస్‌కు గుర్తుండిపోయే విజయం అందించి ఒక్కసారిగా హీరో అయిన జోసెఫ్ తొలి సిరీస్‌తోనే ఐసిసి అవార్డు గెలిచాడు. జనవరి నెలలో ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు సాధించాడు. ఇంగ్లండ్ ఆటగాడు ఓలీపోప్, ఆసీస్‌పేసర్ జోష్ హేజిల్‌వుడ్‌లను వెనక్కినెట్టి మరీ విజేతగా నిలిచాడు. ఇక మహిళల విభాగంలో ఐర్లాండ్‌క్రికెటర్ అమీ హంటర్‌కు ఈ అవార్డు దక్కింది. మహిళల విభాగంలో అమీ హంటర్‌తోపాటు ఆస్ట్రేలియా ప్లేయర్లు బెత్‌మూనీ, అలీసా హేలీలు ఈ అవార్డుకోసం పోటీపడ్డారు. అయితే ఓటింగ్‌లో ఎక్కువ ఓట్లు సాధించిన హంటర్‌ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు సాధించింది. ఆసీస్ కంచుకోట అయిన గబ్బాలో షెమార్ నిప్పులు చెరిగాడు. పింక్‌బాల్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బొటనవేలికి గాయంతో రిటైర్డ్‌హర్ట్‌గా మైదాని వీడిన ఆతడు ఆసీస్ బ్యాటర్లను హడలెత్తించాడబు. ఏకంగా ఆరు వికెట్లుతీసి విండీస్ చారిత్రక విజయంలో భాగంఅయ్యాడు. అరంగేట్రం సిరీస్‌లోనే 7-68 గణాంకాలతో దిగ్గజాలను ఆశ్చర్యపరిచాడు. దాంతో 30 ఏళ్ల తర్వాత విండీస్‌జట్టు టెస్టు గెలిచింది.

# వాణిజ్యం

# వాణిజ్య కాల్స్‌కు టెలికం చెక్

## ముగ్గురితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఏదైనా ముఖ్యమైన పనిలో బిజీగా ఉన్నప్పుడు ఓ ఫోన్ మోగుతుంది. క్రెడిట్ కార్డ్ ఇస్తాం,లోన్ రెడీగా ఉంది. ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోండి అంటూ అవసరం లేకపోయినా అంటగట్టాలని చూస్తుంటారు. వద్దని వారించినా ఓ పట్టాన వదలని వారూ ఉన్నారు. అయితే ఈ తరహా ఇబ్బందులకు ఇక ఫుల్ స్టాప్ పడనుంది. వినియోగదారుల గోప్యతకు భంగం కలిగించేలా వస్తున్న ఇబ్బందికరమైన/ప్రమోషనల్ కాల్స్ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం మధ్య బిగించింది. ఇందుకుగాను మార్గదర్శకాలను రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఇందులో సెల్యూలర్ పరిశ్రమ ప్రతినిధులతో పాటు టెలికమ్యూనికేషన్, ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్స్, అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ, ఆర్‌బిఐ, ఐఆర్‌డిఎఐ, ట్రాయ్‌లు సభ్యులుగా ఉంటాయని పేర్కొంది. ట్రాయ్, సెల్యులార్ ఆపరేషన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సిఒఎఐలు టెలిమార్కెటింగ్ కంపెనీలతో కలిసి గైడ్‌లైన్స్ ముసాయిదాను రూపొందించాయి. ఇబ్బందికరమైన ప్రమోషనల్ వాణిజ్య కాల్స్‌కు సంబంధించి చర్చించేందుకు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ అధ్యక్షతన సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. స్పామ్ కాలర్లు ఇప్పుడు ఇంటర్నెట్ కాల్స్‌కు మారుతున్నారని సమావేశంలో అభిప్రాయపడ్డారు. పోంజీ స్కీమ్‌లు, క్రిప్టో పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను ఆఫర్ చేస్తూ మోసాలకు పాల్పడేందుకు వాట్సాప్‌ను ఉపయోగిస్తున్నారని వెలుగుచూసింది. రిజిస్టర్డ్ టెలిమార్కెటర్ల నుంచి స్పామ్ మెసేజ్‌లు, ఇబ్బందికరమైనకాల్స్‌కు సంబంధించిన సమస్యను పరిష్కరించడానికి డాట్, ట్రాయ్ ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించాయి. త్వరలోనే ఈ సమస్యకు శుభం కార్డు పడుతుందని భావిస్తున్నారు.



# మార్చి నుంచి పేటీఎం సేవలు యధాతథం: సిఇఒ

**ముంబై, ఫిబ్రవరి 17:** ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటిఎంలో భాగమైన పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఫిబ్రవరి 29 విధించిన ఆంక్షల్ని మార్చి 15 వరకు పొడిగిస్తూ ఆర్‌బిఐ కీలక ప్రకటన చేసింది. అయితే ఈప్రకటన చేసిన తర్వాత పేటిఎం ఫౌండర్ విజయ్ శేఖర్ శర్మ స్పందించారు. మార్చి 15 తర్వాత పేటిఎం, సౌండ్‌బాక్స్, కార్డ్ మెషిన్ సేవల్లో ఎలాంటి మార్పులు ఉండవని, కార్యకలాపాలు కొనసాగుతాయని పేటిఎం ఫౌండర్ తెలిపారు. ఆర్‌బిఐ ఆంక్షలు ప్రభావితం చేయవని అని అన్నారు. మార్చి 15. 2024 వరకు ఏవైనా కస్టమర్ ఖాతాలు, ప్రీపెయిడ్ సాధనాలు, వాలెట్‌లు, ఫాస్టాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్‌లు మొదలైన వాటిలో డిపాజిట్లు లేదా క్రెడిట్ లావాదేవీలు, టాప్‌అప్‌లు అనుమతించబడతాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. అంతకుముందు ఈ గడువు తేదీ ఫిబ్రవరి 29, 2024 ఉండగా, తాజాగా ఆ తేదీని మార్చి 15కి పొడిగించింది. 'పేటిఎం క్యూఆర్ కోడ్, సౌండ్‌బాక్స్, ఈడీసీ (కార్డన మెషీన్) మార్చి 15 తర్వాత కదూఆ ఎప్పటిలాగే పని చేస్తూనే ఉంటాయి. తాజా జారీ చేసిన ఎఫ్ఏక్యూ పాయింట్ 21లో ఆర్‌బిఐ ఇదే స్పష్టం చేసింది. ఎటువంటి పుకార్లకు లొంగిపోకండి. మిమ్మల్ని డిజిటల్ ఇండియా ఛాంపియన్‌గా నిలబెట్టేందుకు చేసే ప్రయత్నాలకు మీరు అనుమతించకండి' అంటూ ఎక్స్ పోస్ట్‌లో తెలిపారు. ఈ జనవరిలో ఆర్‌బిఐ పేటిఎంపై ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత పేటిఎం బాస్ ఎక్స్‌డాట్‌కామ్ లో ట్వీట్ చేశారు. అవధులు లేని మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఫిబ్రవరి 29 తర్వాత పేటిఎం యాప్ పనిచేస్తుందని యూజర్లకు హామీ ఇచ్చారు. ప్రతి సవాలుకు, ఒక పరిష్కారం ఉంది. ఫిన్ రంగం తరపున దేశానికి సేవ చేసేందుకు మేం కట్టుబడి ఉన్నామని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.




# 254 బిలియన్ డాలర్లకు టెక్ పరిశ్రమ రాబడులు !

**ముంబై, ఫిబ్రవరి 17:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశీయ టెక్నాలజీ పరిశ్రమ ఆదాయం 3.8 శాతం వృద్ధి చెంది 254 బిలియన్ డాలర్లకు చేరవచ్చని ఐటి సంస్థల సమాఖ్య నాస్కామ్ అంచనా వేసింది. టెక్ రంగం గత ఆర్థిక సంవత్సరంలో 244.6బిలియన్ డాలర్ల ఆదాయం నమోదు చేసింది. ఈ సారి హార్డ్‌వేర్‌ని మినహాయిస్తే ఆదాయం 3.3శాతం పెరిగి 199 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని వార్షిక నివేదికలో నాస్కామ్ తెలిపింది. గతేడాది టెక్నాలజీపై కంపెనీలు చేసే వ్యయాలు 50శాతం మేర, టెక్ కాంట్రాక్టులు 6శాతం మేర తగ్గిపోయినప్పటికీ, దేశీయపరిశ్రమ 3.8శాతం వృద్ధి నమోదు చేయొచ్చని పేర్కొంది. అలాగే నికరంగా 60వేల ఉద్యోగాల కల్పన జరిగిందని వివరించింది. 'ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం పరిశ్రమ వృద్ధి చెందనుంది. ఆశ్చర్యకరంగా ఎగుమతులు కొంత తగ్గినప్పటికీ, దేశీయమార్కెట్ గణనీయంగా పుంజుకుంది. దేశీయ మార్కెట్‌కి ఇది అత్యంత వేగవంతమైన వృద్ధి కావచ్చు' అని నాస్కామ్ ప్రెసిడెంట్ దేవయాని ఘోష్ తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వం, కంపెనీలు ఖర్చులు చేయడం వల్ల దేశీయంగా పరిశ్రమ ఆదాయ వృద్ధికి ఊతం లభిస్తోందని ఆమె వివరించారు. గల్ఫ్ కో-ఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు భారత్ అత్యంత ప్రాధాన్య హబ్‌గా కొనసాగుతోందని తెలిపారు. ఎగుమతుల ద్వారా వచ్చే మొత్తం ఆదాయంలో ఇంజినీరింగ్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ విభాగం వాటా 48శాతంగా ఉందని ఘోష్ తెలిపారు. ఈ రంగం అంచనాలకు మించిన పనితీరు కనపర్చవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. కృత్రిమ మేధ రాకతో ఉద్యోగాలు పోతున్నాయంటూ వార్తలు వచ్చినప్పటికీ వాస్తవానికి ఉపాధి కల్పన పెరిగిందని ఘోష్ చెప్పారు. పరిశ్రమలో నికరంగా 60వేల ఉద్యోగాల కల్పన జరిగిందని, మొత్తం సిబ్బంది సంఖ్య 54.3 లక్షలకు చేరిందని ఆమె తెలిపారు. ఏఐ, డేటా, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో నియామకాలు ఉండనున్నాయనిచెప్పారు. దీంతో కంపెనీలు తమ సిబ్బందికి కొత్త నైపుణ్యాల్లో ఉద్యోగులు జనరేటివ్ ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ పొందుతున్నారని ఘోష్ చెప్పారు.

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** దక్షిణాదిలోని ప్రముఖ పట్టణాలు హైదరాబాద్, బెంగళూరు గోదాముల లీజింగ్ గతేడాది స్వల్పంగా తగ్గినట్లు రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టిన్ తెలిపింది. వీటితో పాటు చెన్నై కలిపి చూస్తే 10.2 మిలియన్ చదరపు అడుగులు (ఎస్ఎఫ్‌టి) లీజింగ్ నమోదైనట్లు పేర్కొంది. 2022లో లీజింగ్‌పరిమాణం 10.7 మిలియన్ ఎస్ఎఫ్‌టిగా ఉంది. థర్డ్ పార్టీ లాజిస్టిక్స్ సంస్థలు,

# వేర్‌హౌజ్‌లకు తగ్గుతున్న డిమాండ్..

ఇంజినీరింగ్, తయారీ కంపెనీలు, ఇ-కామర్స్ సంస్థలు గతేడాది గోదాముల లీజింగ్ డిమాండ్‌లో కీలక వాటా ఆక్రమించాయి. 2022లో గోదాముల లీజింగ్‌లో ఈ మూడు దక్షిణాది పట్టణాల వాటా 34శాతంగా ఉంటే, గతేడాది 27శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా ఏడు ప్రముఖ పట్టణాల్లో గోదాములు, లాజిస్టిక్స్ వసతుల లీజింగ్ 21శాతం పెరిగి 37.8 మిలియన్ ఎస్ఎఫ్‌టిగా ఉంది. 2022లో ఇది 31.2 మిలియన్ ఎస్ఎఫ్‌టిగానే ఉండడం గమనించొచ్చు. హైదరా బాద్‌లో గతేడాది గోదాముల లీజింగ్ 3.1 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. 2022లో ఇది 3.7 మిలియన్ ఎస్ఎఫ్‌టిగా ఉంది. బెంగళూరులో లీజింగ్ పరిమాణం 2022లో ఉన్న 4.1 మిలియన్ ఎస్ఎఫ్‌టి నుంచి 2023లో 3.6 మిలియన్ ఎస్ఎఫ్‌టికి తగ్గింది. చెన్నైలో మాత్రం 2022లో ఉన్న 2.9 మిలియన్ చదరపు అడుగుల నుంచి 2023లో 3.7 మిలియన్ ఎస్ఎఫ్‌టికి పెరిగింది. ముంబైలో 10.2 మిలియన్ ఎస్ఎఫ్‌టి లీజింగ్ నమోదైంది. 2022లో 6 మిలియన్ చదరపు అడుగులుగానే ఉంది. ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలో 2022లో ఉన్న 7.3 మిలియన్ ఎస్ఎఫ్‌టి నుంచి 2023లో 8.8 మిలియన్లకు పెరిగింది. పుణెలో 5.2 మిలియన్ల నుంచి 7 మిలియన్ల చదరపు అడుగులకు గోదాముల లీజింగ్ వృద్ధి చెందింది. పుణెలోని చక్‌దాన్ ఎండిసి వాణిజ్య కేంద్రం ఈ వృద్ధికి దోహదపడినట్లు వెస్టిన్ నివేదిక తెలిపింది. ఇది తయారీ, లాజిస్టిక్స్ పార్కులకు ప్రముఖ కేంద్రంగా ఉంది. కోల్‌కతాలో గోదాముల లీజింగ్ 2022లో 2.1 మిలియన్ చదరపు అడుగులుగా ఉంటే, 2023లో 1.6 మిలియన్ ఎస్ఎఫ్‌టికి తగ్గింది.



**ముంబై, ఫిబ్రవరి 17:** గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర ఒక్కసారిగా పెరిగింది. గత 10-15 రోజులుగా పెరగని బంగారం ధర శనివారం ఒక్కసారిగా పెరిగింది. గత మూడు రోజుల్లో రూ.800 తగ్గిన బంగారం ధర తాజాగా పెరిగింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.220 పెరిగి రూ.62,290లుగా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 200 పెరిగి రూ.57,100కు చేరింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,300 వద్దకు చేరింది. ఢిల్లీలో రూ.22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.57,260లుగా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.62,450గా

# బులియన్ మార్కెట్ కళకళ

పెరిగింది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంధర రూ.57,110 కాగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.62,300లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంధర రూ.57,610గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,850గా ఉంది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ప్రస్తు తం స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 2013 డాలర్లుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1000పెరిగి ప్రస్తుతం రూ.77 వేలకు చేరింది.



**ముంబై, ఫిబ్రవరి 17:** దేశీయ ఈక్విటీ బెంచ్ మార్క్‌లు సెన్సెక్స్, నిఫ్టీ50 వారంలో ఒక శాతం పెరిగాయి. పెట్టుబడిదారులు తమ దృష్టిని ఫండమెంటల్స్, స్థూల ఆర్థిక సూచికలపైకి మళ్లించినప్పటికీ విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐలు), భారతీయ మార్కెట్లలో నికర విక్రేతలుగా కొనసాగుతున్నారు. మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడి దారులు నికర కొనుగోలుదారులు, బలమైన దేశీయ ఇన్‌ఫ్లోలు విదేశీ ఇన్వెస్టర్ల ప్రవాహాలు కొనసాగాయి. స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం ఈ వారం ఐదు సెషన్లలో మూడింటికి ఎఫ్ఐఐలు కొనుగోలుదారులుగా ఉన్నప్పటికీ, మొత్తం డిజిన్వెస్ట్‌మెంట్ రూ.6,240.55 కోట్లుగా ఉంది. అయితే డిఐఐలు మొత్తం ఐదు సెషన్‌లకు కొనుగోలుదారులుగా ఉన్నారు. మొత్తం పెట్టుబడి రూ.8,731.6 కోట్లుగా ఉంది. స్టాక్

# పెట్టుబడులు విత్‌డ్రా చేస్తున్న ఎఫ్ఐఐలు..

ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం నెలవారీ ప్రాతిపది కన ఎఫ్ఐఐలు భారతీయ మార్కెట్లలో ఫిబ్రవరి 1నుంచి 16 వరకు రూ.14,171 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం ఎఫ్ఐఐలు సంచితంగా భార తీయ ఈక్విటీలను రూ.13,802.04 కోట్లు కొనుగోలు చేశాయి. అయితేవారు రూ.12,165.87 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇదిలా ఉండగా, డిఐఐలు రూ.12,165.87 కోట్ల పెట్టుబడులు పెట్టారు. 10యేళ్ల యుఎస్ బాండ్ ఈల్డ్ 4.24 శాతం ఎక్కువగాఉన్నందున ఎఫ్ఐఐ విక్రయాల ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. డిఐఐలలోకి ప్రవాహాలు పటిష్టంగా కొనసాగుతున్నందున డిఐఐ కొనుగోలు ధోరణి కొనసాగే అవకాశంఉందని అంచనా వేస్తున్నారు. యుఎస్ ట్రెజరీ దిగుబడులు పెరిగాయి. దీంతో యుఎస్ డాలర్ పెరిగింది. గ్లోబల్ స్టాక్ ఇండెక్స్‌లు దాదాపు మిశ్రమంగా ఉన్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.